ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, డిసెంబర్ 8, 2009

పదవ సమావేశము, సంపుటము VIII, నంబరు 2

విరోధినామ సంవత్సర మార్గశిర బ.7

TUESDAY, THE 8TH DECEMBER, 2009

TENTH SESSION, VOLUME VIII, NO.2

17 AGRAHAYAN, 1931 S.E.

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

LEGISLATURE SECRETARIAT,
PUBLIC GARDENS,
HYDERABAD - 500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ చైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ పి. రవీంద్రరెడ్డి<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>ఎం.వి.యస్. బాపిరాజు |
| **మార్షల్** | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## మంగళవారం, డిసెంబర్ 8, 2009

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :
విషయం : వాయిదా తీర్మానం – ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జ్ – గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

3. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు :

4. అర్జీల సమర్పణ :

5. సభా కార్యక్రమం :
విషయం : విధాన పరిషత్ సమావేశాల ప్రత్యక్ష ప్రసారం గురించి.

6. అభినందన తీర్మానం :
విషయం : డా. కె రోశయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టిన సందర్భంగా అభినందనలు తెలుపుట గురించి.

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
## 2009, డిసెంబర్ 8వ తేది, మంగళవారం
## పదవ సమావేశపు రెండవ రోజు

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ చైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

### సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానం

### ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జ్ గురించి

శ్రీ చుక్కా రామయ్య (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, నిస్సహాయులైన విద్యార్థులపై నిన్న ఉస్మానియా యూనివర్సిటీలో చాలా దారుణంగా లాఠీ చార్జీ చేశారు. పిల్లలందరూ కూడా కలవరం చెందుతున్నారు. దయచేసి ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న పోలీసుల్ని తొలగించి వేసి, అక్కడ ప్రశాంతతను నెలకొల్పవలసిందిగా మీ ద్వారా కోరుతూ వాయిదా తీర్మానాన్ని ఇచ్చాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ) : అధ్యక్షా, బయట ఏమో ఆందోళనకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ మీద ఆందోళనలు జరుగుతున్న విషయం మీకు తెలుసు. ఉస్మానియా యూనివర్సిటీలో జరుగు తున్న ఘటనలు బాధ కలిగిస్తున్నాయి. బయట కొంతమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ అంశాన్ని చర్చించి త్వరగా ఒక నిర్ణయానికి రావడం మంచిదనే భావనతో ప్రత్యేకంగా చర్చ చేపట్టాలని వాయిదా తీర్మానం ఇచ్చాం. దీనిని ప్రస్తావించడానికి అవకాశం ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, ఈ రోజు తెలంగాణ ప్రాంతంలో శాంతి భద్రతల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఈ సభలో కూడా ప్రత్యేక తెలంగాణను ఏర్పాటు చేయాలనే రిజల్యూషన్ పాస్ చేద్దామని మీ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను. దీనివల్ల తెలంగాణ ప్రాంత ప్రజలకు మంచి మెసేజ్‌ను ఇచ్చినట్లు ఉంటుంది కాబట్టి దాని గురించి వాయిదా తీర్మానాన్ని ఇచ్చాను. తెలంగాణ ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తున్న ముఖ్యమైన అంశం ఇది కాబట్టి ఈరోజు బిజినెస్‌ను ప్రక్కన పెట్టి ఈ అంశాన్ని చర్చకు పెట్టవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: I have given enough time to you and we are going for discussion. I have received three Adjournment Motions first one is from Mr.Chukka Ramaiah, second one is from Mr.Puvvada Nageswara Rao and the last one is from Mr.Kapilavai Dileep Kumar. These three Adjournment Motions I have rejected in my Chamber. Now, Question Hour.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, రామయ్య గారు ఇచ్చిన వాయిదా తీర్మానంలో నేను కూడా భాగస్వామిని. నన్ను నిన్న పోలీసులు అరెస్ట్ చేశారు. నా అరెస్ట్ విషయంలో ఏమైనా సమాచారం మీ దగ్గర ఉందా అని అడుగుతున్నాను.

MR. CHAIRMAN: I will tell you what happened in my Chamber. Mr.Nageswara Rao, I am not allowing you on discussion. Yesterday only I have received that note. I will definitely discuss with you later. Please, take your seat. I have given enough time to Mr.Dileep Kumar.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, నాకు మాట్లాడానికి అవకాశం ఇవ్వాలి. నేను ఏముంటున్నాను అంటే ...

MR. CHAIRMAN: Already you have brought the issue to the notice of the House. The issue is very serious and sensitive I have already allowed you to bring the issue to the notice of the House. You have already said it.

శ్రీ కపివాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఈ అంశాన్ని సభలో చర్చకు పెట్టాలి. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

MR. CHAIRMAN: I am not allowing you. That issue has brought to the notice of the House. That is already over. You can't discuss about it. You can't fight with me like this.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, తెలంగాణ అంతా అతలాకుతలమవుతోంది.

MR. CHAIRMAN: Nothing will go on record and nothing will be published. I have allowed your protest.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, చర్చకు అనుమతించనందుకు నిరసనగా నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను.

MR. CHAIRMAN : Please, go outside the House.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు కాబట్టి ఈ సభలో ఇంతకన్నా ముఖ్యమైన అంశం ఇంకా ఏమున్నది?

(శ్రీ దిలీప్‌కుమార్ వెల్‌లోకి ప్రవేశించి ప్రత్యేక తెలంగాణ అంశంపై చర్చ అనుమతించాలంటూ క్రింద కూర్చొన్నారు)

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఈ అంశాన్ని disallow చేశారు కాబట్టి నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను.

MR. CHAIRMAN: You want agenda to be set aside. I have disallowed. Even though I have given enough time to explain and it was brought to the notice of the House very effectively.

SRI KAPILAVAI DILEEP KUMAR: Mere allowing me to say is not going to affect the feelings and sentiments of the Telangana people and kindly take up the issue for discussion. ఇంతకంటే సెన్సిటివ్ ఇష్యూ తెలంగాణలో ఇంకా ఏముంటుంది? తెలంగాణలో శాంతి భద్రతల పరిస్థితి మరింత దిగజారిపోతుంది.

MR. CHAIRMAN: You can't argue like this.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, నేను వాదించడం లేదు. దయచేసి, చర్చకు అనుమతించండని కోరుతున్నాను.

MR. CHAIRMAN: There is no question of admission and I have already disallowed. You have determined to disturb the House.

SRI KAPILAVAI DILEEP KUMAR: Sir, I am not raising any slogans. I have not displayed any placards. Only thing is that I have brought the issue to the kind notice of the House. You kindly adjourn and take up the Telangana issue.

MR. CHAIRMAN: Do you know? I am also an old student of Osmania University. I have completed my graduation from Osmania University. I am more concern about it. I was elected from the Graduates Association to the senate of Osmania University. My heart is also burning.

SRI KAPILAVAI DILEEP KUMAR: Sir, I know you are also supported the agitation long back when you are young and being an Advocate.

MR. CHAIRMAN: I have studied in Osmania University and I have completed my graduation from Osmania University I have completed my Law Post-Graduation from Osmania University and I was elected to the senate of the Osmania University from Graduates Constituency.

SRI KAPILAVAI DILEEP KUMAR: Sir, we honour.

MR. CHAIRMAN: Procedures and Rules are there. Inspite of that I have given enough time by considering that issue.

SRI KAPILAVAI DILEEP KUMAR: I know Sir, on behalf of Telangana people my only request is let the House commence debate about this issue. It is a serious issue. You have to listen the voice of the people.

MR. CHAIRMAN: Mr. Dileep Kumar, please take your seat.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, బీఏసీలో కూడా తెలంగాణ అంశాన్ని చర్చించాలని మేము కోరితే అనుమతించారు.

MR. CHAIRMAN: Mr.Nageswara Rao garu, we have to go according to the rules, othersiwe there is no use of functioning this House. Only one Member is disturbing the entire proceedings of the House. I do not know how to run the House according to the Parliamentary democracy.

ఉ. 10.10

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, మీ అధ్యక్షతన బిఏసిలో కూడా ఈ విషయమ్మై చర్చించడం జరిగింది. తెలంగాణా అంశాన్ని చర్చించవలసిందిగా మేము కోరాము. మీరు అలా చేశారు.

MR. CHAIRMAN: I have invited you all to my Chamber during Tea Break for talks. Mr. Dileep Kumar please take your seat and allow question hour.

(శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ తమ స్థానంలోకి వెళ్లారు.)

శ్రీ చుక్కా రామయ్య : దయచేసి అప్పీల్ చెయ్యండి సార్. స్టూడెంట్స్ చనిపోతున్నారు.

MR. CHAIRMAN: I appeal to all the persons more particularly students and youth. I have completed my Graduation and Law Post-Graduation from Osmania University. I was the President of Law College Students Union and I was elected to the senate of the Osmania University from the Graduates Constituency. Please, maintain peace by considering the present situation which is a great concern to each and every one. I further request the students not to disturb law and order, common man's life and also not to cause damage to private and public properties. I appeal to each and every one to maintain peace. Now, Question Hour.

శ్రీ చుక్కా రామయ్య : ఆత్మాహుతిని ఆపండి. నేను రాజకీయం మాట్లాడడం లేదు.

MR. CHAIRMAN : I appeal even to Police Officers to restrain.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ) : విగ్రహాలను పగులగొట్టవద్దని చెప్పండి ....

MR. CHAIRMAN: Smt. Nannapaneni Raja Kumari, please take your seat. You are talking without my permission.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

## తూర్పు గోదావరి జిల్లా గ్రామ పంచాయితీలలో పన్నుల వసూలు

ప్రశ్న నెం. 1 (3198)

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పు గోదావరి)

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) తూర్పు గోదావరి జిల్లాలోని వివిధ గ్రామ పంచాయతీలలో పన్ను వసూళ్లు తక్కువగా ఉన్నాయన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ప్రస్తుత సంవత్సరానికి డిమాండ్, వసూళ్ల వివరాలు, బకాయిలు ఎంత;

ఇ) వసూళ్లను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రతిపాదించిన చర్యలేమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ బొత్సా సత్యనారాయణ):

అ) అవునండీ.

ఆ) వివరాలు సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) ఈ విషయాన్ని ప్రభుత్వం క్షుణ్ణంగా సమీక్షించి, పంచాయతీరాజ్, గ్రామీణ ఉపాధి శాఖ కమీషనరుకు సూచనలు ఇచ్చింది. కమీషనరు ప్రస్తుత ఆర్థిక సంవత్సర చివరి నాటికి తప్పకుండా లక్ష్యాలను సాధించాలని జిల్లా పంచాయతీ అధికారులందరికీ ఆదేశాలను జారీ చేశారు. ఈ విషయాన్ని పంచాయతీరాజ్, గ్రామీణ ఉపాధికల్పన శాఖ కమీషనరు క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తారు.

# STATEMENT

CLAUSE (b) OF ICQ NO.319S (S')

| Year | Demand | | | Collection | | | Balance | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | Arrears | Current | Tota! | Arrears | Current | Total | Arrears | Current | Total |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 2008-2009 | 10,34,53,349 | 15,77,67,233 | 26,12,20,582 | 3,86 14,979 | 11,95,31,722 | 15,81,46,701 | 6,48,38,370 | 382,35,511 | 10,30,73,881 |
| 2009-2010 as on end of November, 2009 | 10,30,73,881 | 15,82,54,433 | 26,13,28,314 | 4,12,29,552 | 7,91,27,216 | 12,0356,768 ./ | 6,18,44,329 | 7,91,27,217 | 14,09,71,546 |

BOTCHA SATYANARAYANA
MINISTER FOR PANCHAYAT RAJ

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, గ్రామీణ స్థాయిలో చాలా ముఖ్యమైన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. పంచాయతీ సంస్థల ఆర్థిక పరిపుష్టిమీద ఆ గ్రామం యొక్క అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేదేమంటే రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయతీలకు కార్యదర్శులు ఉన్నారా? ఉంటే తూర్పుగోదావరి జిల్లాలోని పంచాయతీల సంఖ్య ఎంత? వాటికి ఉన్న కార్యదర్శుల సంఖ్య ఎంత? చిన్న చిన్న పంచాయతీలను క్లస్టర్స్‌కింద ఏర్పాటు చేసే అవకాశమేదైనా ఉన్నదా? ఉంటే ఎప్పటిలోగా చేస్తారు? పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టవంతంగా చేయడానికి టాక్సెస్‌ను కలెక్ట్ చేయడానికి స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేసిందా? పక్క రాష్ట్రాలైన కర్నాటక, మహారాష్ట్రలను పరిశీలించినప్పుడు సీఈవో, జిల్లా పరిషత్తు వ్యవస్థను వాళ్లు చాలా పటిష్టవంతంగా అమలు చేస్తున్నారు. ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను, సీనియర్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్లను on par with Collector ను అన్ని జిల్లాలలో ఏర్పాటు చేస్తున్నారు. మన రాష్ట్రంలో అటువంటి ప్రతిపాదన ఏదైనా ఉన్నదా? DPO వ్యవస్థను పటిష్టవంతం చెయ్యడానికి రాష్ట్రప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంది? పీరియాడికల్‌గా బకాయిలను వసూలు చేయడానికి స్పెషల్ డ్రైవ్ పెట్టి 3,4 నెలలకు ఒకసారి రెవ్యూ చేయడం జరుగుతున్నదా అని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ (కృష్ణా) : అధ్యక్షా, ప్రస్తుతం గ్రామ పంచాయతీలలో పన్నులు వసూలు చేసే సమయమిది. ఈ సమయంలో కార్డ్‌ల సర్వే కోసం గ్రామ పంచాయతీలలో ఉన్న అటెండరు దగ్గరనుండి కార్యదర్శుల వరకు మొత్తం సిబ్బందిని డైవర్ట్ చేశారు. రెండవది constituency level లో పంచాయతీరాజ్ అధికారిని నియమించే ఆలోచన ఉన్నదని గతంలో అన్నారు. దాని గురించి కూడా మంత్రిగారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడు (అసెంబ్లీ) : గ్రామ పంచాయతీలు ఏర్పడినప్పటి నుండి పంచాయతీలపై నిధులు ఖర్చు పెట్టి ఉంటే ఈ రోజుకి అన్ని పంచాయతీలకు అన్ని వసతులు ఏర్పడి ఉండేవనే నమ్మకంతో నేను ఉన్నాను. మంత్రిగారు హౌసింగ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు సాయంత్రానికల్లా ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయి అనేటువంటి ఇన్ఫర్మేషన్ తీసుకునేవాళ్లు. పంచాయతీలో కూడా కనీసం 1.1.2010 నుండి ఏ పంచాయతీలో ఏ పనికి ఎంత ఖర్చు పెట్టారనే విషయం కూడా రాష్ట్ర స్థాయిలో సమాచారం తీసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. సర్పంచులకు ఇచ్చిన అధికారం రాష్ట్రపతికి కూడా లేదు. చెక్ డ్రాయింగ్ పవర్ రాష్ట్రపతికి, చీఫ్‌మినిస్టర్‌కు కూడా లేదు. సర్పంచ్‌కు మాత్రమే ఉన్నది. వారికి ఆ అధికారం ఉన్నందువల్ల పనులు త్వరితగతిన చేసుకుంటున్నారు. అలాగే మిస్‌యూజ్ కూడా బాగానే జరుగుతోంది. ఏ పని చేసినా ఎమ్. బుక్‌తో సహా స్టేట్ హెడ్ క్వార్టర్‌కు వచ్చేటట్లు కంప్యూటరైజ్ చెయ్యమని మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) : అధ్యక్షా, ఈ ప్రశ్నకు అనుబంధంగా నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను. గతంలో నేను పిటీషన్ కమిటీలో కూడా ఈ ప్రశ్న వేశాను. దానిని చర్చించడం జరిగింది. ఈ రోజు పేపర్‌లో చూసి నేను చాలా ఆనందపడుతున్నాను. పంచాయత్‌రాజ్ స్కూల్స్‌లో పనిచేసే నాన్‌టీచింగ్ స్టాఫ్ కు 010 హెడ్ కింద జీతాలు ఇవ్వవలసిందిగా ఉత్తర్వులు విడుదల చేసినట్లు వార్తా పత్రికలో చూశాను. అది వాస్తవమైతే ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ : గౌరవ సభ్యులు ఈ విషయం మీద మీద చాలా సూచనలు, సలహాలు ఇచ్చారు, అలాగే కొన్ని వివరణలు అడిగారు. గౌరవ సభ్యులు రుద్రరాజు గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాష్ట్రంలో 21,809 పంచాయతీలు ఉన్నాయి. వీటిని ప్రభుత్వం రెవెన్యూ క్లస్టర్స్, పంచాయతీ క్లస్టర్స్‌గా ఏర్పాటు చేయాలని నిర్దేశించింది. ఇప్పటికే అందుకు తగిన ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగింది. ఆ ప్రకారం 12,908 క్లస్టర్లను మనం ఏర్పాటు చేసుకున్నాము. అందుకు సంబంధించి ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు 10,101 మంది ఉన్నారు. మిగతావి ఖాళీగా ఉన్నాయి. ఈ క్లస్టర్లను ఏర్పాటు చేసిన తరువాత ప్రతి క్లస్టరుకు ఒక కార్యదర్శిని నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. త్వరలో దానిని పూర్తి చేస్తామని తెలియచేస్తున్నాను. ఇక తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి 1,012 పంచాయతీలు ఉన్నాయి. అందులో 421 పంచాయతీ కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. 591 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే ఇవి క్లస్టర్లు కాకముందు ఉన్న పంచాయితీలు. క్లస్టర్లుగా మారిన తరువాత వాటి ప్రకారం వచ్చిన దామాషా ప్రకారం సెక్రటరీలను పోస్ట్ చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

ఉ. 10.20

తుర్పుగోదావరి జిల్లాకు సంబంధించిన కలెక్షన్లు గురించి అడగడం జరిగింది. నవంబరు నెల 2009 వరకు చూస్తే రూ.26,13,28,314 వసూలు చేయవలసి ఉండగా ఇప్పటివరకూ రూ.12,03,56,768 వసూలు చేశారు. మిగిలిన సుమారు 14 కోట్ల రూపాయలు త్వరలోనే ఒక డ్రైవ్ పెట్టి వసూలు చేస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు గౌరవ సభ్యులు అన్నట్లుగా ఇదే సీజను అని చెప్పడం జరిగింది. ఇంత బ్యాక్‌లాగ్ ఉండడానికి కారణం – స్థానికంగా ఉన్న ప్రజల వద్ద డబ్బులు లేక ఉన్న డబ్బులన్నీ వ్యవసాయ పనుల మీద పెట్టుబడి పెట్టడం. అందువలన ఎక్కువ వసూలు కాలేదు. ప్రస్తుతం వ్యవసాయ ఉత్పత్తులు వస్తున్నాయి కావున ఇప్పుడు కలెక్షను చేస్తే బాగా వసూలు అవుతాయి కావున ఇందుకోసం ప్రత్యేకంగా ఒక డ్రైవ్ పెట్టి వచ్చే సంవత్సరం మార్చి నెలాఖరులోగా చెయ్యాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. టైం టు టైం పర్యవేక్షణ చేసి ఈ కార్యక్రమాలను రూపొందిస్తామన్న విషయాన్ని కూడా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా చెంగల్‌రాయుడు గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇదంతా కంప్యూటరైజ్ చేసి, ఆన్‌లైన్ చేస్తే బాగుంటుందన్నారు. ఈ ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించాము, సుమారు 475 పంచాయతీలలో కంప్యూటరైజ్ చేయడం జరిగింది. క్లస్టర్లు వచ్చిన తరువాత పూర్తి స్థాయిలో ఆన్‌లైన్ చేస్తూ గ్రామీణ స్థాయిలో ఏమి జరుగుతోందో ఏ రోజుకారోజు డేటాని తెప్పించుకుని, చూసి వాటికి కావలసిన అవసరాలు తీర్చడం, అందుకు కావలసిన కార్యక్రమాలను ఇంకా ఇంప్రూవ్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. గ్రామాలలోని పంచాయతీలలోనే కాకుండా స్కూల్స్‌లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి 010 హెడ్ ద్వారా ప్రభుత్వం జీతాలు ఇస్తున్నట్లుగా నిన్న పత్రికలలో చదివామని గౌరవ సభ్యులు అన్నారు. పత్రికలలో చదవడం కాదు, ఆ స్టేట్‌మెంట్‌ను నేనే ఇచ్చాను. అఫిషియల్‌గా ప్రభుత్వం తరపున ఈరకంగా నిర్ణయాలు తీసుకున్నాము. వచ్చే నెల నుంచి ట్రెజరీ ద్వారా జీతాలు ఇవ్వడం జరుగుతుందన్న విషయాన్ని ప్రభుత్వం ద్వారా అఫిషియల్‌గా తెలియజేశాను. కావున ఈ విషయాన్ని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజు :- అధ్యక్షా, సిఇఓ, జిల్లా పరిషత్‌లను స్ట్రెంగ్తెన్ చేయడం కోసం కర్ణాటక, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాలలో సీనియర్ ఐఏఎస్. ఆఫీసర్లను వేయడం జరుగుతోంది. మన ప్రభుత్వం దగ్గర అటువంటి ప్రతిపాదన ఏమైనా ఉందా? అదేవిధంగా డిపీఓ పోస్టులను కానీ, రీజనల్ కమీషనరేట్లను ఏర్పాటు చేయడమన్న ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉందా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ :- అధ్యక్షా, గౌరవ సభ్యులడిగిన ప్రశ్న రిలేటెడ్ కాకపోయినప్పటికీ పంచాయతీరాజ్ వ్యవస్థలకు సంబంధించినది కావున సి.ఇ.ఓ.లను డైరెక్ట్ రిక్రూట్ చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా అని అడిగారు. ఇందుకోసం ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి. మన రాష్ట్రంలో ఐఏఎస్ అధికారులు తక్కువగా ఉన్నారు కావున వారు మనకు అందుబాటులో లేకపోవడం వలన వారిని వేయలేకపోతున్నాము. పరిపూర్ణంగా మన రాష్ట్రంలో స్ట్రెంగ్త్ అంతా వచ్చినప్పుడు అవకాశం ఉన్నంతమేరకు వారిని నియమించే ప్రయత్నం చేస్తాము. అదేవిధంగా రీజనల్ డిపిఓల గురించి, మధ్యంతర వ్యవస్థను ఏమైనా ఏర్పాటు చేస్తారా అని గౌరవ సభ్యులు అడుగుతున్నారు. అందుకోసం స్టడీ చేయడం జరుగుతోంది. ఈ విషయాన్ని కూడా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) :- అధ్యక్షా, పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా వసూలు అవుతున్న పన్నులలో రెండు శాతం క్రీడాభివృద్ధి కోసం కేటాయించమని జీవోలు ఉన్నాయి కానీ అవి అమలుజరగడం లేదు. వాటిని అమలు చేసి క్రీడలను ప్రోత్సహించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ :- అధ్యక్షా, క్రీడలు, లైబ్రరీల అభివృద్ధి మొదలైనవాటిని కూడా ఇందులో పొందుపరచడం జరిగింది. వీటన్నింటిని స్ట్రీమ్ లైన్ చేస్తూ ఆన్ లైన్ సిస్టం వచ్చిన తరువాత ప్రభుత్వం తాలూకు నిధుల సౌలభ్యాన్ని కుడా చూసుకుని, వీటిని పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్) :- అధ్యక్షా, 010 హెడ్ ద్వారా ఉపాధ్యాయులకు జీతాలు ఇచ్చినందుకు ఈ ప్రభుత్వాన్ని నిండు హృదయంతో అభినందిస్తున్నాను.

## పుట్టపర్తిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుట

ప్రశ్న నెం. 3 (3089)

శ్రీ గుండుమల తిప్పేస్వామి (అసెంబ్లీ)

గౌరవనీయులైన పర్యాటక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) శిల్పారామం, ట్యాంకులు, పార్కులు మొదలయిన వాటిని నిర్మించడం ద్వారా పుట్టపర్తి పరిసర ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారన్న విషయం వాస్తవమేనా;
(ఆ) అయితే, అభివృద్ధి పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

పర్యాటక శాఖ మంత్రి (శ్రీమతి జె. గీతారెడ్డి) :

(అ) అవునండీ. పుట్టపర్తి పరిసర ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌ను రూపొందించడంలో ప్రభుత్వం ఆసక్తిగా ఉంది. ఈ మాస్టర్ ప్లాన్ ప్రకారం సాధ్యమైన మేరకు అన్ని అంశాలను గుర్తించి దశలవారీగా చేపట్టడమవుతుంది.

(ఆ) మాస్టర్ ప్లాన్‌ను మరో మూడు నెలలలో ఖరారు చేయడమవుతుంది. మాస్టర్ ప్లాన్‌లో గుర్తించిన వివిధ అంశాలను బడ్జెటు లభ్యతనుబట్టి ప్రభుత్వం దశలవారీగా చేపట్టడమవుతుంది.

శ్రీ గుండుమల తిప్పేస్వామి :- అధ్యక్షా, భగవాన్ సత్యసాయిబాబా ఆశీర్వాదంతో అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్‌గా ఎన్నికయ్యి మొట్టమొదటిసారిగా శాసన మండలికి వచ్చిన మంత్రి గీతారెడ్డిగారిని అభినందిస్తున్నాను. భగవాన్ సత్యసాయిబాబా కేంద్రంలో చాలా సంవత్సరముల నుంచి ఎన్నో సమస్యలు పెండింగులో ఉన్నాయి. పుట్టపర్తిలో శిల్పారామం ఏర్పాటు చేయాలని అందుకోసం కాంపౌండ్ వాల్ కూడా నిర్మించడం జరిగింది. ఇంతవరకూ ఇది అభివృద్ధికి నోచుకోలేదు. థీమ్ పార్క్ ఏర్పాటు చేయవలసి ఉంది, అది కూడా అర్ధాంతరంగా ఆగిపోయింది. దానిని కూడా వెంటనే ఏర్పాటు చెయ్యాలి. చిత్రావతి రివర్ బెడ్‌లో ఒక సుందరమైన పార్కు ఏర్పాటు చెయ్యాలని ఒక ప్రతిపాదన వచ్చింది, కానీ అది ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. అదేవిధంగా ఎనుములపల్లి చెరువును బ్యూటిఫికేషన్ చేస్తామని గతంలో చాలాసార్లు చెప్పారు, కానీ అర్ధాంతరంగా దానిని కూడా వదిలేశారు. వీటితోపాటు ఒక పైలెట్ ప్రాజెక్టును కూడా తయారు చేసి, పుట్టపర్తిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎప్పటిలోగా ఈ కార్యక్రమాలు పూర్తి చేస్తారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) :- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో పుట్టపర్తి సాయిబాబా కేంద్రంతోపాటు, చాలా ప్రాంతాలలో చాలామంది స్వాములు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని, ఆశ్రమాలు నడుపుతున్నారు. ఆ ప్రాంతాలలో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్మించే అవకాశాలు ఉన్నాయా, ఉంటే తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. జె. గీతారెడ్డి :- అధ్యక్షా, తిప్పేస్వామి గారికి నా అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఈ సెషన్‌లో మొట్టమొదటి ప్రశ్న నాకు కౌన్సిల్‌లో రావడం, అది కూడా సత్యసాయిబాబా వారి గురించి రావడం అనేది నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నాను. వారు ఇంత ఆసక్తి చూపడం నాకు సంతోషంగా ఉంది. మన రాష్ట్రంలోనే కాదు, దేశంలో కూడా ఈ కేంద్రం ఒక పెద్ద ఆధ్యాత్మిక క్షేత్రం. బాబావారు దాదాపు 62 సంవత్సరముల నుంచి చేస్తున్న సర్వీసులకు గానీ, మన దేశంలో కాదు, మన రాష్ట్రంలో కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఆయన ఎంతోమంది భక్తులను ఆకర్షిస్తున్నారు. లక్షలాదిమంది అక్కడకు వస్తారు, దానిని మనం యుటిలైజ్ చేసుకోవాలని మా ఆలోచన. It is a very major spiritual centre. అక్కడకు వచ్చేవాళ్ళందరూ భక్తులుగా వస్తున్నారు. వాళ్ళందరినీ టూరిస్టులుగా మలచుకోవాలని, మన రాష్ట్రంలో ఉన్న అందాలని, అనేక ప్రాంతాలని చూపించాలని, మన కలలను, చేతివృత్తులను expose చెయ్యాలి. అక్కడున్నటువంటి వారికి మన రాష్ట్రం పట్ల ఆసక్తి కల్పించడం ద్వారా మన రాష్ట్రానికి రెవెన్యూ వస్తుందన్న ఆలోచనతో ఇంతకు ముందే మేము 'సాయి ఆరామం' అని, 'హరిత' రెస్టారెంట్‌ని ప్రారంభించాము. ఒక రెస్టారెంటే కాదు, అందులో 12 గదులు కూడా ఉన్నాయి. లేపాక్షి ద్వారా అక్కడ పెద్ద హ్యాండీ క్రాఫ్ట్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇవన్నీ కూడా అక్కడ రెవెన్యూ జనరేట్ అవుతోంది. ఇది సరిపోదు, because we have to showcase Puthapatri, Ananthapur and also Rayalaseema. ఈవిధంగా వీటన్నింటినీ పెద్ద ఆలోచనలతో చేయడం జరుగుతోంది. అక్కడున్నటువంటి ప్రాంతాలన్నీ పరిశీలించి మాస్టర్ ప్లాన్ తయారు చేయబోతున్నాము. ఆ ప్లాన్ మూడు నెలలో తయారు అవుతుంది. అందులో తప్పనిసరిగా మన స్టేట్ ఫండ్స్‌ని బట్టి, సెంట్రల్ ఫండ్స్‌ని

బట్టి, ఎలాంటి డెవలప్‌మెంట్ చెయ్యాలో ఆలోచిస్తాము. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా థీమ్ పార్క్‌ని, అక్కడున్నటువంటి చెరువు బ్యూటిఫికేషన్ గురించి కూడా చెప్పడం జరిగింది.

ఉ.10 .30

అది శిల్పారామానికి చేసినట్లుగా మా దగ్గర ఎలాంటి దాఖలాలు లేవు. శిల్పారామం అనంతపూర్ హెడ్‌క్వార్టరులో వస్తుందని తెలుసు. అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర రెడ్డిగారు దానికి శంకుస్థాపన చేశారు. ఎనుములపల్లి దగ్గర చెరువు బ్యూటిఫికేషన్ మొదలైనవి మీ అందరి సజెషన్స్ తీసుకుని మాస్టర్‌ప్లాన్ రూపొందించి డిజైన్ చేసిన తరువాత ఏ విధంగా చేయాలో దానిప్రకారం చేస్తాము. I would like to go on record, ఇతర స్వాముల గురించి మాకు తెలియదు గాని బాబాగారు మాత్రం ఎలాంటి భూములు ఆక్రమించుకోలేదని తెలియజేస్తున్నాను .

శ్రీ జూపూడి ప్రభాకర రావు : మిగతా స్వాముల గురించి రేపు ఎప్పుడన్నా రావచ్చు. అడుగుతారు. అప్పుడయినా చెప్పాలి కదా!

MR CHAIRMAN: That is not relevant here. Please take your seat....Why do you presume so many things?

డా. జె . గీతారెడ్డి : అధ్యక్షా, మేము ఆశ్రమం బ్యూటిఫికేషన్ చేస్తామని అనలేదు. ఆ పనులు అక్కడవున్న భక్తులు చేస్తారు. వారు పుట్టపర్తి విలేజ్ గురించి అడిగారు. నేను దానిని గురించే మాట్లాడుతున్నాను. ఆశ్రమం గురించి మాట్లాడడంలేదు . I would like to go on record.

శ్రీ గుండుమల తిప్పేస్వామి : అధ్యక్షా, వారు శిల్పారామం గురించి తెలియదు అన్నారు . అక్కడ కాంపౌండ్‌వాల్ చాలా సంవత్సరాల క్రిందటే కట్టారు. దయచేసి దానిని డెవలప్ చేయాలని మీద్వారా వారిని కోరుతున్నాను .

డా. జె . గీతారెడ్డి : కాంపౌండ్‌వాల్ వేసింది శిల్పారామానికి కాదు . అది టూరిజం ల్యాండ్ . వారు ఆ 6 ఎకరాల ల్యాండ్ గురించి చెబుతున్నారో, దేనిగురించి చెబుతున్నారో నాకు తెలియదు . జిల్లా కలక్టరుగారి దగ్గర ఇందుకు సంబంధించిన ఇష్యూ పెండింగులో ఉంది . వారి దగ్గర నుండి రావాలి . ఎంత డెవలప్‌చేస్తే అంత రెవిన్యూ జనరేట్ అవుతుంది కాబట్టి ఆ విధంగా ప్రభుత్వపరంగా ఆలోచిస్తాము .

శ్రీ దాడి వీరభద్ర రావు (విశాఖపట్నం) : అధ్యక్షా, పుట్టపర్తి ఇంటర్నేషనల్ పిలిగ్రిం సెంటరుగా ఉంది ఇతర దేశాల నుండి వేలాదిమంది అక్కడకు వచ్చి నివసిస్తూ ఉంటారు . గతంలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీవారు, ఆర్ అండ్ బి వారు కలిసి కొన్ని ప్రణాళికలు చేశారు . కొంత వరకు అమలు జరిగింది . దానికి కావలసిన ఫండ్స్ లేక ఇంప్లిమెంట్ చేసే అవకాశం లేదని తెలుస్తున్నది . అక్కడ ఉండే భక్తులకు సాయంత్రం అయ్యేటప్పటికి ఏమిచేయాలో అర్థంకాని వాతావరణం. ఆశ్రమం చట్టుప్రక్కల ఉన్న మునిసిపల్ ల్యాండ్ బందులదొడ్డి మాదిరిగా తయారయింది . అది అభివృద్ధి

చేయకపోతే విదేశాల నుండి వచ్చేవారికి, ఈ స్టేట్ గవర్నమెంట్ ఏ మాత్రమూ చర్యలు తీసుకోకపోతే మంచి సెంటరును ఈ విధంగా చేశారనే భావన కలుగుతుంది .

కాబట్టి దానికి టాప్ ప్రయారిటీ ఇచ్చి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఆర్ అండ్ బి వారితో జాయింట్‌గా ఒక సమావేశం మంత్రిగారు ఏర్పాటుచేసి రోడ్లు, ఆ టౌన్‌కు కావలసిన సదుపాయాలు ఏవిధంగా చేయాలనేది నిర్ణయించి, దానికి కావలసిన ఫండ్స్‌కొరకు ముఖ్యమంత్రిగారితో సంప్రదించి తగినచర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను .

డా. జె . గీతారెడ్డి : అధ్యక్షా, వారు చాలా మంచి సూచన చేశారు. నేను అదే చెప్పబోయాను . టూరిజం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ క్రిందకు వస్తుంది. వారు ఇచ్చిన సజెషన్స్ మేరకు, మేమంతా కలిసికట్టుగా ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు చేయాలని చెబుతున్నారు . అక్కడకు వెళ్లిన ఇంటర్నేషనల్ టూరిస్టులు ఇబ్బంది పడడం జరుగుతున్నది . గత ప్రభుత్వంలో ప్రారంభించాము . ముఖ్యమంత్రి రోశయ్యగారి చొరవతో వారి ఆధ్వర్యంలో పూర్తిచేసి తీర్చిదిద్దాలన్నదే మా ఆశ .

MR CHAIRMAN: Today, we have got Leaders of both the Houses. This is a fortunate thing. The Leader of Assembly and the Leader of Council, both of them are here.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, గీతారెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ప్రథమంగా ఫ్లోర్‌లీడరయిన మహిళగా, మహిళల తరపున అభినందిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మహిళల తరఫునే కాదు. అందరి తరఫున అభినందనలు ఉంటాయి.

**<u>పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం</u>**

ప్రశ్న నెం. 2 (3138)

సర్వశ్రీ మల్లుల లక్ష్మీనారాయణ (పశ్చిమ గోదావరి), బాలసాని లక్ష్మీ నారాయణ, నిమ్మకాయల చినరాజప్ప (తూర్పు గోదావరి)

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) పోలీసు అమరవీరుల కుటుంబసభ్యులకు ఏదేని ఆర్థికసహాయం లేదా ఇతర సౌకర్యాలను కేంద్రప్రభుత్వం లేదా రాష్ట్రప్రభుత్వం అందజేస్తున్నదా;
ఆ) అయితే, అట్టి కుటుంబాల వివరాలేమిటి;
ఇ) అట్టి కుటుంబాలకు ఈ సౌకర్యాలు సక్రమంగా అందడంలేదన్న విషయం కూడా వాస్తవమేనా;
ఈ) అయితే, ఈ సౌకర్యాలు అందని కుటుంబాల సంఖ్య ఎంత; ఈ సౌకర్యాలను అందుకుంటున్న కుటుంబాల సంఖ్య ఎంత?

హోంశాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి):

అ) అవునండీ.
ఆ) వివరాలు సభాసమక్షంలో ఉంచడమయింది.

(అనుబంధం -1)

ఇ) లేదండీ .
ఈ) ఇంటిస్థలాలు/ కారుణ్య నియామకాలు కల్పించిన, ఇంకా కల్పించనున్న కుటుంబాల వివరాలు ఈ క్రిందివిధంగా వున్నాయి .

| | |
|---|---|
| బాధితుల సంఖ్య మొత్తం | 501 |
| కేటాయించిన ఇంటిస్థలాలు | 420 |
| పెండింగ్‌లో ఉన్న ఇంటిస్థలాలు | 81 |
| ఉపాధిని పొందినవారు | 459 |
| ఉపాధికల్పన పెండింగులో వున్నవారు | 42 |

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ : అధ్యక్షా, మంత్రిగారు మొత్తం 501 మందికి ఇవ్వాల్సి ఉంటే 420 మందికి కేటాయించామని చెబుతున్నారు . 80 మందికి సంబంధించి పెండింగ్‌లో ఉంది . అలాగే ఉపాధి కల్పనలో 42 మంది పెండింగ్‌లో వున్నారని చెప్పారు . ఏ కారణం చేత పెండింగ్ ఉందనేది చెప్పకుండా కేవలం పెండింగ్ అని రాశారు . నేను తమరి ద్వారా మంత్రిగారిని అడిగేది ఏ కారణం చేత వారికి ఇండ్లస్థలాలు కేటాయించకుండా పెండింగ్ ఉంచారనేదానికి మంత్రిగారు డీటెయిల్స్ ఇవ్వాలి .

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ(అసెంబ్లీ): 92 మంది అమరులైన పోలీసు కుటుంబాలకు రు . 1 లక్ష ఎక్స్‌గ్రేషియా క్రియేట్ చేశారు . దానిని ఇపుడు రు . 7 . 5 లక్షలుగా పెంచిన సంగతి మనకు తెలుసు . కానీ ఈ పెంచిన ఎక్స్ గ్రేషియాను గతంలో అమరులైన కుటుంబాల వారికి ఇవ్వాలనే డిమాండ్ ఉంది . గతంలో డా .రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఆదిలాబాద్ జిల్లాకు చెందినవారు రిప్రజెంటేషన్ ఇస్తే ఆ జిల్లాకు సంబంధించిన కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ నుండి ఎక్స్‌గ్రేషియా వారికి రావలసినది ఇచ్చినట్లుగా మిగతా జిల్లాలకు ఉన్న సమాచారం . ఆదిలాబాద్ జిల్లా వారికి ఇచ్చిన విధంగానే ఖమ్మం జిల్లాలో అమరవీరులైన పోలీసు కుటుంబాలకు ఇవ్వాలని గౌ . ముఖ్యమంత్రి రోశయ్యగారిని కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చారు . అదేవిధంగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఆదిలాబాద్ జిల్లాకు ఇచ్చినవిధంగానే ఖమ్మంజిల్లాతోపాటు రాష్ట్రంలోని మిగతా జిల్లాల వారికి ఇవ్వాలని కోరుతున్నాను . వారి కుటుంబాలకు ఉపాధి కల్పిస్తామని అన్నారు . దానికి అర్హతను బట్టి ఉద్యోగాలు ఇస్తున్నారు . అయితే ప్రభుత్వాన్ని ఆ కుటుంబాల వారు కోరుకునేది ఏమిటంటే, అమరులైన పోలీసుల సర్వీసుల ప్రకారం వారికి కూడా వారి సహచర ఉద్యోగులకు ఇచ్చిన విధంగానే ప్రమోషన్లు ఇచ్చి వారి కుటుంబాలకు లబ్ధి కలుగుజేస్తామని ప్రభుత్వం జివో జారీచేసింది . కాని ఇవ్వడంలేదు . అందువలన వారి బేసిక్ స్కేలు లో వారు సర్వీసులలో ఉన్నపుడు ఏవిధంగా

ప్రయోజనం పొందుతారో దానిని వారి కుటుంబాలకు వర్తింపజేసే విషయంపైన చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను .

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని కోరేది అమరులైన పోలీసులను ఆదుకున్న లిస్ట్‌లో పోలీసులతో పాటు హోంగార్డుల విషయంలో జరుగుతున్న ఆలస్యానికి , వారి కుటుంబాలకు ఉపాధి కల్పించని పరిస్థితి విశాఖ జిల్లాలోని ఏజెన్సీ ఏరియాలలో జరుగుతున్నది . దీనికి కారణం చెప్పగలరా ?

శ్రీ ఎస్. ఇంద్రసేన్ రెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా, గౌరవ హోం మినిస్టరుగారు ఇక్కడే వున్నారు . ప్రస్తుతం అమరవీరులైన వారి గురించి చర్చ జరుగుతున్నది . తెలంగాణా ఉద్యమంలో ఎంతోమంది అమాయక పౌరులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వారు ఎంతమంది నిన్న జరిగిన సంఘటనలో చనిపోయారు, అలాగే నిన్న జరిగిన సంఘటన గురించి మంత్రిగారు వివరిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

ఉ. 10.40

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, పోలీసు అమర వీరుల కుటుంబాలకు ఏదైతే ఎక్స్‌గ్రేషియా పెంచి ఇవ్వాలని అనుకున్నామో, రూ. 9 లక్షలు కానిస్టేబుల్ నుంచి ఎస్.ఐ. స్థాయి వరకూ, ఇన్‌స్పెక్టర్ స్థాయి నుంచి పై స్థాయి వరకూ రూ.12 లక్షలు చొప్పున 2003 నుంచి ఇవ్వడం జరుగుతోంది. ప్రత్యేకంగా ఖమ్మంలో ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారిని రిక్వెస్ట్ చేస్తే కొంత సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఇవ్వడం జరిగింది. వారు అప్పటి పరిస్థితులనుబట్టి ఆ విధంగా రియాక్ట్ అయ్యారు. కాని 2003 నుంచి పెంచిన రేట్లలో ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరుగుతోంది.

శాశ్వతంగా అంగవైకల్యం చెందితే రూ.3.60 లక్షలు, తీవ్ర గాయాలైతే రూ 2 లక్షల వరకూ ఇవ్వడం జరుగుతోంది. ఇంటి స్థలాల విషయం జిల్లా కలెక్టర్లకు అప్పచెప్పడం జరిగింది, వారి పరిశీలనలో వున్నాయి. వాటిని వారు క్లియర్ చేయడం జరుగుతుంది. జాబ్స్ విషయంలో వారి ఫ్యామిలీకి సంబంధించిన వారికి ఇవ్వవలసిన అవసరం వుంటుంది. పిల్లలు మైనర్లగా వుండడం వల్ల కొన్ని కేసులు పెండింగ్‌లో వున్నాయి. వారు మేజర్లు అయిన తరువాత వారికి ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుంది.

పోలీసు ఉద్యోగి మరణించే నాటికి వున్న చివరి వేతనం, పదవీ విరమణ వరకూ వచ్చేటట్లుగా ఫ్యామిలీ మెంబర్లకు ఇవ్వడం జరుగుతోంది. హౌజ్ రెంట్ కూడా లెక్కకట్టి ఇవ్వడం జరుగుతోంది. జాబ్స్ కూడా వారి జీవిత భాగస్వామికి కాని, లేక వారిపై ఆధారపడిన వారికి ఒక ఉద్యోగం ఇవ్వడం జరుగుతుంది. ఉద్యోగం వద్దని అనుకుంటే ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం, ఒక ఇంటి స్థలం ఇవ్వడం జరుగుతుంది. ప్రత్యేకంగా ఎడ్యుకేషన్ విషయంలో కూడా చొరవ తీసుకోవడం జరిగింది. అక్కడ వున్న ఎస్పి గారి సిఫార్సులను బట్టి జూనియర్ కాలేజీలలో కాని, అక్కడ వున్న ఎపి రెసిడెన్సియల్ కాలేజీలలో కాని, ఐటిఐలలో కాని ఉచిత విద్యను కల్పించడం జరుగుతుంది. ఇంజనీరింగ్ కాలేజీలలో 2 శాతం ప్రత్యేకంగా సీట్లు కేటాయించడం జరుగుతోంది. హెల్త్ విషయానికి వస్తే, సర్వీసులో వున్న వారితో సమానంగా వీరి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యాలను కల్పించడం జరుగుతుంది. వారికి ఆరోగ్య భద్రతా పథకాలను అమలు చేస్తున్నాము.

ఇన్సూరెన్స్ కూడా వారికి ఇవ్వడం జరుగుతోంది. గౌరవ సభ్యులు ప్రత్యేకంగా హోమ్ గార్డుల గురించి మెన్షన్ చేసారు. ఆ జిల్లాలో డిలే అయింది కాబట్టి దానిపై ఎంక్వైర్ చేసి, చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కాన్స్టేబుల్ సూయిసైడ్ చేసుకున్న విషయానికి సంబంధించి, డిటెయిల్స్ తెప్పించుకోవడం జరుగుతుంది. డిపార్ట్మెంట్ పరంగా ఏమైనా వుంటే, ఇప్పటికే ఎంక్వైరీకి ఆర్డర్ చేసాము. యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

## ENDOWMENT LAND IN BHIMILI MANDAL, VISAKHAPATNAM

LCQ No. 4 (3032) SRI M.V.S. SARMA, MLC

Will the Minister for Endowments, be pleased to state:

a) Whether it is a fact that land to an extent of 21.60 acres in Survey Nos. 58/2 and 59/1 of T. Nagarapalam Village in Bhimili Rural Mandal of Vishakhapatnam District is under Endowments?
b) Whether the said land has been leased out entirely or a part thereof; and
c) If so, the details thereof?

MINISTER FOR ENDOWMENTS, REGISTRATION & STAMPS (SRI GADE VENKATA REDDY):

a) No, Sir.
b) Does not arise
c) Does not arise.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, సుమారు 22.6 ఎకరాల స్థలం, ఇప్పుడు దాని విలువ ఎకరం సుమారు రూ. 60 లక్షలు వుంటుంది. నేను ఆ గ్రామానికి వెళ్లినపుడు ఆ గ్రామ సర్పంచ్, ఎంపిటిసి నాకు రిపోర్టు చేస్తే జనవరి 21 నాడు జిల్లా కలెక్టరు గారికి లేఖ వ్రాసాను. నేను వ్రాసిన లేఖలన్నిటికీ జవాబు ఇవ్వకుండా ఎట్లా వుంచారో, ఇది కూడా అట్లానే వుంచారు. 10.5 ఎకరాలు గోకుల్ ఇంజనీరింగ్ కాలేజీకి అమ్మేసారు. గ్రామస్తులు ఎల్లారమ్మ దేవత ఆస్తిగా 22 ఎకరాలు కేటాయించారు. కరణం నరసింగరావు అనే ఆయన, ఇప్పుడు ఆయన బ్రతికి లేరు, నలుగురు పెద్ద మనుషుల పేరిట రికార్డులు మారిస్తే బాగుంటుందని ప్రతిపాదన చేసి, అడంగల్లో వ్రాయించి, దానినే ఇప్పుడు జిరాయితీ హక్కు క్రింద చూపించి అమ్మేసారు.

అక్కడ ఆనంద్ అనే సబ్ రిజిస్ట్రార్, ప్రస్తుతం సిబిఐ ఎంక్వైరీ ఎదుర్కొంటున్నాడు, ఆ ఇన్ఛార్జ్ రిజిస్ట్రార్ దానిని జిరాయతీ భూమిగా ధృవీకరించారు. వీరందరూ కుమ్మక్కయి, 22 ఎకరాల భూమిని, సుమారు రూ.10 కోట్ల విలువైన భూమిని అమ్మేసారు. దురదృష్టవశాత్తు దేవాదాయ శాఖ దగ్గర రికార్డు లేదు. కాని ఇప్పుడైనా దేవాదాయ శాఖ ప్రతినిధులు, రెవిన్యూ శాఖ ప్రతినిధులు వెళ్లి ఎంక్వైరీ చేస్తే, 22 ఎకరాల భూమి దేవాదాయ శాఖకు వస్తుంది, గ్రామస్తుల కోరికా నెరవేరే అవకాశం వుంటుంది. ఎంక్వైరీ జరిపిస్తారా ?

శ్రీ గాదె వెంకటరెడ్డి : సర్, ఈ దేవాలయం 100 సంవత్సరాల క్రితం నాటిది. చాలా చరిత్ర కలిగిన దేవాలయం. రికార్డులలో ఈ దేవాలయానికి ఆస్థులు వున్న విషయం ఎక్కడా లేదు. ఈ సర్వే నెంబరులో వున్న భూములు దేవాలయానికి సంబంధించిందని లేదు, అడంగళ్లో కాని, గ్రామ రికార్డులలో కాని లేదు, ప్రైవేటు ల్యాండ్ అని స్పష్టంగా తెలుస్తోంది.

గౌరవ సభ్యులు కొన్ని విషయాలను మా దృష్టికి తీసుకువచ్చారు. దీనిని ఎంక్వైరీ చేయించి, ఎవరైనా కుమ్మక్కయి వుంటే, అన్యాయం జరిగి వుంటే, భూమి అన్యాక్రాంతం జరిగి వుంటే ఈ ప్రభుత్వం సహించదు, తప్పకుండా దానిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పాలడుగు వెంకట రావు : శర్మగారు చెప్పింది, రికార్డులు టాంపర్ అయ్యాయి, చనిపోయినాయన చేసారని చెబుతున్నారు. గ్రామానికి వెళ్లి అడిగితే ఆ దేవాలయానికి భూములు వున్నాయా లేదా అనేది ఆ గ్రామస్థులు చెబుతారు. రికార్డులను మార్చవచ్చు. ప్రభువుల దగ్గర నుంచి రికార్డులను మార్చడమనేది ఒక ఆనవాయితీ. కాని నేననేది అక్కడ ఒక సొసైటీ వుంటుంది. దేవాలయానికి ఒక సంఘం వుంటుంది. వారు వాస్తవం చెప్పడానికి ముందుకు వస్తారు. దాని గురించయినా ముందుకు వెళ్లవలసిన అవసరం వుంటుంది. సంఘం చెప్పే మాటలకైనా విలువ ఇవ్వాలి, వారి మాటలను లెక్కలోకి తీసుకోవలసిన అవసరం వుంటుంది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : మంత్రిగారికి తమరి ద్వారా నా విజ్ఞప్తి ఏమిటంటే, 10 (1) అడంగల్ ఆధారంగా భూమికి హక్కుదారులను నిర్ధారించారు. దేవాలయం యొక్క భూమికి సంబంధించి దేవాలయం దగ్గర రికార్డులు లేవు. వారు చెప్పిన ప్రకారంగా 100 సంవత్సరాల చరిత్ర వున్నప్పటికీ, కేటాయించిన భూమికి రికార్డు ఎందుకు లేదనేది సీరియస్ ఇష్యూ. 10 (1) అడంగల్ ప్రకారం చేసారు. కాని అంతకు ముందు వున్న లింకు డాక్యుమెంట్లు వుండాలి కదా. వారసత్వం ప్రకారంగా దఖలు పడిన భూమి అయితే రికార్డులు వుండాలి. ఒకరి దగ్గర కొన్న భూమో, దఖలు పడిన భూమో అయితే దానికి కూడా రికార్డులు వుండాలి. దేవాలయం దగ్గర రికార్డులు ఏ విధంగా లేవో, భూములు అమ్ముకున్న వారి దగ్గర కూడా లింక్ డాక్యుమెంట్లు లేవు. అక్కడున్న సబ్ రిజిస్ట్రారు, లింక్ డాక్యుమెంట్ల కోసం ఇన్‌సిస్ట్ చేయకుండా వుండడం వల్ల వారంతా కుమ్మక్కయి చేసారు. అంతకు ముందు అక్కడ ఆ భూములకు అంత రేటు లేదు. రియల్ ఎస్టేట్ బూమ్ బాగా వచ్చినందువల్ల, రూ. 60 లక్షలు ఒక ఎకరం పలుకుతున్నపుడు కేవలం రిజిస్ట్రార్ రికార్డుల ప్రకారం కాని, లేక అవైలబుల్ రికార్డును లెక్కలోకి తీసుకుని, గ్రామ సర్పంచ్, ఎంపిటిసిల మాటలను లెక్కలోకి తీసుకుని, ఎంక్వైరీ చేసి, లింకు డాక్యుమెంట్లు లేనట్లయితే, ఆ భూమిని స్వాధీనం చేసుకుని, ఆ గ్రామంలో వున్న దేవస్థానానికి తిరిగి అందజేసి తగిన న్యాయం చేయాలని మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి : ఆ భూమి గురించి దేవాలయ లెక్కలలో లేదు. ఎప్పుడైతే దేవాలయ లెక్కలలో లేదో, దీని కథా, కమామీషూ తెలుసుకోవడం కష్టమవుతుంది. మీరు దాని చరిత్ర తెలిసిన వారు కాబట్టి చెబుతున్నారు. అయినా దీంట్లో కుమ్మక్కవడం వంటి విషయాలను ఎంక్వైరీ చేయడానికి అడిషనల్ కమీషనర్ గారిని, డెప్యూటీ కమీషనర్ గారిని పంపించి, this week itself, we will hold an enquiry and see that something is done in this regard.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, ఎండోమెంట్స్ డిపార్టుమెంట్‌లో టెంపుల్స్‌కు సంబంధించినంత వరకు అస్సెట్స్ రిజిస్టర్ వుంటుంది. ఆ అస్సెట్స్ రిజిస్టర్‌ను అప్‌డేట్ చేసే పరిస్థితులు చాలా చోట్ల లేవు. సంబంధిత అసిస్టెంటు కమీషనర్లు, డెప్యూటీ కమీషనర్లు, ఇ.ఓ.లు తగిన చర్యలు తీసుకోవడం లేదు. వారు అసలు ఇంటరెస్ట్ చూపించడంలేదు. కనీసం వారి దగ్గర వున్న టెంపుల్స్ యొక్క అసెట్స్‌ను రిజిస్టర్‌లోనైనా రికార్డు చేయాలి. ఇది ఫలానా దేవాలయం తాలూకు ఆస్తి అని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా, హైకోర్టు ఉత్తర్వులను బేస్ చేసుకుని రికార్డులలో వారు ఇన్‌కార్పొరేట్ చేయడం లేదు. ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ వారు అంత

ఇర్రెస్పాన్సిబుల్‌గా వున్న పరిస్థితి వుంది. నేను మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను, ప్రతి టెంపుల్‌లోనూ సంబంధిత ఆఫీసర్లు అస్సెట్ రిజిస్టర్స్‌ను మెయిన్టెయిన్ చేసి, వారికి వున్న ల్యాండ్స్ అందులో రికార్డు చేయించాలి. ఎందుకంటే చాలా మందికి అది ఎండోమెంట్ ల్యాండని తెలియడంలేదు, సొంత భూములుగా వాటిని ఆక్రమించుకుని వాడుకుంటున్నారు.

ఉ. 10.50

ఎక్కడయితే ఎండోమెంట్ ల్యాండ్ ఉందో సదరు భూములను ఫలానా దేవాలయానికి చెందినవని బోర్డ్ పెడితే, పేపర్‌లో వేస్తే అవేర్‌నెస్ కలుగుతుంది. ఆ విధమయిన చర్యలు తీసుకుంటారా?

శ్రీ గాదె వెంకట రెడ్డి : లేటెస్ట్‌గా జరిగిన సంఘటనలు సభ్యులు చూసి ఉండరు. ఈ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత 22.6.09వ తేదీన ఒక రెవ్యూ మీటింగ్ నిర్వహించాము. దానిలో ఒక డెసీషన్ తీసుకున్నాము. ఈ రాష్ట్రంలోని దేవాలయాలకు చెందిన ఆస్తులు, భూ వివరాలు, బంగారం, వెండి, ఆదాయం ఖర్చులు అన్ని వివరాలతో కూడిన వెబ్‌సైట్ రిలీజు చేయడం జరిగింది. ఇంకా ఏదైనా అదనపు సమాచారం అందులో పొందుపరచలేనిది వారు దాచారని అంటే, సమాచారం ఇవ్వమనండి, తప్పకుండా చేస్తాము. ఇదివరకే వెబ్‌సైట్ పెట్టాము. దేవాలయ ప్రాపర్టీలకు సంబంధించి సదరు ప్రదేశాలలో బోర్డ్ పెట్టాలని గౌరవసభ్యులు సూచించారు. ఇది చాలా మంచి సూచన. ఎక్కడయితే అవసరమో అక్కడ అది పెట్టే ఏర్పాటు చేస్తాము.

**<u>PALTHEIR CHANNEL</u>**

LCQ No. 5 (3068)

SRI VASIREDDY VARADA RAMA RAO (VIZAINAGARAM):

Will the Minister for Major & Medium Irrigation be pleased to state:

a) Whether it is a fact that Paltheir Channel under Paradi Anicut Scheme is going to be abandoned:
b) Whether it is a fact that the ayacut under Paltheir Channel is affected due to construction of Thotapalli Channel and the ryots are not getting the water and
c) If so, whether there is any proposal to include the above ayacut under Thotapalli?

MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):

a) No, Sir
b) No Sir
c) No Sir

శ్రీ వాసిరెడ్డి వరదరామారావు : మంత్రిగారు ఇచ్చిన సమాచారం పూర్తిగా సత్యదూరం. వారిని ఇంజనీర్లు తప్పు దోవ పట్టించారు. ఈ తోటపల్లి కాలువ రేగావతి నది మీద నిర్మాణం జరిగినప్పటి నుండి 42వ కి.మీ నుండి 4 కి.మీ మేరకు పాత్తేరు కాలువ దిగువన తోటపల్లి కాలువ త్రవ్వారు. మీద ఉన్న పాత్తేరు కాలువ చిన్న కాలువ. దాని కింద అష్యూర్డ్ క్రాప్ క్రింద 4 గ్రామాల్లో 2,000 ఎకరాల వరకూ నిత్యం సాగు జరిగేది. సాగు మాత్రం పోకుండా అష్యూర్డ్ క్రాప్ వచ్చేది. ఆ కాలువ క్రింద 4 కి.మీ దూరంలో ఉన్న భూములలో కొంతవరకూ 500 ఎకరాల వరకూ కాలువ నిర్మాణానికి ఉపయోగించారు. మిగిలిన భూములకు ఆ నీరు

ఇవ్వడానికి ఇంతకుముందు యు.టి.,లు నిర్మిస్తారని నేను పర్సనల్‌గా రిప్రజెంట్ చేస్తే 42 లక్షలతో ఒక్కో యు.టి., చొప్పున నిర్మిస్తామన్నారు. పాల్తేరు కాలువలో నీరు ఉంటే యు.టిలు నిర్మించి మాకు ఇచ్చినా ఫరవాలేదు. కానీ యు.టి.,లు నిర్మించినప్పటికి అందులో నీరు ఉండదు. మూడున్నర మీటర్ల లోతు దానికన్నా క్రిందకు ఉన్న కాలువకు నీరు వెళుతుంది, మీద కాలువలో నీరు ఉండదు. ఇంజనీర్స్ అంగీకరించారు. సెక్రటరిగారు అంగీకరించారు. మంత్రిగారు అంగీకరించి, లేదని తప్పుడు సమాచారం సభకు తెలియచేస్తే ఎలా? మంత్రిగారు ఒకసారి వచ్చి విజిట్ చేస్తే తెలుస్తుంది. మేము చెప్పేది సరైనదా, అధికారులు చెప్పేది రి రైనదా తెలుసుకోవాలి. కాబట్టి తోటపల్లి కాలువ క్రింద 1,400 ఎకరాలు మిగిలిన ఆయకట్టుకుగాను ఉత్తర్వు జారీ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మొదటి ప్రశ్నకు సమాధానం లేదని అనలేదు. పారడి ఆనకట్ట క్రింద పాల్తేరు కాలువ రద్దు చేయబోతున్న విషయం వాస్తవమా అంటే, వాస్తవం కాదన్నాను. సభ్యుల ఆవేదన, ఆందోళన అర్థం చేసుకొన్నాను. ఈ ఆయకట్టుకు తోటపల్లి కాలువ నుండి నీరు ఇచ్చే ప్రత్యమ్నాయ మార్గం కావాలని అంటున్నారు. తోటపల్లి కాలువకు సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయి. ఈ కాలువ క్రింద నీరు ఇరిగేటెడ్, డ్రై క్రాప్స్‌కి ఇచ్చే అంశంగా ఈ కాలువ కింద ఆయకట్టు ఏర్పడబోతుంది. అది ఇప్పటికే వెట్ ఆయకట్టుగా స్థిరీకరించిన ఆయకట్టు . దీనికి ప్రస్తుతం ఇస్తున్న నీరు 1476 ఎకరాలకు పాల్తేరు గ్రామంలో 720 ఎకరాలకు, అన్నవరంలో 258 ఎకరాలకు, పినపెంకిలో 458 ఎకరాలు, మొత్తం 1476 ఎకరాలయితే, కుడివైపు ఆర్ఎమ్‌సికి సమస్య లేకుండా నీరు ఇవ్వడం జరుగుతుంది. కాలువ దాటిన తరువాత ఎడమ వైపు దాదాపు 800 ఎకరాలకు ఈ మూడు ప్రదేశాలలో సూపర్ పాసేజెస్ కట్టడానికి ఇప్పటికే ఈపిసి క్రింద అవార్డ్ చేసిన పాకేజ్‌లోపల దీనికి ప్రతిపాదనలు ఉన్నాయి. ఒకటి నిర్మాణంలో ఉంది. మిగతా రెండు నిర్మాణాలు కాబోతున్నాయి. వారికి ఆందోళన అవసరం లేదు. ఒకవేళ నీరు రాదనే పరిస్థితి ఉంటే తప్పకుండా మరొకసారి ఆలోచన చేసి, ఆ ప్రాంతానికి తప్పకుండా నీరు ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తాము.

శ్రీ వాసిరెడ్డి వరదరామారావు : నిర్మాణం ఇప్పటివరకూ జరగలేదు. నిర్మాణం జరిగినా నీరు రాదు. దానిలో నీరు లేదు. అక్కడున్న అదనపు ఆయకట్టుకి లేటెస్ట్‌గా ఉత్తర్వు ఇస్తున్నారు. దాదాపు 1400 ఎకరాలకు, 800 ఎకరాలకు దానికయినా ఉత్తర్వు ఇవ్వాలి. డ్రై క్రాప్‌కి ఇచ్చేటట్లయితే, ఈ భూములు కాలువ త్రవ్వడానికి ఉపయోగించుకొని, అష్యూర్డ్ క్రాప్‌కి, త్రాగునీరు ఇవ్వవలసిన అవసరం ఉంది. దయచేసి దీనిని పరిశీలన చేసి రైతులకు అన్యాయం జరగకుండా గ్రామస్థులకు అన్యాయం జరగకుండా చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. దానికి ఇంతకు ముందు ఒప్పుకున్నారు. ఇప్పుడు మళ్లీ రూ.42 లక్షలు ఖర్చు పెట్టి ఇవ్వలేమనీ, ఎప్పటికో చేస్తామని అంటే, మన టర్మ్ కూడా అయిపోతుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవసభ్యులు ఆందోళనలో ఉన్నారు. కాలువ లేని సమయంలో నీరు వస్తుందా,లేదా అనేది ఒక అంశం. పంట పండిస్తున్నారా లేదా చూడాలి. అది ఖచ్చితంగా నిర్వర్తించబడుతుంది. తోటపల్లి కాలువ నుండి నీరు ఇవ్వాలనే ప్రతిపాదన గురించి చెప్పారు. వారి ఆందోళనను, ఆవేదనను తొలగించడానికిగాను తప్పకుండా పరిశీలన చేస్తాము. అవసరమయితే, పై నుండి గ్రావిటి ద్వారా ఇచ్చే కార్యక్రమం చేపడతాము. ఇప్పుడు మాత్రం ప్రత్యేకంగా 1476 ఎకరాలకు నీరు పారుతున్న దానిని కంటిన్యూ చేసే అవకాశాలు ప్రభుత్వం ఏ విధంగా అయినా పరిశీలిస్తుంది.

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు ః మంత్రిగారిని స్వయంగా వచ్చి చూడమంటున్నాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః జనవరిలో తప్పకుండా వచ్చి చూస్తాను.

## GRADING SYSTEM IN S.S.C. EXAMINATIONS

LCQ. No. 6 (3109)

SRI POCHIM REDDY SUBBA REDDY, SRI KANDULA LAKSHMI DURGESH PRASAD (ASSEMBLY), SRI PATURI SUDHAKAR REDDY (MAHABOOB NAGAR, RANGA REDDY, HYDERABAD):

Will the Minister for Secondary Education be pleased to state:

a) Whether it is a fact that grading system is being introduced in SSC Examinations from March, 2010;
b) Whether the merits and demerits of teh said system have been discussed with the Educationalists and Teacher MLCs before introducing the same; and
c) Whether the new system is being widely publicized for the awareness of students?

MINISTER FOR SECONDARY EDUCATION (SRI D. MANIKYA VARA PRASADA RAO):

a) No, Sir.
b) The Department has conducted workshops and brain storming sessions with Educationalists and curriculum experts since 2004 on GradingSystem.
c) Yes Sir, wide publicity was given in print and electronic Media.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః అధ్యక్షా, గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టబోయే ముందు ఇప్పుడున్న విధానంలో ఏమయినా లోపాలు ఉన్నాయా అనేది విశ్లేంచలేదనేది నా అభిప్రాయము. వారి సమాధానంలో మేధావులు, పాఠ్య ప్రణాళికా నిపుణులతో చర్చిస్తామన్నారు. ఏ రోజూ నేను ఎంఎల్‌సిగా ఉన్న ఈ మూడు సంవత్సరాలలో ఈ గ్రేడింగ్ విధానం మీద చర్చించిన పాపాన పోలేదు. గ్రేడింగ్ విధానాన్ని అపోజ్ చేయడం లేదు. విద్యార్థుల మీద మానసిక ఒత్తిడికి గురయ్యే పరిస్థితిని కల్పిస్తున్నారు. ఏదయినా మార్పు చేసే ముందు అందరితో చర్చించి ప్రవేశపెడితే బాగుంటుంది. పరీక్షా పత్రం తయారుచేయడంలో తప్పు ఉంది, పరీక్షా విధానంలో తప్పు ఉంది. పేపర్ కరెక్షన్స్‌లో తప్పు ఉంది. ఈ తప్పులను సరిదిద్దకుండా గ్రేడింగ్ విధానం ఉన్నట్టుండి ప్రవేశపెట్టారనేది మా అభిప్రాయం. మేము దీనిని యాక్సెప్ట్ చేస్తున్నాము. అయినా మాతో విస్తృత చర్చలు జరపలేదని ప్రత్యేకంగా తెలియచేస్తున్నాను. ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియాలో ఎప్పుడో ఒకసారి పేపర్‌లో వచ్చినంత మాత్రాన రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం అంతా ప్రచారం అయ్యేది కాదన్న అంశాన్ని నా అభిప్రాయంగా తెలుపుతున్నాను. 12.5అనే గ్రేడ్ తీసుకొని దాదాపు 12 గ్రేడ్‌లు నిర్ణయిస్తున్నారు. ఇది సరయినది కాదు. డిస్టిగ్షన్, ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్, థర్డ్ క్లాస్, ఫోర్త్ క్లాస్ అనే నాలుగు రకాలున్నాయి. ఏ,బి,సి,డి, నాలుగు గ్రూపులు పెడితే బాగుంటుందని కోరుతున్నాను. ఇంటర్నల్ అసెస్‌మెంట్ లేకుండా కేవలం 9వ తరగతి వరకూ ఏ పరీక్షలూ లేవు. ఊరికే హాజరు అయితే చాలు. పదవ తరగతి పరీక్ష పెట్టి ఈ మార్క్స్ ద్వారా పెట్టడం

జరుగుతుంది. ఇంటర్నల్ అసెస్మెంట్‌లో వారి భావ ప్రకటన ఎలా ఉందో వారి సైకాలజీ ఎలా ఉందో ఆలోచన చేయాలి. దాని మీద ప్రభుత్వం ఆలోచన చేస్తుందాఅనే విషయాన్ని నేను అడుగుతున్నాను. 2005లో కమిటీ వేశారు. 18.8.2009లో దీని మీద ప్రకటన చేశారు. ఇన్ని రోజుల కార్యక్రమం మధ్యలో ఎందుకు జరిగింది? ఎవరితో చర్చించారనేది అడుగుతున్నాను. ప్రైవేట్ స్కూల్స్‌ని గ్రేడ్‌ల వల్ల ఏ విధంగా నియంత్రించగలుగుతారు? గతంలో ర్యాంక్స్ వస్తే, లక్షల రూపాయల ఖర్చుతో అడ్వైర్‌టైజ్‌మెంట్స్ వేసేవారు. ఇప్పుడు గ్రేడ్స్ ఇస్తే కూడా అడ్వైర్‌టైజ్‌మెంట్ చేసే అవకాశం ఉందా, లేదా? ఉంటే దానిని ఏ విధంగా నిరోధిస్తారు?

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : గ్రేడింగ్ విధానం ప్రవేశపెడుతూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. ఇది జారీ చేసినపుడు వారు ఇచ్చిన జవాబు ప్రకారంగా ఇదివరకే 2005వ సంవత్సరం నుండి దీని మీద సమీక్ష చేస్తున్నామన్నారు. విద్యావేత్తలతో బాగా చర్చ చేసామని ఒక విషయం చెప్పారు. దురదృష్టవశాత్తు మేము విద్యాశాఖలో అనుభవం ఉన్నవారము. దాదాపు 30 సంవత్సరాల నుండి విద్యకు సంబంధించి పని చేస్తున్నాము. అప్పటి నుండి డిమాండ్ చేస్తున్నాము. పరీక్షలలో సంస్కరణలు జరగాలి.

ఉ.11.00

ఆ సంస్కరణలలో భాగంగానే గ్రేడింగ్ విధానం. ఆ గ్రేడింగ్ విధానం సరైన విధంగా జరగలేదు. మీరిచ్చిన జి.ఒ.లో స్పష్టంగా ఏమన్నారు – “The Government after careful consideration of the proposal hereby ordered to follow C.B.S.E. pattern for grading in S.S.C. Examinations.” దురదృష్టమేమిటంటే సిబిఎస్ఇ మన దగ్గర ప్రవేశపెట్టాలని ఈ సంవత్సరంలో పునరాలోచన చేస్తున్నాము. సిబిఎస్ఇ విధానం వద్దనే మాట చెబుతున్నాము. మన రాష్ట్ర సిలబస్‌కు పోవాలని ఆలోచన చేస్తున్నాము. అటువంటప్పుడు సిబిఎస్ఇ విధానం ప్రకారం గ్రేడింగ్ విధానం ఎలా ప్రవేశపెడతారు? కేరళలో గత ఐదు సంవత్సరాల నుండి గ్రేడింగ్ విధానం అమలులోకి వచ్చింది. ఏ విధంగా అమలులోకి వస్తుందో అధ్యయనం చేయడానికి కమిటీ వేశారా? కమిటీ వేయకుండా, ఎవరితో చర్చించకుండా నామ మాత్రంగా సిబిఎస్ఇ ప్యాటర్న్‌లో గ్రేడింగ్ విధానం అమలు చేస్తున్నామని జి.ఒ. జారీ చేయడం చాలా శోచనీయమైన విషయం. మేము కూడా గ్రేడింగ్ విధానాన్ని హర్షిస్తున్నాము. అయితే పిల్లల మీద వత్తిడి లేకుండా ఉండాలంటే తప్పనిసరిగా గ్రేడింగ్ విధానం అమలు కావాలి. దానికి సంబంధించి అందరితో చర్చ జరగవలసిన అవసరం ఉంది. ఆ చర్చలు చేస్తారనే నమ్మకం మా విద్యాశాఖా మంత్రిగారి మీద ఉంది. ఇప్పటికే విస్తృత ప్రచారం కలుగచేసి దానికనుగుణంగా గ్రేడింగ్ ఎందుకు పెడుతున్నామనేది స్పష్ట పరచవలసిందిగా కోరుతున్నాము. గతంలో హెచ్ఎస్‌సి మల్టీ పర్పస్ ఉన్నప్పుడు ఇంటర్నల్ అసెస్మెంట్ అనే రీతిగా మాత్రం ఉండేది. ఇప్పుడు ఇంటర్నల్ అసెస్మెంట్ లేకుండా కేవలం సిబిఎస్ఇ అనే మాట చెప్పారు. మీరు చెప్పే విధానానికి, జి.ఒ.కి తేడా ఉంది. మీరు 12.5 మార్కులకు, మార్కుల ప్రాతిపదిక మీద గ్రేడింగ్ అంటారు. సిబిఎస్ఇలో మాత్రం మార్కులు లేకుండా గ్రేడింగ్ ఇచ్చే విధానం ఉంది. మన దగ్గర మార్క్స్ ప్రాతిపదిక మీద గ్రేడింగ్ విధానం పెడతారు.

మిస్టర్ ఛైర్మన్ : మీకు తెలిసిన విషయాలు అన్నీ చెబుతున్నారు. సప్లిమెంటరీ వేయండి.

శ్రీ పి. సుధాకర్ రెడ్డిః సప్లిమెంటరీ ఏమిటంటే ఈ గ్రేడింగ్ విధానంలో ఏమి ప్రయోజనం ఉంది? విద్యార్థులకు ఏమి లాభం ఒనగూడుతుంది. ఏ ప్రతిపాదన మీద ఏర్పాటు చేశారో స్పష్టపరచాలని కోరుతున్నాము.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, మంత్రిగారిని మా మిత్రులు అడిగారు. అసలు గ్రేడింగ్ విధానం ఎన్ని రకాలు? మీరు ఏ పద్ధతిలో చేస్తున్నారు? కరెంట్ సిస్టమ్ ఒకటి ఉంది. డైరెక్ట్ మార్క్స్ సిస్టమ్ మరొకటి ఉంది. మీరు ఏ రకమైన విధానం అమలుపరుస్తున్నారు?

శ్రీ బి. మోహన్ రెడ్డి : ప్రభుత్వం ఇంత పెద్ద నిర్ణయం తీసుకున్నప్పుడు ఉపాధ్యాయ సంఘాలతో, టీచర్ ఎమ్.ఎల్.సిలతో చర్చ చేయవలసిన అవసరం ఉందా, లేదా? దీనివల్ల కార్పోరేట్ స్కూల్సుకు ముక్కుతాడు వేయగలుగుతుందా? అది సాధ్యమవుతుందా? ఈ గ్రేడింగ్ విధానం వల్ల, ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్, థర్డ్ క్లాస్‌కు ఈ రెండు విధానాలకు వ్యత్యాసం ఏమిటి?మీరు సంప్రదించిన మేధావులు ఏమి చెప్పారు? అసలు పుండు ఒక దగ్గర ఉంటే మందు ఒక దగ్గర పెట్టారు. వాస్తవంగా పరీక్ష పేపర్ విధానం మారాలి. పరీక్షలలో సంస్కరణలు రావాలి. మనం జ్ఞాపక శక్తికి పరీక్ష పెడుతున్నాము. మేధాశక్తికి పరీక్ష పెట్టడం లేదు. అది పెట్టనంతవరకు ఈ సంస్కరణలకు లాభం లేదని తెలియ చేస్తున్నాము. ఫస్ట్ క్లాస్, సెకెండ్ క్లాస్, థర్డ్‌క్లాస్, గ్రేడింగ్ వల్ల మనం ఏమి ఆశిస్తున్నామో చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ పి. సుబ్బారెడ్డిః అధ్యక్షా, .....

మిస్టర్ ఛైర్మన్ : సుబ్బారెడ్డిగారూ ఒక్క నిమిషం . ఇది హౌస్ అనుకున్నారా? ఏమి అనుకున్నారు? సప్లిమెంటరీ అడిగారు. మినిస్టరుగారు రిప్లై ఇవ్వకుండానే మరల అడుగుతానంటే ఎలా? యు వాంట్ టు గెటప్. ప్లీజ్ టేక్ యువర్ సీట్. మీకు కొంచెం శ్రద్ధ, స్ఫూర్తి ఉండాలి. మీరడిగిన దానికి జవాబు రాలేదు. మరల అడిగితే ఎలా? Are you following about what is going on in the House? మరల మధ్యలో అడుగుతారు. ఇక్కడ కూడా ఒక సిస్టమ్ ఉంది. మీరు అడిగిన దానికి సమాధానం చెప్పలేదు. మరల మధ్యలొ లేస్తే ఎలా? వాటీజ్ దిస్ గోయింగ్ ఆన్? You must follow the proceedings of the House. సీరియస్‌గా ఉండాలి.

శ్రీ పి. సుబ్బారెడ్డిః మేము ఎడ్యుకేషన్‌లోనే ఉన్నాము.

మిస్టర్ ఛైర్మన్ : మీరంతా కాన్‌వాస్ చేసుకొని ఓట్లు సంపాదించుకొని ఇక్కడికి వచ్చారు. నాకు తెలుసు అంతా. శ్రద్ధగా ఉండాలి ఇక్కడ.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : మేము గ్రేడింగ్ విధానాన్ని నూటికి నూరు పాళ్లు బలపరుస్తున్నాము.దీనిలో రెండు అభిప్రాయాలకు అవకాశం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా, ఇంటర్నేషనల్‌గా అంగీకరించబడిన పద్ధతి. విద్యావిధానంలో ఏదైనా మౌలికమైన మార్పులు తెచ్చేటప్పుడు కొంతమందితో మాట్లాడే సాంప్రదాయం పెట్టుకోండి. మీరు ఎవరితో మాట్లాడారు? టీచర్ ఎమ్ఎల్సిలతో మాట్లాడారా? ఉపాధ్యాయ సంఘాలనే కాదు విద్యారంగంలో అంతో ఇంతో కృషి చేసి అనుభవం ఉన్న వారితో

మాట్లాడే సాంప్రదాయం విద్యారంగంలో ఉందా? అది మీరు పెడితే ఈ సమస్యలన్నీటికి శాశ్వత పరిష్కారం చూపించిన వారవుతారు. గ్రేడింగ్ విధానం కూడా భారతదేశంలో రెండు చోట్ల ఉంది. సిబిఎస్ఇ విధానం ఒకటి. రెండవది కేరళ విధానం . కేరళ మోడల్ పరిశీలించండి. ఆ విధానం వెబ్‌సైట్‌లో ఉంది. వాళ్ల చూసేదేమిటి ఫాలోకండి. వెబ్‌సైట్ చూస్తే సరిపోతుంది. దానికి కేరళ వెళ్లడం ఎందుకు? స్వయంగా నేను కేరళలో చూశాను. తరువాత మాట్లాడుతున్నాను. అటువంటి అనుభవాలను తీసుకోకుండా ప్రకటించడం వల్ల మా లాంటి వాళ్లను పెద్ద గందరగోళంలో పెడితే ఎలా? మీ దగ్గరకు వచ్చి మాట్లాడడం మీ దగ్గర ఇలా ఆరోపించుకోవడం జరుగుతుంది.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు (కృష్ణా, గుంటూరు) ః అధ్యక్షా, సిబిఎస్ఇ గ్రేడింగ్ విధానం 2011 సంవత్సరం నుండి ప్రవేశపెట్టబోతున్నారని విద్యాశాఖామంత్రిగారు చెప్పారు. సిబిఎస్ఇ ప్రతిపాదించిన గ్రేడింగ్ విధానానికి, మనం ప్రతిపాదించిన గ్రేడింగ్ విధానానికి తేడా ఏమిటని మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ. 11.10

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు ః సార్, గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డిగారు, రామిరెడ్డిగారు, మోహన్ రెడ్డిగారు వీళ్లంతా ప్రశ్నలు సంధించారు. వారు అడిగిన డౌట్స్‌లో ప్రధానమైనది ఏమంటే, ఈ విషయమై విస్తృతంగా ప్రచారం జరగాలని, before issuing the G.O., టీచర్ ఎమ్మెల్సీలతో సంప్రదిస్తే బాగుంటుందనే ఒక సూచన ప్రధానంగా చేశారు.

మిస్టర్ ఛైర్మన్ ః ఎప్పుడూ మీతో కలిసే వుంటారు కదా!

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ః మాతో మాట్లాడకపోయినందువల్లే ఈ క్వశ్చన్ వచ్చింది సార్.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు ః విస్తృతంగా చర్చిస్తే బాగుంటుందని వారి సూచన. Democratic principle ప్రకారం వారి సూచనను తప్పకుండా పాటిస్తాం. బాలసుబ్రహ్మణ్యం గారు వారి అనుభవంతో చెబుతున్నారు. ఇది మంచి విధానమని, మేము తప్పకుండా సపోర్ట్ చేస్తామని అంటున్నారు. కేరళలో ఒక విధానం వుంది, దాన్ని పరిశీలించమని చెబుతున్నారు. తప్పకుండా పరిశీలిస్తామని వారికి తెలియజేస్తున్నాను. ఇందులో ప్రధానంగా 9 గ్రేడ్లు ఇవ్వడం జరుగుతుంది. 9లో 8 గ్రేడ్లలో విద్యార్థులు పాస్ అవుతారు, ఒక్క ఇ-గ్రేడులో మాత్రమే ఫెయిల్ అవుతారు. ఈ విధానం వల్ల విద్యార్థుల relative performance తెలుసుకోవచ్చు. Present system ఎలా వుందంటే - ఒక విద్యార్థికి 596 మార్కులు, మరొక విద్యార్థికి 598 మార్కులు వచ్చాయనుకుంటే, ఈ ఒకటి, రెండు మార్కుల తేడాకు అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు చాలా బాధపడిపోతున్నారు. Individual performance చూస్తున్నాం . విద్యార్థులు గాని, తల్లిదండ్రులు గానీ ఒక్క మార్కు తగ్గినా చాలా బాధపడిపోతున్నారు. కార్పోరేటు విద్యాసంస్థలలో కూడా ఒక్క మార్కు దగ్గర విద్యార్థులను, తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నారు. అటువంటి పరిస్థితులను నివారించడం కోసం relative performance ప్రాతిపదికగా తీసుకోబోతున్నాం. 90 మార్కుల కంటే అధికంగా వచ్చిన వారందరినీ ఒక గ్రూపులో పెడితే , ఒక మార్కు తగ్గినప్పటికీ , వాళ్లందరి relative performance ఒకే విధంగా ఉంటుంది. ఈ 8 గ్రూపుల్లో వున్న వాళ్లందరూ కూడా ఏదో ఒక గ్రూపులో వున్నామనే ఫీలింగ్ వారికి వుంటుంది.

ఒత్తిడికి గురి కాకుండా వుండేందుకు అవకాశం ఉంటుంది. విద్యార్థుల సైకాలజీని స్టడీ చేసి సిబియస్ఇ వాళ్లు అప్రూవ్ చేసిన తర్వాతే ఈ సిస్టం ప్రవేశపెట్టడం జరిగింది. ఈ విధానం చాలా రాష్ట్రాలలో అమలులో వుంది. మన రాష్ట్రంలో కూడా విద్యా విధానంలో చాలా రీఫార్మ్స్ తీసుకొస్తున్నాం, అందులో మొదటిది ఎగ్జామినేషన్ సిస్టం. This is the first reform. భవిష్యత్తులో ప్రతి రీఫార్మ్ విషయంలో మిమ్మల్నందరినీ సంప్రదించి, మీకున్న విస్తృత అనుభవాలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ, మనం సిబియస్ఇ సిలబస్‌ను స్వీకరిస్తున్నామనే విషయం చెప్పారు. సిబియస్ఇ పేట్రన్‌కు, ఈ గ్రేడింగ్‌కు సంబంధం లేదు. అది వేరు, ఇది వేరు. అది గమనించాలని కోరుతున్నాను. ఈ గ్రేడింగ్ విధానానికి సంబంధించి ఒక విషయాన్ని ఎస్యూర్ చేస్తున్నాను. తప్పకుండా మన రాష్ట్రానికి ఈ విధానం వల్ల మేలు జరుగుతుంది. మన విద్యార్థులందరికీ మేలు జరుగుతుంది. దీని ఇంకా ఇంప్రూవ్ చేయడానికి మీ అందరి సూచనలు తీసుకోవడం జరుగుతుంది. రానున్న సంవత్సరాలలో మన రాష్ట్ర విద్యార్థుల performance improve చేయడం కోసం మీ అందరి సలహాలు, సూచనలు తీసుకుని ముందుకెళతామని తెలియజేస్తున్నాను.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : ఏమి మేలు జరుగుతుందో చెప్పమని అడుగుతున్నాం. మీరు ప్రవేశపెట్టిన విధానం వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనం ఏమిటి? ఆ ప్రయోజనమేమిటో స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాం.

మిస్టర్ ఛైర్మన్ : ఎక్కువ మంది విద్యార్థులు పాస్ అవుతారు.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : ఇప్పుడు కూడా పాస్ అవుతున్నారు కదా! స్పెసిఫిక్‌గా ఏమి ప్రయోజనం కలుగుతుందో చెప్పాలని కోరుతున్నాం. ఇప్పుడు లేని ప్రయోజనం ఏమిటి? వారు అన్నట్లుగా కార్పోరేటు పాఠశాలల ఒత్తిడి తగ్గించడానికి ఈ విధంగా చేస్తున్నామనే మాట స్పష్టం చేయండి.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : మంత్రిగారు చెప్పిన దాంట్లో నాకు వచ్చిన అనుమానం ఏమంటే - 12.5 అన్నది ఒకటి పెట్టి 8 గ్రేడ్లు అంటున్నారు. ఇప్పుడున్నటువంటి సిస్టంలో ఫస్ట్ క్లాసు, సెకండ్ క్లాసు, థర్డ్ క్లాసు, డిస్టింక్షన్ వుంది. ఈ నాలుగు గ్రేడ్లు సరిపోతాయని మేము భావిస్తున్నాం . అటువంటప్పుడు 8 గ్రేడ్లు పెట్టడంలో వున్న ఔచిత్యమేమిటి? ఆ నాలుగు గ్రేడ్లను ఉంచేయడంలో వున్న ఇబ్బంది ఏమిటి? దీని మీద మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN : (Addresed the Hon'ble Minister) We can have a detailed discussion with Teachers M.L.Cs.

## రాష్ట్రంలో మద్యంపై పన్నుల విధానం

ప్రశ్న నెం. 7 (3142)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్):

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ)రాష్ట్రంలో అధికంగా పన్నులను విధించడం దృష్ట్యా, పొరుగు రాష్ట్రాల నుండి మద్యాన్ని దొంగ రవాణా చేస్తున్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసా;

ఆ)అయితే సదరు విషయాన్ని నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

ఇ)రాష్ట్రంలో మద్యంపై పన్నులను సవరించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదా?

ముఖ్యమంత్రి తరపున పంచాయితీరాజ్ శాఖ మంత్రి (శ్రీ బొత్సా సత్యనారాయణ) ః

అ) చెదురుమదురు కేసుల మినహా, పొరుగు రాష్ట్రాల నుండి ఎటువంటి మద్యం దొంగ రవాణా కావడం లేదు.

ఆ) సరిహద్దు చెక్‌పోస్టులు, మొబైల్ గస్తీలు, టాస్క్‌ఫోర్సులను క్రియాత్మకం చేయడం ద్వారా ఖచ్చితమైన నిఘాను నిర్వహించడమవుతుంది.

ఇ) ప్రస్తుతానికి అటువంటి ప్రతిపాదన ఏదీలేదు.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య ః అధ్యక్షా, ఐయంయఫ్‌యల్ ను బివరేజెస్ కార్పోరేషన్ ద్వారా సప్లై చేసి స్టాక్ చేస్తున్నారు. అయితే ఫారెన్ లిక్కర్ మాత్రం డీలర్స్ కంట్రోల్‌లో, వారి గోడౌన్లలో పెట్టుకుంటున్న పద్ధతిని చూస్తున్నాం. గోడౌన్లలో పెట్టుకుని మళ్లీ తర్వాత డీలర్స్ దాన్ని బివరేజెస్ కార్పోరేషన్ వారికి హ్యాండోవర్ చేస్తున్నారు. ఎలాగైతే ఐయంయఫ్‌యల్‌ను బివరేజెస్ కార్పోరేషన్‌కు హ్యాండోవర్ చేస్తున్నారో అదే విధంగా ఫారెన్ లిక్కర్‌ను కూడా బివరేజెస్ కార్పోరేషన్‌కు హ్యాండోవర్ చేస్తే ఐయంయఫ్‌యల్‌కు మార్కెటింగ్ జరిగినట్లుగానే ఫారెన్ లిక్కర్‌కు కూడా దొరికే ఒక సౌలభ్యం ఉంటుంది . ఆ విధానాన్ని అమలు చేస్తారా? పన్నుల భారం ఆంధ్రప్రదేశ్‌లో విపరీతంగా వుంది. ఇతర రాష్ట్రాలలో చాలా తక్కువగా వుంది. కర్ణాటకలో ఒక ఫారెన్ లిక్కర్ బాటిల్ ధర రూ. 1200 లైతే, మన రాష్ట్రంలో దాని ధర రూ. 4500 పడుతోంది. మన పొరుగున వున్న తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా తదితర రాష్ట్రాలలో తక్కువ రేట్లు ఉండడంతో ఆ సరకంతా మన రాష్ట్రంలోకి డంప్ అవుతోంది. ఇటీవల ఒరిస్సా నుంచి వస్తున్న లిక్కర్‌ను పట్టుకున్న తర్వాత, మన అధికారులు చేతివాటం చూసుకుని వదలిపెట్టిన సంఘటన పత్రికలలో వచ్చింది, దాన్ని మనం చూశాం . బయట నుంచి రాష్ట్రంలోకి ఆ లిక్కర్ రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం అవసరమని మనవి చేస్తున్నాను. ఫారెన్ లిక్కర్‌ను బివరేజెస్ కార్పోరేషన్ వాళ్లే స్టాక్ చేసే విధానాన్ని అమలుపరుస్తారా?

శ్రీ బొత్సా సత్యనారాయణ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు కొన్ని ప్రశ్నలు అడిగారు. పొరుగు రాష్ట్రాల నుంచి మన రాష్ట్రంలోకి మద్యం దొంగ రవాణా ఎక్కువగా జరుగుతోంది, దాని వల్ల మనకు నష్టం వాటిల్లుతోంది, దాన్ని అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారని అడిగారు. మన పొరుగున ఉన్న తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా వంటి నాలుగు రాష్ట్రాలలో – తమిళనాడు రాష్ట్రంలో మనకంటె ఎక్కువ ధర వుంది కాబట్టి అక్కడి నుంచి ఇక్కడికి ఇంపోర్ట్ అయ్యే ప్రశ్నే ఉత్పన్నం కాదు. మిగతా మూడు రాష్ట్రాలలో మన కంటె తక్కువ ధర వున్న విషయం వాస్తవమే. పెద్దగా వేరియేషన్ లేదు. అయినప్పటికీ కూడా కంట్రోల్ చేయడానికి 39 చెక్‌పోస్టులను మన బోర్డర్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే 19 మొబైల్ పెట్రోలింగ్ యూనిట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. మన దేశంలో కాకుండా విదేశాలలో తయారయ్యే మద్యానికి సంబంధించిన బాటిల్ యూనిట్లను బివరేజెస్ కార్పోరేషన్‌కు ఇచ్చే విధానం ఇప్పటి వరకు లేదు. త్వరలో అమలు చేస్తాం. ఫారెన్ లిక్కర్‌ను బివరేజెస్ కార్పోరేషన్ ద్వారా సప్లై చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కేసుల విషయానికి వస్తే – ఒరిస్సా నుంచి వస్తున్న లిక్కర్‌ను పట్టుకుని, మన అధికారులు

చేతివాటం చూసుకుని వదలిపెట్టారని గౌరవ సభ్యులు చెబుతున్నారు. మనకున్న వ్యవస్థ అందరికీ తెలిసిందే. ఎవరు ఏమి మాట్లాడినా ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంది. ఏదైనా ఒక విషయం ప్రభుత్వ దృష్టికి వస్తే ప్రభుత్వం చూస్తూ ఊర్కోదని తెలియజేస్తున్నాను. ఇప్పటికి 189 కేసులు బుక్ చేశాం. 238 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. అలాగే సుమారు 45 వెహికిల్స్‌ను సీజ్ చేయడం జరిగింది. ప్రభుత్వ దృష్టికి వస్తే మాత్రం చూస్తూ ఊర్కోదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. పత్రికలలో రాగానే దాని మీద కూడా విచారణ చేయించి సంబంధం వున్న వారి మీద యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : థ్యాంక్యూ వెరీ మచ్ సార్.

<u>పాఠ్య పుస్తకాల మార్పు</u>

ప్రశ్న నెం. 8 (3201)

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి :

గౌరవనీయులైన సెకండరీ విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2009-2010 సంవత్సరంలో మారిన పాఠ్యపుస్తకాలు, వచ్చే విద్యా సంవత్సరంలో మార్చాలని ప్రతిపాదించిన పాఠ్యపుస్తకాల తరగతివారీ వివరాలేమిటి;
ఆ) నూతన పాఠ్యపుస్తకలు రూపొందించడం కోసం ఏ ప్రాతిపదికన పై ఉపాధ్యాయులను ఎంపిక చేయడమవుతున్నది; తరగతి ఉపాధ్యాయులకు ప్రాధాన్యతను ఇవ్వడమవుతుందా;
ఇ) బోధనా అనుభవం, మెథడాలజీ, విద్యామనస్తత్వ శాస్త్రంలో నైపుణ్యంగల ఉపాధ్యాయులను ఉపేక్షించి హైదరాబాదులో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులను మాత్రమే సమన్వయకర్తలుగా ఎంపిక చేయడం జరుగుతోందన్న విషయం కూడా వాస్తవమేనా;
ఈ) అయితే ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

సెకండరీ విద్యాశాఖ మంత్రి(శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు):

అ) 2009-2010 సంవత్సరంలో I, III, V వ తరగతులకు చెందిన అన్ని సబ్జెక్టులు, మీడియంలలో మారిన పాఠ్య పుస్తకాల జాబితాను జత చేయడమయింది.

(అనుబంధము -2)

వచ్చే విద్యా సంవత్సరం 2010-2011 లో II, IV, VI తరగతులకు చెందిన అన్ని సబ్జెక్టులు, మీడియంలలో మార్చాలని ప్రతిపాదించిన పాఠ్య పుస్తకాల జాబితాను జతచేయడమైంది.

(అనుబంధము - 3)

ఆ) పాఠ్యపుస్తకాల రచయితలను రెండు దశలలో గుర్తించడమయింది.

1వ దశ ..... జిల్లాస్థాయి ఎంపిక

2వ దశ ..... రాష్ట్రస్థాయి ఎంపిక

జిల్లా స్థాయి ఎంపికలో, డైట్ సంస్థల నుండి నిపుణులతో ఒక జిల్లాస్థాయి కమిటీ ఉంటుంది. రాష్ట్ర సిలబస్‌లో 1వ తరగతి నుండి Xవ తరగతి వరకు పాఠ్య పుస్తకాలను రూపొందించడంలో ప్రమేయానికి ఆసక్తిని కనబరుస్తున్న రచయితలు/ఎడిటర్లు, అనువాదకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఒక ప్రెస్ నోటును జారీ చేసేందుకు జిల్లా విద్యాధికారులు ఉత్తర్వులు జారీ చేయడమయింది.

జిల్లాస్థాయిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి అభ్యర్థిని తనకు నచ్చిన మేరకు ఆలోచనలు/తరగతి, సబ్జెక్టును ఎంపిక చేసుకుని, ఎంపిక చేసుకున్న ఆలోచనలపై మెటీరియల్‌ను అభివృద్ధి చేయవలసిందిగా కోరడమవుతున్నది.

ఉ.11.20

అభివృద్ధి చేసిన మెటీరియల్ మదింపు కోసం జిల్లా స్థాయి కమిటీ ఏర్పాట్లు చేస్తుంది. ప్రతి సబ్జెక్టులో పాఠ్య పుస్తకాల కోసం రచయితలు / ఎడిటర్లు / అనువాదకులను గుర్తించి అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేయడమవుతుంది.

సబ్జెక్టు వారీగా మొదటి ఐదు పేర్లను ప్రతిపాదించాలని 2009, సెప్టెంబరులో జిల్లా విద్యాధికారులను కోరడమయింది.

- జిల్లా విద్యాధికారులు ద్వారా ప్రతిపాదించిన రచయితలందరిని హైదరాబాదు, ఎన్‌సిఈఆర్‌టి డైరక్టరు కార్యలయంలో 2009, అక్టోబరు 29, 30 తేదీలలో పరీక్ష, ఇంటర్వ్యూ లకు హాజరు కావలసిందిగా మరలా కోరడమయింది.

- సబ్జెక్టు వారీగా రచయితలను వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూలలో వచ్చిన మార్కుల ఆధారంగా రాష్ట్ర సిలబస్ కోసం పాఠ్య పుస్తకాలను రూపొందించడం కోసం రచయితలను గుర్తించబడమవుతుంది.

- రచయితలను గుర్తించడానికి పై విధానాన్ని అనుసరించడమవుతున్నది.

- 85 శాతానికి పై బడిన రచయితలు క్లాస్‌రూమ్ ఉపాధ్యాయులు.

ఇ) లేదండీ. రచయితలు / ఎడిటర్లు/ అనువాదకులు, డిటిపి ఏజెన్సీలతో పాఠ్య పుస్తకాల పనులను సమన్వయపర్చడానికి సబ్జెక్టు సమన్వయకర్తలుగా ఎన్‌సిఇఆర్‌టిలో పని చేస్తున్న ప్రొఫెసర్లు, లెక్చరర్లను గుర్తించడమవుతున్నది.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, 2009-10 వ సంవత్సరంలో మార్చిన పాఠ్య పుస్తకాల సమాచారాన్ని మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో వివరించారు. అదే విధంగా, 2010-11 వ సంవత్సరంలో రెండు, మూడు, ఆరు తరగతుల పాఠ్య పుస్తకాలు మారుస్తున్నట్లుగా మంత్రి గారు తెలియచేయడం జరిగింది. 1 వ తరగతి పాఠ్య పుస్తకాన్ని మార్చిన దానిలో నాణ్యతలో కాని, రంగులో కాని పిల్లలకు ఆకర్షణీయమైన రీతిలో లేవు. మేము చదువుకున్న రోజులలో పెద్ద బాలశిక్ష ఉండేది. ఇప్పటికీ దాని నాణ్యత, మన్నిక చాలా చక్కగా ఉంది. కాని ఇప్పుడు ఇచ్చినటువంటి పాఠ్య పుస్తకాలు ఏవైతే ఉన్నాయో అవి మూడు మాసాలలో చినిగిపోయాయి. మూడు నెలలకే పిల్లవాళ్లు మరొక పుస్తకం కావాలని డిమాండ్ చేస్తున్నారు. అటువంటి రీతిలో పాఠ్యపుస్తకాల ముద్రణ జరుగుతోంది. మన్నిక లేనటువంటి పేపర్స్‌తో పాఠ్యపుస్తకాలు ప్రింట్ అవుతున్నాయి. రెండవది, వచ్చే సంవత్సరానికి రెండు, నాలుగు, ఆరు తరగతులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను మారుస్తామని చెప్పారు. ఇంతవరకు ప్రింటింగ్‌కు ఆర్డర్ ఇచ్చారా? ఇంతవరకు ప్రింటింగ్‌కు ఆర్డర్ ఇవ్వకపోతే వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ఎట్లా సరఫరా చేయగలుగుతారు? మూడవది, ఎస్‌సిఇఆర్‌టిలో నియామకం చేస్తున్న పాఠ్య పుస్తకాల రచయితలను కాని, పబ్లిషర్స్‌ను కాని, వారి కనుసన్నలలో ఉండే వారిని నియామకం చేస్తున్నారు. ఇది రీ-హాబిలిటేషన్ సెంటర్‌గా మారిపోయింది. ఎవ్వరైతే పైరవీ చేస్తారో అటువంటి పైరవీకార్లను తీసుకువచ్చి ఎస్‌సిఇఆర్‌టిలో కూర్చోపెడుతున్నాం. ఎస్‌సిఇఆర్‌టి లో ఉండేటటువంటి వాళ్లు మంచి నిబద్ధతతో, మంచి మెథడాలజీని కలిగినవారున్నారా? ఎందుకంటే, టీచర్లకు ఏదైనా అనుమానం వస్తే ఆ అనుమానాన్ని నివృత్తి చేసేటటువంటి ప్రొఫెసర్లు ఎస్‌సిఇఆర్‌టి ఉండాలి కాబట్టి ఎస్‌సిఇఆర్‌టిలో ఉండేటటువంటి ప్రొఫెసర్ల యొక్క అర్హత ఏమిటి? ఎస్‌సిఇఆర్‌టి లో ఇప్పుడు ఎన్ని ఖాళీలున్నాయి? అర్హత కలిగిన వారిని ఏ విధంగా భర్తీ చేయబోతున్నారో స్పష్టం చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : ఎన్‌సిఇఆర్‌టి కరిక్యులం తయారైన తరువాత దానికి అనుగుణంగా అన్ని రాష్ట్రాలు పాఠ్యపుస్తకాలను ప్రింట్ చేస్తున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్‌సిఇఆర్‌టి కరిక్యులంకు అనుగుణంగా ఇప్పుడు తయారు చేసిన పాఠ్య పుస్తకాలు ఉన్నాయా?

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి (గుంటూరు) : అధ్యక్షా, విద్యకు సంబంధించి ఏ విషయంలో అయినా ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సీల పిలవమని చెప్పారు.

(టీచర్ ఎం.ఎల్.సీ ల నుండి అంతరాయం)

నేను ఇక్కడ మాట్లాడుతున్నాను. I am on my legs. క్లారిఫికేషన్ ఏమిటంటే, మీరు ఇంతకు ముందు చెప్పిన దానిని బట్టి, విద్యా విషయంలో నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఉపాధ్యాయ ఎం.ఎల్.సీలనే పిలిచి నిర్ణయాలు తీసుకోవాలనేటటువంటి ధోరణి కనబడుతోంది. అటువంటి రూలు ఏమి లేదు కదా. ఒకవేళ అలా పిలిచేటట్లయితే ఇంట్రస్ట్ ఉన్న ముఖ్యమైన వాళ్లందరిని పిలవమని చెప్పండి. లేకపోతే విద్య అనేది వాళ్ల గుత్త సొత్తు లాగా తయారవుతుంది. విద్య అనగానే వాళ్ల కనుసన్నలలోనే ఉండాలనే ధోరణి కనపడుతోంది.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, క్షమించాలి. విద్య ఎవ్వరి గుత్త సొత్తు కాదు.

(ఉపాధ్యాయ ఎం.ఎల్.సీల నుండి అంతరాయం)

మిస్టర్ చైర్మన్ : బాలసుబ్రహ్మణ్యం గారు, మోహన్‌రెడ్డి గారూ అందరూ కూర్చోండి. అది ఏమి లేదు. నేను మాట్లాడుతాను కదా. టీచర్లకు అంత కోపం ఉండకూడదు. I will set right. దీనిలో అపోహలు ఏమీ వద్దు. అందరూ దయచేసి కూర్చోండి.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాద రావు : అధ్యక్షా, విద్య అనేది చాలా ప్రేయారిటీ కలిగిన అంశం. దాని మీద ఇంట్రస్ట్ ఉన్న వారందరి అభిప్రాయాలను స్వీకరిస్తాం.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఎవరికి ఇంట్రస్ట్ ఉంటే వాళ్లందరు వచ్చి ప్రభుత్వానికి వారి, వారి అభిప్రాయాలను చెప్పవచ్చు. తప్పకుండా పరిశీలిస్తాం. ఎవరికి అభిరుచి ఉంటే వారు తమ అభిప్రాయాలను షేర్ చేసుకోవచ్చు. పాఠ్యపుస్తకాల నాణ్యత గురించి సుధాకర రెడ్డి గారు అడిగిన దానికి, నాణ్యత మీద ఏ పేపర్ పబ్లిష్ చేయాలనే దానిమీద ప్రభుత్వంలో ఒక అసెస్‌మెంట్ ఉంటుంది. ఆ అసెస్‌మెంట్ ప్రకారమే పేపర్ డిసైడ్ చేయడం జరుగుతుంది. తరువాత, టెండర్ల విషయంలో కూడా సుధాకర రెడ్డి గారు అడిగిన దానికి, టెండర్లు ఇప్పటికే ఫైనలైజ్ అయ్యాయి. ప్రభుత్వానికి ఉన్న సమాచారం ప్రకారం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే వచ్చే జూన్ వరకు మనకు పాఠ్య పుస్తకాలు అందుతాయి. వచ్చే జూన్ వరకు పాఠ్యపుస్తకాలు అందిస్తామని ప్రభుత్వం తరపున అస్యూరెన్స్ ఇస్తున్నాను. నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్ 2005 ప్రకారం మన పాఠ్య పుస్తకాలు ప్రింట్ అవుతున్నాయా అని బాలసుబ్రహ్మణ్యం గారు అడిగిన దానికి, కొత్తగా ప్రింట్ అయ్యే పాఠ్య పుస్తకాలన్నీ ఆ ఫ్రేమ్ వర్క్, ఆ గైడ్‌లైన్స్ ప్రకారమే ప్రింట్ అవుతున్నాయని మీ ద్వారా తెలియచేస్తున్నాను. నేషనల్ ఫ్రేమ్ వర్క్ గైడ్ లైన్స్‌ను మన ఎస్‌సిఇఆర్‌టి తప్పకుండా ఫాలో అవుతుంది. తరువాత, ఎస్‌సిఇఆర్‌టిని బలోపేతం చే సే విషయంలో సుధాకరరెడ్డి గారు అడిగిన దానికి, తప్పకుండా ఇప్పటికే చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే పురోగతి కనిపిస్తోంది. ఎస్‌సిఇఆర్‌టి లో కో-ఆర్డినేటర్స్ ఉన్నారు కాని రచయితలు ఎవరూ లేరు. రానున్న రోజులలో ఎస్‌సిఇఆర్‌టి ని తప్పకుండా బలోపేతం చేస్తాం. రాష్ట్రంలో ఎస్‌సిఇఆర్‌టి ని ఒక మంచి సంస్థగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తామని ప్రభుత్వం తరపున హామీ ఇస్తున్నాను. ఎస్‌సిఇఆర్‌టి రి-హాబిలిటేషన్ సెంటర్‌గా మారడానికి ఎటువంటి పరిస్థితులలో అనుమతించబోమని, ఎవ్వరైనా క్వాలిఫికేషన్ లేని వారు కాని, క్వాలిటీ లేని టీచర్లు కాని ఉంటే అక్కడి నుండి పంపించి వేస్తామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఎస్‌సిఇఆర్‌టి స్కూల్ ఎడ్యుకేషన్ క్రింద ఉన్నదా లేక సెకండరీ ఎడ్యుకేషన్ క్రింద ఉన్నదా తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాధ రావు : అధ్యక్షా, ఎస్‌సిఇఆర్‌టి స్కూల్ ఎడ్యుకేషన్ క్రిందే ఉంది. ప్రాథమిక విద్యా శాఖా మంత్రి గారు ఈ రోజు లేకపోవడం వల్ల నేను సమాధానం చెప్పవలసి వచ్చింది.

## నక్సలైట్లతో శాంతి చర్చలు

ప్రశ్న నెం. 9 (3051)

శ్రీ పాలడగు వెంకటరావు (అసెంబ్లీ) :

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) శాంతి చర్చలు పునరుద్ధరించడానికి నక్సలైట్ల నుండి ఏదైనా ప్రతిపాదన వచ్చిందా;
ఆ) అయితే ఆ వివరాలేమిటి?

హోం శాఖా మాత్యులు (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి) :

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పాలడగు వెంకట్రావు : అధ్యక్షా, ఇంతకు ముందు ఒకసారి చర్చలు జరిగాయి. అనేక కారణాల వల్ల అవి మధ్యలో ఆగిపోయాయి. ఫెయిల్యూర్ అనే మాటను నేను అనలేను కాని ఆగిపోవడం మాత్రం జరిగింది. కాని, ఈ మధ్యనే ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు దేశంలో ముఖ్యంగా ఐదారు రాష్ట్రాలలో ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చర్చలకు మేము సిద్ధమనే మాటను చెప్పడం జరిగింది. దాని తరువాత గణపతి గారు ఇచ్చినట్లు ఆంధ్రజ్యోతిలో ఒక పెద్ద స్టేట్‌మెంట్ ప్రశ్నలు, ఆన్సర్ల రూపంలో రావడం జరిగింది. తరువాత హోం మినిస్టర్ చిదంబరం గారు కూడా ఏ రాష్ట్రమైనా ఆ రాష్ట్ర పరిధిలో చర్చలు చేసుకుంటే మాకు అభ్యంతరం లేదని చెప్పడం జరిగింది.

ఉ. 11.30

మొట్టమొదటగా మనం ప్రారంభించాము కాబట్టి మనమే తిరిగి చర్చలు లేదు అనే మాట లేకుండా ఒకవేళ వాళ్లు చర్చకు రావడానికి సిద్ధంగా ఉంటే మనం ఓపెన్‌గా ఉన్నామని చెప్పడానికి మనకేమన్నా అభ్యంతరం ఉన్నదా అని నేను తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. రెండవది – ఆనాడు చర్చల్లో పాల్గొన్న అమర్ అనే వ్యక్తి బయటే ఉన్నారు. రామకృష్ణ లోపల ఉన్నారు. నేనడిగేదేమంటే లా అండ్ ఆర్డర్ ప్రకారం మాత్రమే కాకుండా సోషల్ సిట్యుయేషన్‌ను, ఎకనామిక్ సిట్యుయేషన్‌ను తీసుకొని చర్చలకు సుముఖంగా ఉన్నామని చెబితే బాగుంటుంది. వాళ్లు చర్చలకు వస్తారా? రారా? అనేది వేరే విషయం. మనం ఓపెన్‌గా ఉన్నామా లేదా అనే విషయం సమాజానికి, నక్సలైట్లకు తెలియవలసిన అవసరం ఉంది.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం మొదలు పెట్టనటువంటి ప్రయత్నాన్ని డా. వై.యస్. రాజశేఖరరెడ్డి వచ్చిన తరువాత రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పాలనే ఉద్దేశంతో మావోయిస్టులను చర్చకు పిలవడమనేది మనందరకూ తెలిసిన విషయం. 22.07.2004 వరకు పీపుల్స్ వార్

మరియు దాని అనుబంధ సంస్థలపై నిషేధం ఉండేది. కానీ వై.యస్. రాజశేఖరరెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ సంస్థలపై ఉన్న నిషేధం ఎత్తివేసి 15.10.2004 నుండి 18.10.2004 వరకు చర్చలు జరిపిన విషయం రాష్ట్రంలో ఉన్న ప్రతిఒక్కరికీ తెలుసు. ఇందులో సిపిఐ మావోయిస్టు ప్రతినిధులు, సిపిఐ(ఎమ్ఎల్), జనశక్తి ప్రతినిధులు పాల్గొన్నారు. ఆరోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒకేఒక్క డిమాండ్ పెట్టడం జరిగింది. మావోయిస్టులు తమ ఆయుధాలను విడనాడవలసిందిగా ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని మావోయిస్టు ప్రతినిధులు అంగీకరించలేదు. ఆ రోజు వాళ్లే ఈ చర్చలనుండి వైదొలగడం జరిగింది. అప్పటినుండి ఈ రోజు వరకు ప్రభుత్వం ఒకే స్టాండ్ మీద నిలబడి ఉన్నది. ఎప్పుడైతే వారు ఆయుధాలు వదిలి పెట్టి వస్తారో అప్పుడే చర్చలకు సిద్ధమని ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. ఈ మధ్య ప్రధానమంత్రి మరియు కేంద్ర హోం మంత్రివర్యులు దేశ వ్యాప్తంగా ఇటువంటి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని చర్చలకు ఆహ్వానిస్తే కేంద్రప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని ఆరోజు చెప్పారు. కానీ మనం అప్పటికే మావోయిస్టులకు ఆప్షన్ ఇచ్చి ఉన్నాము. ఆయుధాలు వదిలిపెట్టి రమ్మని చెప్పిన నిబంధనతో వాళ్లే విభేదించి పక్కకు తొలగడం జరిగింది. కానీ తరువాత గౌరవ శాసనసభ్యులు శ్రీ నర్సిరెడ్డిగారిని హత్య చేయడంతో తిరిగి మనం మావోయిస్టులపై నిషేధం విధించడం జరిగింది. మావోయిస్టులు, ఇతర అనుబంధ సంస్థల నుండి చర్చలకు సిద్ధమని గానీ, చర్చించాలనే ప్రతిపాదన గానీ ఇంతవరకు ప్రభుత్వానికి రాలేదు. ఒకవేళ అటువంటి ప్రతిపాదన వస్తే ఈ రాష్ట్రప్రభుత్వం సిద్ధమని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం ఏర్పడిన తరువాత PWG Group ఉండేది. At that time they were invited for talks by the State Government. మావోయిస్టు పార్టీ గా పిలవలేదు. అలా కాకుండా మేము మావోయిస్టులను పిలిచాము వాళ్లు రాలేదంటే రాంగ్ ఇంప్రెషన్ ఇస్తుందని నా అభిప్రాయం.

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, క్లారిఫికేషన్‌లో చిన్న తేడా ఉంది. ప్రధానమంత్రి గారు అన్‌కండిషనల్‌గా మేము చర్చకు సిద్ధంగా ఉన్నాము అని చెప్పడం జరిగింది. పెద్ద పెద్ద వాళ్ల విషయంలో అంటే గణపతి మున్నగు వారి విషయంలో వారు మాట్లాడడం జరిగింది. మిగతా రాష్ట్రాల సంగతి వేరు. మన రాష్ట్రంలో కొంత స్లోడౌన్ అయింది కాబట్టి ఇప్పుడున్న పరిస్థితులలో తుపాకులు పక్కన పెట్టి చర్చకు వస్తామంటే చర్చలను ముందుకు తీసుకువెళ్లడానికి ప్రభుత్వం ఓపెన్‌గా ఉన్నదా అని అడుగుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, ప్రధానమంత్రి, కేంద్ర హోంశాఖా మంత్రి స్పష్టంగా ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని చెప్పడం జరిగింది. ఇంకోమాట కూడా వారు చెప్పడం జరిగింది. ఈ విషయమై రాష్ట్రప్రభుత్వాలే చొరవ తీసుకొని పిలుచుకుంటే మాకేమీ అభ్యంతరం లేదని స్పష్టంగా చెప్పడం జరిగింది. మన రాష్ట్రం నుండి కూడా చాలా స్పష్టమైన సంకేతాలు ఇప్పటికే ఉన్నాయి. చర్చలకు వస్తామని వాళ్లవైపునుండి ప్రతిపాదనలు వస్తే తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుందని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

## శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు లైనింగు పనులు

ప్రశ్న నెం. 10 (3217)

సర్వశ్రీ బూదకంటి వెంకటేశ్వర్లు (అసెంబ్లీ), అరికెల నర్సారెడ్డి (నిజామాబాద్), బాలసాని లక్ష్మీనారాయణ (అసెంబ్లీ) :

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) గత 5 ½ సంవత్సరాల కాలంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువ లైనింగు మరమ్మతులు, ఇతర సంబంధిత పనులను చేపట్టేందుకు మంజూరు చేసిన పనులు, విడుదల చేసిన మొత్తం వివరాలు ఏమిటి;

ఆ) అధికారులు పనులను అప్పగించడంలో మార్గదర్శక సూత్రాలను పాటించడం లేదన్న విషయం వాస్తవమేనా;

ఇ) పనులను అప్పగించడం, నిర్వహించడంలో భారీ స్థాయిలో దుర్వినియోగం జరిగిన విషయం కూడా వాస్తవమేనా?

ఈ )అయితే, ఈ విషయంలో ప్రమేయం ఉన్న వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు (శ్రీ పొన్నాల లక్ష్మయ్య) ః

అ) శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకోసం ఈ క్రింద తెలియచేసిన నిర్వహణా పనులను మంజూరు చేయడమయింది.

| సంవత్సరం | మంజూరు చేసినవి (రూ. లక్షలలో) | వ్యయం (రూ. లక్షలలో) |
|---|---|---|
| 2004-05 | ఏమీ లేదు. | ఏమీ లేదు. |
| 2005-06 | 180.00 | 115.60 |
| 2006-07 | 343.66 | 338.62 |
| 2007-08 | 1721.65 | 1337.34 |
| 2008-09 | 21673.27 | 8773.96 |
| 2009-10 | 4775.70 | 8101.95 (9/09 వరకు) |

ఆ మరియు ఇ) మార్గదర్శక సూత్రాల ఉల్లంఘనకు సంబంధించిన సంఘటనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. ప్రభుత్వం ప్రాథమిక శాఖీయ విచారణను నిర్వహించింది. తరువాత విచారణను నిఘా అమలు శాఖకు అప్పగించడమయింది. విచారణ జరుగుతున్నది.

ఈ) సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి శాఖచే ఏర్పాటు చేయబడిన తనిఖీ బృందాలచే తనిఖీ చేయబడిన 230 పనులకు సంబంధించి నియమాలు, కార్యవిధానాలకు విరుద్ధంగా పనులను విభజించి, అప్పగించడానికి సంబంధించి ఈ క్రింది ఉద్యోగులను బాధ్యులుగా ప్రాథమికంగా కనుగొనడం జరిగింది ః

1. శ్రీ జి. ప్రభాకరరెడ్డి, ఎస్ఇ (రిటైర్డ్)
2. శ్రీ ఎస్. మురళీధర్, ఎస్ఇ (జివిసి. 4)
3. శ్రీ బి. సత్యనారాయణ, ఎస్ ఇ (సిసిహెచ్)
4. శ్రీ జి. శ్రీనివాస్, ఎ/సి ఇఇ (డివిజన్ 1, జివిసి -1)
5. శ్రీ జి. సుశీల్ కుమార్, ఎ/సి ఇఇ (డివిజన్ -2, జివిసి, 1)
6. శ్రీ ఎల్. అనంత్‌రెడ్డి, ఇఇ (డివిజన్ -5, జివిసి -1)
7. శ్రీ సిరాజ్ అహ్మద్, ఇఇ (డివిజన్ 4 జివిసి 4)
8. శ్రీ శ్రావణ్‌కుమార్, ఇఇ (ఇఇ, ఎఫ్ఎఫ్‌సి)
9. శ్రీ మురళీధరరావు, ఇఇ (రిటైర్డ్/సిసిహెచ్)
10 శ్రీ బి.డి.వి కుమార్, ఎస్ఇ /ఎస్ఆర్ఎస్‌పి, ప్రస్తుతం సిటిఇ)

శ్రీ దాడి వీరభద్రరావు : క్వశ్చన్ అవర్ పూర్తయ్యేముందు ఛైర్మన్‌గారికి ఒక విజ్ఞప్తి. చాలా కాలం తరువాత హౌస్ తిరిగి ప్రారంభమయిన తరువాత గౌరవ సభ్యులు శ్రీ కె. రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడిన సందర్భంగా ఈ హౌస్ గర్విస్తూ, వారికి అభినందనలు తెలపడానికి కొంత సమయాన్ని కేటాయించవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ముఖ్యమంత్రి గారిని కూడా ఇక్కడ ప్రెజెంట్ కావలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : మా అందరి కోరిక ఇది. దీనిని మన్నించవలసిందిగా కోరుతున్నాము.

MR. CHAIRMAN: While taking into consideration of the feelings expressed by the Hon'ble Members from various corners of the House, I will allow a discussion to enable the Members to participate in it so as to greet Dr. K. Rosaiah garu on the occasion of becoming Chief Minister.

Now all the papers are deemed to have been laid on the Table of the House.

<u>సభా సమక్షంలో ఉంచిన పత్రాలు</u>

1. A copy of the Andhra Pradesh Excise (Amendment) Ordinance, 2009 (A.P. Ordinance No.5 of 2009), as required under Clause 2 (a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Greater Hyderabad Municipal Corporations (Amendment) Ordinance, 2009 (A.P. Ordinance No.4 of 2009) as required under Clause 2 (a) of Article 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh Sports Authorities (Amendment) Ordinance, 2009 (A.P. Ordinance No. 6 of 2009), as required under Clause 2 (a) of Article 213 of the Constitution of India.

4. A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 07th December, 2009.

MR. CHAIRMAN: Now tea break for ten minutes.

(The House then adjourned at 11.40 a.m. for tea break for ten minutes)

మ. 12.00

(After Tea Break the House reassembled at 12:07 P.M)

(Hon'ble Chairman in the Chair)

అర్జీల సమర్పణ

MR. CHAIRMAN: Now, presentation of petitions.

శ్రీ బి. రాజేశ్వర రావు (నామినేటెడ్) :- అధ్యక్షా, నిజామాబాద్ మున్సిపాలిటీలో లేబర్లకు సంబంధించిన శాలరీస్ విషయంలో రిజిస్ట్రేషన్ చేయడం లేదు. ప్రైవేట్ వాళ్ళకు ఇస్తున్నారు కాపున, ఎవరికైతే రిజిస్టర్డ్ ఆర్గనైజేషన్ ఉందో లేబర్ సొసైటీ వాళ్ళ గురించి ఆలోచించవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

(సదరు పిటీషన్‌ను సమర్పించారు.)

శ్రీ వి. భూపాల్ రెడ్డి (మెదక్) :- అధ్యక్షా, రామచంద్రాపురం మండలంలో 1974వ సంవత్సరంలో APIIC కోసం అక్వైర్ చేసిన లాండ్స్ అన్నీ ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు అమ్మచూపుతున్నారు కనుక అప్పుడు రైతుల దగ్గర తీసుకున్న భూములను తిరిగి వారికే ఇవ్వాలని, మార్కెట్ రేటును మేము కడతామని, లేదంటే ప్రతి ఒక ఎకరాకు రైతుకు 500 గజాలు ఇంటి స్థలమైనా ఇవ్వాలని కోరుతున్నారు. అది మీ ద్వారా నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

(సదరు పిటీషన్‌ను సమర్పించారు.)

శ్రీ బి. మోహన్ రెడ్డి :- అధ్యక్షా, మండలాలలో పనిచేస్తున్న క్లర్క్ కం కంప్యూటర్ ఉద్యోగులకు జీ.ఓ. ప్రకారం జీతాలు రావడం లేదు. కాబట్టి మీ ద్వారా పిటీషన్‌ను సమర్పిస్తున్నాను. వారికి న్యాయం చేయమని కోరుతున్నాను.

(సదరు పిటీషన్‌ను సమర్పించారు.)

సభా కార్యక్రమము

విధాన పరిషత్ సమావేశాల ప్రత్యక్ష ప్రసారం గురించి

అధ్యక్షా, ముఖ్యంగా శాసన మండలి ఏర్పడిన తరువాత లైవ్ కావాలి, వార్తలు రావడం లేదు, అసలు శాసన మండలి ఉన్నట్లు అన్పించడం లేదు. ఒక వేళ వార్తలు వచ్చినా ఎక్కడో మారుమూల వస్తున్నది. దీనిగురించి 2,3 సంవత్సరాలుగా మీ దృష్టికి తీసుకువస్తున్నాము. ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు రావడం జరిగింది. వారు లైవ్‌కు అంగీకరించారు. ఛైర్మన్‌గా మీరు సహకరించారు. శాసన మండలి ఎన్నో మంచి విషయాలను రసవత్తరంగా చర్చించి, ఏ నిర్ణయాలు తీసుకున్నా, పత్రికలలో చాలా తక్కువగా రావడం, కౌన్సిల్‌ను చిన్న చూపు చూడడం జరిగేది.

MR. CHAIRMAN: I am appealing to the Print Media to cover Legislative Council proceedings also. శాసన మండలిలో డిస్కషన్స్ బాగానే జరుగుతున్నాయని చెబుతున్నారు. పత్రికలలో ప్రింట్ అయ్యేసరికి తక్కువ వస్తుందని అంటున్నారు. అది ఏవిధంగా మిస్ అవుతోందో తెలియడం లేదు.

శ్రీ బి. మోహన్ రెడ్డి :- అధ్యక్షా, నిన్న పత్రికలో పతాక శీర్షికలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అన్నారు. అంటే శాసన మండలి ఏమైంది? ఉభయ సభలు అనవచ్చు కదా.

మ. 12.10

సంతాప తీర్మానంలో ఒక్కొక్కరి ఫోటో పెట్టి వాళ్ళేదో పొడిచేసినట్లుగా వేస్తే, మేము కనిపించకుండా ఉండడం ఇదేమిటి సార్? వారి పేపర్ కావచ్చు, వారి ఇష్టం కావచ్చు . ప్రజాస్వామ్యంలో కొన్ని విలువలు ఉంటాయి. లైవ్ ఉంటే అలాంటివి మనవద్ద రావడానికి అవకాశం ఉంటుందని రోశయ్యగారిని నేను పెడితే ఇబ్బంది పెట్టి ఉండవచ్చుగానీ వారు నాబాధను అర్థం చేసుకుని చేశారు, నాగేశ్వర రావుగారు సూచించారు, దాడి వీరభద్ర రావుగారు కూడా లైవ్ కావాలని సూచించారు. వారు వెంటనే చెప్పారు. రేపటి నుండి లైవ్ ఉంటుందని, ఆ విధంగా ఏర్పాటుచేసి నాగేశ్వర రావుగారు చెప్పిన పద్ధతిలో నిరంతరంగా వార్తలలో వచ్చే అవకాశం కల్పించాలి. ఆ విధంగా చేయడం వలన ఈ సెషన్స్‌కు న్యాయం జరగడానికి అవకాశం ఉంటుంది కాబట్టి పెద్దలు ముఖ్యమంత్రి రోశయ్యగారిని హృదయపూర్వకంగా శాసన మండలి పక్షాన నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను .

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, లైవ్ ఎప్పుడూ కావాలని అడుగుతున్నారు . నిన్న బిఏసికి ముందే ఒకమాట అనుకున్నాము . తమరు వెంటనే ఆదేశాలు ఇవ్వడం జరిగింది . అక్కడ 294 మంది సభ్యులకు రెండు కెమెరాలు ఉన్నాయి . ఇక్కడ వున్న 90 మందికి ఒకటికంటే తక్కువ కెమెరాలు ఉండడానికి వీలులేదు కాబట్టి దానిని ఔట్‌పుట్‌గా ఇస్తారు . దయచేసి మోహన్‌రెడ్డిగారిని కోరేది ఒకటే . అక్కడి వారు ఏదో పొడిచేశారనే పదం వద్దు . రెండు సభలలో దేని ప్రాధాన్యత దానికి ఉంటుంది .

శ్రీ బి . మోహన్ రెడ్డి : అధ్యక్షా, రెండు సభలు రెండు కంళ్ల వంటివి . రెండు కంళ్లు సరిగా పనిచేయాలి కాని ఒక కన్ను గుడ్డి కన్నయితే ఇబ్బందిగా ఉంటుంది .

శ్రీ కె. రోశయ్య : దయచేసి ఈ సభలో దిగువసభను చులకనగా మాట్లాడారనే భావన రావడం గౌరవప్రదం కాదు. ఔట్‌పుట్ ఇస్తాము. తప్ప ఏ ఛానల్‌లో దీనిని ఉపయోగించుకుని ప్రసారం చేస్తారనేది వారి చేతులలో ఉంది . దాని గురించి డిస్కషన్ అవసరం లేదు. ఆదేశాలు ఇవ్వడం జరిగింది. The Legislature Secretariat will take necessary steps.

మిస్టర్ ఛైర్మన్ : లైవ్ కావాలని అనుకున్నాము కానీ ఎందుకు ఆలస్యం అయిందంటే, నా వరకు అడగడం జరిగింది . నేను ఒక విషయం చెప్పాను . లైవ్ పెట్టినపుడు, ప్రత్యేకించి, పెద్దల సభ అని పేరు ఏదైతే ఉందో దానిని నిలబెట్టుకుంటూ, చర్చల భావాలు హుందాతనంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఇన్ని రోజులు ఆలోచించాము . లైవ్ వచ్చింది , నేను కనిపించాలనీ ఉద్దేశ్యంతో కాకుండా కొంత మనం ఆలోచించి పేరు నిలబెట్టుకోవాలని, డిగ్నిటీగా హౌస్‌కు సంబంధించి పెద్దతరహాలో,

1950 నుండి ఉన్న ఈ సభ గౌరవం నిలబెట్టుకోవాలని మళ్లీ ఒకసారి చెబుతున్నాను. మీరంతా, ప్రత్యేకంగా మోహన్‌రెడ్డిగారు కోపరేట్ చేస్తే వచ్చింది . ప్రింట్ మీడియాలో కౌన్సిల్ చర్చలు రావడంలేదని నేను కూడా డెప్యూటీ డైరెక్టర్, సుధాకర్‌గారిని అడిగితే, డైలీ కవరేజ్ అవుతుందని వారు చెప్పారు . అయితే, కౌన్సిల్ కవరేజ్ ఎందుకు చేయడంలేదని అంటే, మీదగ్గర నుండి మాకేమీ రావడంలేదని అన్నారు. వాళ్ల రిప్రజెంటేటివ్ ను కూడా పంపలేదు . అసెంబ్లీకి పంపుతున్నారు . ఇవన్నీ ఆ విధంగా ఉన్నాకూడా అన్నీ సర్దుకుని రెండు సంవత్సరాలు లైవ్ లేకున్నా చేసుకున్నాము . లైవ్ వచ్చింది కాబట్టి ఇంకా బాగా చేసుకోవాలి. ఇంకా శ్రద్ధగా చేసుకోవాలి. ప్రతి సబ్జక్టు చాలా హుందాగా చర్చించాలి . బయట ఏదైనా డిస్కస్ చేయాలనుకుంటే నా ఛాంబరుకు రావచ్చు, సిఎంగారి ఛాంబరుకు వెళ్లవచ్చు . అక్కడ కొంత నిదానంగా చర్చించడానికి అవకాశం ఉంటుంది, పెద్దల గౌరవం నిలబడుతుంది . లేక లేక పునరుద్దరించుకున్నాము . మనం మిగతా రాష్ట్రాలకు మార్గదర్శకమైతే ఆ రాష్ట్రాలలో కూడా కౌన్సిల్ పునరుద్ధరింపబడడానికి అవకాశం ఉంటుంది . ఢిల్లీ పెద్దలు కూడా అదే చెప్పారు . అందువలన సంప్రదాయంగా, హుందాగా వ్యవహరించాలని సభ్యులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, క్వశ్చనవర్‌లో ఒక క్వశ్చన్ బైపాస్ అయింది .

MR.CHAIRMAN: I told Mr.Veerabhadra Rao, I will take that bypassed Question day after tomorrow.

## అభినందన తీర్మానం

## గౌరవ ముఖ్యమంత్రి (శ్రీ కె. రోశయ్య) గారికి

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, సభాపరంగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు కొత్తగా ముఖ్యమంత్రిగా ఎన్నిక కాబడిన రోశయ్యగారికి అభినందనలు తెలియపరచడానికి కొంత సమయం కేటాయించవలసిందిగా తమరిని కోరగా మన్నించినందుకు ముందుగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది కౌన్సిల్ సభ్యులందరికీ గర్వకారణమైన విషయం. కౌన్సిల్ సభ్యులు ముఖ్యమంత్రి కావడం అనేది మా సభ్యులందరికి గర్వకారణంగా ఉంది. ఇది అరుదైన సంఘటనగా భావిస్తున్నాను. ముఖ్యంగా పెద్దలు రోశయ్యగారు గతంలో కౌన్సిల్‌లో ప్రతిపక్ష నాయకుడుగా పనిచేయడం, మళ్లి కౌన్సిల్ పునరుద్ధరించబడిన తరువాత మరొకసారి కౌన్సిల్ సభ్యులుగా రావడం, ఆ తరువాత ముఖ్యమంత్రి కావడం అనేది అరుదైన సంఘటన. ఈ సందర్భంగా రోశయ్యగారిని ఈ సభ అభినందిస్తూ, వారు తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించడానికి వీలుగా తగిన శక్తి ఇవ్వాల్సిందిగా భగవంతుని ప్రార్థిస్తున్నాను. రోశయ్యగారు చాలా సీనియర్ పార్లమెంటేరియన్. వారు ఎంఎల్‌సిగా సుమారు నాలుగుసార్లు, ఎంఎల్‌ఏగా రెండుసార్లు, ఎంపిగా ఒక పర్యాయం పనిచేయడం జరిగింది. లీడరాఫ్ అపోజిషన్‌గా 1978లో శాసనమండలిలో ఈ సీట్లో కూర్చుని పనిచేశారు. తరువాత పిసిసి అధ్యక్షులుగా, 95 నుండి 97 సంవత్సరం వరకు రెండు సంవత్సరాలు పార్టీకి వారి సేవలు అందించారు . అదీ కాక, అనేకమంది ముఖ్యమంత్రుల దగ్గర ఆర్థికశాఖ మంత్రిగానే కాకుండా సుమారు 15, 16 పోర్ట్‌ఫోలియోస్ నిర్వహించడం జరిగింది . వారు మంత్రిగా ఉన్నపుడు అనేక విషయాలపై వారి దగ్గరకు వెళ్లడం జరిగింది . వారు మెరిట్ ప్రకారం సబ్జక్టు ప్రాధాన్యత వారీగా నిర్ణయాలు తీసుకునే అలవాటు ఉంది . వారు ఏ పార్టీ అని చూడకుండా

అందులో విషయం ఏమిటి, అందులో మెరిట్ ఉందా లేదా అని డిసైడ్ చేసి నిర్ణయాలు చేసే అలవాటు, సంప్రదాయం రోశయ్యగారిలో గమనించడం జరిగింది . అందరితో గౌరవించబడే వ్యక్తిగా ఆయన మన్ననలు పొందినవ్యక్తి . శాసనమండలి నుండి ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడిన వారు ఆనాడు భవనం వెంకట్రామ్‌గారు, వారు పనిచేస్తున్న సమయంలో డెప్యూటీ చీఫ్ మినిస్టరుగా మన శాసన మండలి నుండి జగన్నాథ రావుగారు ఉండడం జరిగింది . ఇది మరింత అరుదైన సంఘటన . ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి శాసనమండలి నుండి వచ్చే పరిస్థితులు ఆనాడు ఉండేవి . ఈరోజు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న మాయావతి శాసనమండలి సభ్యురాలే . పెద్దల సభకు గౌరవాన్ని ఈ రోజు ఆపాదించే రోజులు వచ్చాయి . డాక్టర్ మన్మోహన్ సింగ్ రాజ్యసభ సభ్యులు . వీరు అప్పర్ హౌస్ నుండి వచ్చి, దేశంలో ఉత్తమమైన ప్రధానమంత్రిగా మన్ననలు పొందుతున్న సమయం ఇది .

మ.12.20

ఇటువంటి సమయంలో రోశయ్య గారు శాసన మండలి నుంచి వచ్చి ఒక ఆదర్శప్రాయమైన ముఖ్యమంత్రిగా వుంటారని మేము ఆశిస్తున్నాము. తప్పనిసరిగా అది జరుగుతుందని మేము అనుకుంటున్నాము. క్రిందటి పర్యాయమే చెప్పడం జరిగింది. సుమారుగా 15 బడ్జెట్‌లను ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య గారికే దక్కింది. భారత దేశ చరిత్రలో ఇంకెవరికీ కూడా అటువంటి చరిత్ర లేదు. నేను ఆ రోజు కూడా చెప్పడం జరిగింది. ఈ సంఘటనను గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు చేయించవలసిన అవసరం వుంది.

అదే కాకుండా 7 సంవత్సరాలు వరుసగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత కూడా ఆయనకే దక్కింది. భారత దేశ చరిత్రలో ఆర్థిక శాఖామంత్రులుగా పని చేసిన వారిని చాలా మందిని చూసాము. కాని వారు ఇంత కాన్‌సెక్యూటివ్‌గా చేసిన సంఘటనలు కాని, ఇన్ని బడ్జెట్‌లు పెట్టిన సంఘటనలు కాని లేవు. అదే విధంగా వారు ఆంధ్ర యూనివర్సిటీ నుంచి డాక్టరేటు బిరుదును పొందడం కూడా జరిగింది. గతంలో నేరుగా అధికారంలోకి వచ్చే పరిస్థితి కాకుండా యాంటీ కాంగ్రెస్ ఫోర్సుగా ఆచార్య ఎన్.జి. రంగా గారి శిష్యరికంలో, గౌతు లచ్చన్న గారితో కలిసి స్వతంత్ర పార్టీలో ప్రముఖమైన పాత్ర పోషించారు.

ఒకసారి వారు మా నియోజకవర్గానికి రావడం జరిగింది. నారు రైతు బాంధవుడు. ఏమైనా ప్రాబ్లమ్ వస్తే మన రోశయ్య గారికి చెబుతాము అంటారు. ఇక్కడ ' మన ' అంటే రైతులందరికీ రోశయ్య గారు అంత దగ్గర వారు. అర్బనైజేషన్ జరిగినపుడు, ఒకసారి మా నియోజకవర్గంలో లాండ్ అక్విజిషన్‌లో రైతుల భూములు పోయే పరిస్థితి వస్తే, సరిగ్గా అదే సమయంలో రోశయ్య గారు ఎన్నికల సందర్భంలో మా నియోజక వర్గానికి వచ్చారు. ఆయనకు ఆ సంఘటన బహుశ గుర్తుండి వుండకపోవచ్చు. అప్పుడు నేను ఇంకా లెక్చరర్‌గా పనిచేస్తున్నాను. నేను వారిని రోశయ్య గారి దగ్గరకు తీసుకువెళ్లాను. సర్, వీరు సమస్యలలో వున్నారు, వారి భూములను కోల్పోయే పరిస్థితి వుంది, అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ వారితో మాట్లాడి వీరి భూములకు తగిన రక్షణ కల్పించాలని కోరడం జరిగింది.

రోశయ్య గారు అప్పుడు స్పాట్‌లో స్పందించారు. నేను ఎన్నికల కోసమని హామీ ఇవ్వడం లేదు, మీ భూములు మీకు అప్పగిస్తామని చెప్పారు. ఈనాటికీ వారు ఆ భూములను దున్నుకుంటున్నారు. అర్బనైజేషన్ అయినప్పటికీ కూడా వారి భూములను వారు దున్నుకుంటున్నారు.

ఈనాడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చూసినట్లయితే అవి అంత సుముఖంగా లేవు. దేశ ఆర్థిక పరిస్థితులు కూడా అట్లాసే వున్నాయి. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం ఆషామాషీ కాదు. అందులోనూ వారు ఆర్థిక శాఖా మంత్రిగా వున్నారు కాబట్టి ప్రజలను నొప్పించకుండా, మెప్పించలేకపోయినప్పటికీ కూడా రాష్ట్రాన్ని పరిపాలించవలసిన బాధ్యత వారి మీద వుంది. వారి మీద మాకు ఆ విశ్వాశం వుంది.

అదృష్ట దేవత, దురదృష్ట దేవత మనిద్దరిలో ఎవరు అందంగా వుంటామని అనుకున్నారు. నేను అందంగా వుంటానంటే నేను అందంగా వుంటానని ఇద్దరూ అనుకున్నారు. అయితే ఆ విషయంలో ఎవరో ఒకరు జడ్జిమెంట్ ఇవ్వాలని భావించి రోశయ్య గారి దగ్గరకు వెళ్లారు. అదృష్ట దేవత ముందుగా వచ్చి రోశయ్య గారూ నేను ఎంత అందంగా వున్నానో మీరే చెప్పండి, ఈమె నాకు పోటీ తగులుతోంది, అందుకని మీరే నిర్ణయించండని అంది. దురదృష్టదేవత కూడా వచ్చి అట్లానే అంది. రోశయ్య గారు అప్పుడు ' అమ్మా, మీ అందాలను చూసే అలవాటు నాకు లేదు, జడ్జిమెంటు బాధ్యత నా మీద పెట్టారు కాబట్టి ఇష్టం వున్నా లేకపోయినా బాధ్యతలను నిర్వర్తించాలి కాబట్టి చూస్తాను, ఒకసారి మీరు అట్లా బయటకు వెళ్లండని అన్నారు.

ముందు ఒకరు బయటకు వెళ్లండని అన్నారు. తరువాత ఇంకొకరు వెళ్లండని అన్నారు. వారిద్దరూ బయటకు వెళ్లారు. మళ్లీ ఇద్దరూ కలసి లోపలకు రండని అన్నారు. తరువాత ఇద్దరూ కలసి బయటకు వెళ్లండని అన్నారు. అంటే తొందరపడిపోయి నువ్వు బాగున్నావంటే నువ్వు బాగున్నావని అనరు. నిదానంగా సరియైన నిర్ణయం తీసుకుంటారు. అదృష్ట దేవతను నువ్వు బాగున్నావని అంటే దురదృష్ట దేవత వదలదు.

(సభలో నవ్వులు)

దురదృష్ట దేవతను నువ్వు బాగున్నావంటే మరొక ప్రాబ్లమ్. అదృష్ట దేవతను అన్నారట, నువ్వు లోపలకు వచ్చేటపుడు చాలా బాగున్నావు, రంభ, ఊర్వశి ఎవరూ పనికి రారని అన్నారట. అయితే నేను లోపలకు వస్తానని అందట. దురదృష్ట దేవతను నువ్వు బయటకు వెళ్లేటపుడు నీ అంత అందంగా ఎవరూ వుండ రు, అంత బాగున్నావని అన్నారట. అప్పుడు అదృష్ట దేవత లోపలకు వచ్చి రోశయ్య గారి దగ్గర వుండిపోయింది. దురదృష్ట దేవత బయటకు వెళ్లిపోయింది.

(సభలో చప్పట్లు)

కాబట్టి సమయస్ఫూర్తితో పరిపాలన చేసే సమర్థులు రోశయ్య గారు. వారిని అభిమానించే వారి చేత అభిమానించబడే నేర్పు, ఓర్పు, సహనం, శక్తి వారిలో వున్నాయి. అటువంటి వారు కౌన్సిల్ నుంచి సభ్యులు కావడం మనకు చాలా గర్వకారణం. కౌన్సిల్‌కు ఒక ప్రతిష్ఠాత్మకమైన ముఖ్యమంత్రిగా వారు ఖ్యాతి గడించాలని, ఈ కౌన్సిల్ గర్వపడేలా వారి పరిపాలన ప్రజలకు ఉపయోగకరంగా వుండాలని, వారు ప్రజల శ్రేయోభిలాషిగా

వుండాలని కోరుకుంటూ శాసన మండలి తరపున ఏకగ్రీవంగా వారిని అభినందిస్తూ ఒక తీర్మానం చేయవలసిందిగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(తిరిగి చప్పట్లు)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, రోశయ్య గారిని ఇట్లా అభినందించాల్సి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదు. రాజశేఖర రెడ్డి గారు మనకు ముఖ్యమంత్రిగా వున్నపుడు కొన్నాళ్ల పాటు మన హౌజ్‌కు లీడర్ లేరు, సర్, మనకొక లీడర్ వుండాలని అడిగాను కూడా. కొన్ని రోజులు గడచిన తరువాత మీకు లీడర్‌ను ఇవాల్టి నుంచి ఇచ్చామని అన్నారు. మీ లీడర్ ఆర్థిక మంత్రి గారు, మీ ఇష్టం, హాస్టల్ కట్టుకున్నా ఏమి చేసినా, మీ లీడర్ దగ్గరే డబ్బులు వున్నాయి, అన్ని అధికారాలు వున్నాయని అన్నారు. కాని రోశయ్య గారు, ఆ నాడు, ఇప్పుడూ కూడా ఆర్థిక వ్యవహారాలలో ఆచి, తూచి అడుగులేస్తారు. ఇప్పుడు మరింత జాగ్రత్తగా వుంటున్నారని నా అభిప్రాయం .

ఎప్పుడో చాలా కాలం నుంచి వారే ఆర్థిక శాఖా మంత్రిగా వుంటున్నారు. ఈ మధ్య కాలంలో వేరే ఆర్థిక మంత్రులు రావడం, వారి ఇష్టం వచ్చినట్లుగా చేయడం, వారి అభిప్రాయాల ప్రకారం చేయడం జరిగింది. అటు తరువాత ఆర్థిక శాఖా మంత్రిగా రోశయ్య గారు వచ్చిన తరువాత అదుపు తప్పిన ఆర్థిక వ్యవస్థను అదుపాజ్ఞలలో పెట్టడానికి వారు చేసే ప్రయత్నాలలో ఇప్పుడు కొన్ని ప్రత్యేకమైన బాధ్యతలు వారి మీద పడ్డాయి.

మ. 12.30

వారిని మార్చి నెలలో డైరెక్ట్ ఎలక్షన్స్‌కి వయస్సురీత్యా వెళ్లవద్దనీ, బయట ఉన్న వాతావరణం దృష్ట్యా కౌన్సిల్‌కి మెంబర్‌గా ఉండాలని చెప్పడం జరిగింది. అప్పుడు పి.వి. నరసింహారావుగారికి జరిగినట్లుగా ఇప్పుడు రోశయ్యగారికి జరిగింది. రోశయ్యగారు రిటైర్‌మెంట్‌కి ఆలోచన చేస్తున్నారు. నాకు వారితో ఉన్న పరిచయం మేరకు చెప్పగలిగాను. కానీ రాజశేఖరరెడ్డిగారి కోర్కె వల్ల ఆయన మళ్లీ కౌన్సిల్ మెంబర్‌గా బాధ్యతలు స్వీకరించారు. మన సభకి వచ్చి మన నాయకులుగా, ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈమధ్యనే ఆంధ్ర దేశానికి నష్టం జరిగిన ఈ పరిణామక్రమంలో మన మిత్రులు చెప్పినట్లు, ఇప్పుడున్న పరిస్థితిలో రోశయ్యగారు కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాల మేరకు ఈ రాష్ట్రాన్ని సక్రమంగా నడపడానికి బాధ్యత వహించారు. కాంగ్రెస్‌పార్టీకి, రాష్ట్రానికి, ప్రతిపక్షానికి, స్వపక్షానికి, అందరికి దిక్కుగా ఉన్నారు కాబట్టి వారికి ఆ బాధ్యతను హైకమాండ్ అప్పచెప్పడం జరిగింది. అప్పుడు పి.వి. నరసింహారావు 1991లో కంటెస్ట్ చేయకుండా ఆగిపోయారు. రాజీవ్‌గాంధి బాంబ్‌బ్లాస్ట్‌లో ప్రాణాలు అర్పించారు. అప్పుడు పి.వి.నరసింహారావుగారి మీద అదనపు బాధ్యతలు పడ్డాయి అన్ని సరిచేసుకొని ఇంటి దగ్గర కూర్చొని పోటీ చేయని పరిస్థితిలో ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టవలసిన కర్తవ్యం కాంగ్రెస్ హైకమాండ్ అప్పచెప్పడం జరిగింది. ఇప్పుడు 200 టన్నుల బంగారాన్ని రిజర్వ్‌బ్యాంక్ కొని నిల్వపెట్టారు. డాలర్ రేటు బాగా ఉందని ఆశపడి ఉంటారు. బంగారం రేటు ఎప్పటికయినా పెరుగుతుందనే అభిప్రాయం కావచ్చు. కారణాలు ఏమి ఉన్నా ఆ రోజు బంగారం కుదువ పెట్టిన బ్యాక్‌గ్రౌండ్ అందరికి తెలిసినదే. అప్పుడు వేరే ప్రభుత్వం అధికారంలో ఉండేది. 1991 వచ్చేసరికి ఫారెన్ రిజర్వ్స్ లేవు. బంగారాన్ని తాకట్టు పెట్టి డాలర్స్ తెచ్చుకొని దేశ ఆర్థిక పరిస్థితిని సరిచేయడానికి ప్రయత్నం చేయవలసిన రోజు ఏర్పడింది. ఇప్పుడు యుపిఏలో యుపిఏ1, యుపిఏ2, నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ పార్టీలలాగా ఎన్నో ఉన్నాయి, అప్పుడు అలా లేవు. 20 సంవత్సరాల నుండి అన్నీ

చూసాము. ఆరోజు మూడు ఓట్లు తక్కువ ఉంటే దాని మీద పెద్ద దుమారం లేచింది తొణక్కుండా, బెణక్కుండా దేశాన్ని పరిపాలించి ఆర్థిక పరిపుష్టిని సంపాదించి సంస్కరణలు ప్రవేశపెట్టి కొన్ని ఒప్పుకోకపోయినా పార్టీల రీత్యా సిద్ధాంత రీత్యా వ్యవహరించినా ఆ రోజు ధైర్యంగా దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడానికి అనేక విమర్శలకు గురయి, వారు ఆ బాధ్యతలు నిర్వర్తించారు. మళ్లీ ఆర్డర్‌లో పడింది.

ఈ రోజు ప్రధానమంత్రి మన్‌మోహన్‌సింగ్‌గారి గురించి చెబుతున్నాము. ఆ రోజు ఐక్యరాజ్యసమితి లో పని చేస్తూ ఉంటే వారికి ఆర్థిక శాఖామాత్యులుగా బాధ్యతలు ఇచ్చారు. ఇప్పుడు రోశయ్యగారి భుజస్కంధాల మీద ఇటువంటి బాధ్యతే పడింది. రాజశేఖరరెడ్డిగారు ప్రత్యేక పరిస్థితిలో దుర్మరణ పాలవడం స్వపక్షానికి, బయట పక్షానికి, అన్ని పక్షాలకు బాధాకరంగా ఉంది. నిన్నటి రోజున తీర్మానం చేశాము. రాజకీయాలకు అతీతంగా అందరూ చర్చలో పాల్గొన్నారు. అందరూ బాధపడ్డారు. ఈ ముఖ్యమంత్రి బరువు బాధ్యతలను రోశయ్యగారు ఆ బ్యాక్‌గ్రౌండ్ నుండి తీసుకున్నారు. ప్రశాంత వాతావరణంలో ఉండాలనే సమయంలో ఈ బరువు బాధ్యతలు వారి మీద పడ్డాయనే నేను భావిస్తున్నాను. ఈ పరిస్థితుల్లో వారు ఓపికగా అందరినీ కలుపుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం తోడ్పడాలి. ఈ సమస్యల పరిష్కారం కోసం తోడ్పడాలి. ఉన్న పరిస్థితులను, కాంగ్రెస్ పార్టీని చక్కబెట్టుకోవాలి. నాయకత్వం వహించాలి. భవిష్యత్తులో మంచి ప్రణాళికలు తీసుకురావడానికి కావలసిన చర్యలు చేపట్టాలి.

నిన్న కూడా మేము ఏదో అడిగాము. రాజశేఖరరెడ్డిగారి పేరు మీద హాస్టల్ బ్లాక్ కట్టాలని అంటే, డబ్బులు ఎన్ని ఉన్నాయో పరిశీలించి అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ద్వారా ఏదో పద్దు క్రింద ఇవ్వాలన్నారు. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. గతంలో రాజశేఖరరెడ్డిగారు బయటకు వెళితే, రూ.10 కోట్లు రూ.20 కోట్లు ఎక్కడ అవసరమో అక్కడ ఆ పని నిమిత్తం ప్రామిస్ చేసి వచ్చేవారు. వీరు అలా చేయరు. ఇప్పుడు బాధ్యత అంతా వారి మీద ఉంది. శేష జీవితం అంతా అధిష్టాన వర్గం అనుమతిస్తే అంత కాలం బాగా పరిపాలించి రాష్ట్ర పురోభివృద్ధి కోసం మంచి పేరు తీసుకురావాలని కోరుతున్నాను. భవనం వెంకటరామిరెడ్డిగారి సమయంలో పరిస్థితులు వేరుగా ఉండేవి. ఇప్పుడు పరిస్థితులు వేరుగా ఉన్నాయి. నాటి పరిస్థితి, నేటి పరిస్థితి వేరు. దీనిని చక్కబెట్టి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని కోరుతున్నాను.

రెండవ విషయం, 30 సంవత్సరాల నుండి నాకు వారితో బాగా అవినాభావ సంబంధాలు ఉన్నాయి. వారు ఏ పక్షంలో ఉన్నా, ఇతరులను అగౌరవ పరచకుండా తన బాధ్యతను నిర్వర్తించడంలో పేరు ప్రతిష్టలు సంపాదించారు. అన్నిపార్టీలలో ఆయన స్నేహితులున్నారు. అన్ని వయస్సులవారు స్నేహితులున్నారు. కారణాలు ఏమయినా, రాజశేఖరరెడ్డిగారి లోటు వల్ల ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడం కష్టంతో కూడుకున్నది. పనులకు సంబంధించి వారు వెళ్లినంత స్పీడ్‌గా వీరు వెళ్లలేరు. వారిని ఎంత స్పీడ్‌గా అడుగుతామో, అంత స్పీడ్‌గా వీరిని అడగము. మేము కూడా చాలా బాధ్యతగా అడుగుతాము. ఈ సభ యొక్క ప్రతిష్టత గురించి చివరగా వారిని అప్పుడు అడిగాము. అవుతుందని ఊహించాము. చాలా బాగా సభ నడపడానికి ఆలోచన చేస్తామన్నారు. కానీ అది పరిపూర్ణం కాకుండానే దానికి సంబంధించిన ఉత్తర్వు రాకుండానే వారు పరమపదించారు. ముఖ్యంగా మా ప్రివిలేజస్‌కి సంబంధించి కూడా చాలా ఇబ్బందులను మేమంతా ఎదుర్కొంటున్నాము. ఇది ఎగువ సభ . రెండు సభలనూ రెండు కళ్లుగా చూడాలి. ఒకదానియెడల ఒకటి 22 సంవత్సరాల నుండి అవగాహన లేకుండా ఉంది. అధికారులు, ఎగ్జిక్యూటివ్‌లు ఇద్దరి విషయంలోనూ అంతే. బస్ పాస్ గురించి చూస్తే తెలుస్తుంది. నేను బస్సు ఎక్కను. బస్సులు ఎక్కే ఇతర ఎంఎల్‌సిలు ఉన్నారని

వారి కోసం అడుగుతున్నాను. వారంతా ఒకవేళ బస్సు ఎక్కడం తక్కువే అయినా అడగడం తప్పా? రామిరెడ్డిగారు బస్‌పాస్ గురించి అప్పుడు అడగడం జరిగింది. చాలా మంది దీని గురించి చెప్పారు . ఈ సభయొక్క ఆధిక్యత అవసరం లేదా? సమాన దృష్టితో ఈ సభను కూడా చూడాలి. సభ ప్రతిష్టను ఇనుమడింపచేయడానికి లైవ్‌టెలికాస్ట్ పెడతామన్నారు. నేనూ, రామిరెడ్డిగారు అడిగాము. ఒక సభలో ఉన్నది, మరొక సభలో లేదని అడిగాము. చాలాసార్లు చెప్పాము. తమరూ, రోశయ్య గారూ మన్నించారు.

మ.12.40

ఒక ఛేంబర్‌లో ఉన్నది ఇక్కడ లేదు కాబట్టి గట్టిగానే చెప్పాం ఒకసారి. అయినా మన్నించారు. ఆయన కూడా నేను చెబుతానులే అన్నారు. నా ఎదుట రాజశేఖర్‌రెడ్డిగారు కాదని అనడానికి ఇష్టం లేక మళ్లీ మాట్లాడుదాంలే అన్నారు. కానీ he is slowly being convinced. లైవ్ టెలికాస్ట్ పెట్టినా తప్పులేదని రోశయ్యగారు చెప్పారేమో అని అభిప్రాయపడ్డాం . ఈ హౌస్ ఆ హౌస్‌కు ornament గా కనిపించాలి. పరస్పర విశ్వాసంతో నడవాలి. ఎవరు ఎవరిని denigrate చేయవలసిన అవసరం లేదు. మన ప్రవర్తన ద్వారా మన హౌస్ ఔన్నత్యాన్ని కాపాడడం, ఇక్కడ జరిగే చర్చల స్థాయిని పెంచడం ద్వారా, ఇతర హౌస్ మీద ఈ ప్రభావం పడి అన్నీ సవ్యంగా నడవడానికి, ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి రోశయ్యగారి పీరియడ్ ఉపయోగపడాలని, మీకు, రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని, మేలు జరగాలని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, బాగా స్నేహితులం కాబట్టి ఇంకా ఎక్కువ పనుల కోసం వస్తామని అనుకుంటున్నారేమో. ఎక్కువ పనులకు రాము. ఇప్పుడు ఇంకా జాగ్రత్తగా ఉంటాం . ఎందుకంటే పద్దాక వస్తే – ఓహో, ఈయన ద్వారా పోతే పనులు అవుతాయనే అభిప్రాయం వస్తుంది. ఇటువంటివి చాలా చూశాం. పరిమితంగా, మిమ్ములను విసిగించకుండా, వీలైనంత తక్కువగా రెప్రజెంటేషన్స్ తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాం . చెప్పదలుచుకున్నదేమైనా వుంటే అరమరికలు లేకుండా మీకు నివేదించడానికి ప్రయత్నం చేస్తాం . వారికి మంచి జరగాలని, శుభం కలగాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి సిహెచ్. గంగాభవాని (పశ్చిమగోదావరి) : అధ్యక్షా, ఎంతో ప్రజాకర్షణ గల నాయకుడు డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారి అకాల మరణం వల్ల ఈరోజు మన హౌస్ నుంచి రోశయ్యగారు ముఖ్యమంత్రి కావడం ఒకవైపు సంతోషంగా వున్నా మరొక వైపు దుంఖఃగా కూడా వుంది. ఎందుకంటే 2014 సంవత్సరంలో వై.యస్.గారి ఆధ్వర్యంలో ఎన్నికలకు వెళ్లి అప్పుడు కూడా గెలిచి, మూడోసారి అధికారంలోకి వచ్చి ఆయన హ్యాట్రిక్ సాధిస్తారని అనుకున్నాం, అలాంటిది అనుకోని పరిస్థితులు ఏర్పడ్డాయి. మానవులు అనుకున్నవన్నీ కావు ఒక్కొక్కసారి .

అధ్యక్షా, ఇంతకు ముందు దాడి వీరభద్రరావుగారు చాలా చక్కగా చెప్పారు. క్షీరసాగర మథనం జరిగినపుడు చంద్రుడు, కల్పవృక్షం మిగతావి ఉద్భవించాయి. అప్పుడు లక్ష్మీదేవి కూడా వస్తుంది. ఆమెను అందరూ కోరుకుంటారు. కానీ ఒక మూలన కామ్‌గా నల్లగా నారాయణుడుంటే ఆమె అక్కడికి వెళ్లి ఆయన మెడలో వరమాల వేస్తుంది. రాజ్యలక్ష్మిగానీ, అదృష్టలక్ష్మి గానీ తనంతట తాను వరించి మాల వేయాలే గానీ కోరుకుంటే జరగదు. ఆమెను అందరూ కోరుకుంటారు గానీ, ఆమె మాత్రం తనకు నచ్చిన వారినే కోరుకుంటుంది. ఆవిధంగా అనుకోని విధంగా రోశయ్యగారిని రాజ్యలక్ష్మి వరించింది, సి.యం . పదవి వచ్చింది. చాలా అదృష్టం, ఇంత అపారమైన అనుభం ఉన్న వ్యక్తి వై.యస్.గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు

5సంవత్సరాలు ఆర్థిక మంత్రిగా వున్నారు. ఇంతకు ముందు వాళ్లు చెప్పినట్లుగా మళ్లీ మళ్లీ చెప్పనక్కర్లేదు. 16సార్లు బడ్జెటు ప్రవేశపెట్టి గిన్నిస్ బుక్‌లో ఎక్కారు. కేంద్రంలో ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎలాగో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈయన మన్మోహన్‌సింగ్‌లాంటి వారు. అలాంటి మంచి ముఖ్యమంత్రిని సోనియాగాంధీ మనకు ఇచ్చారు. పొదుపుగా వున్న వారి దగ్గర లక్ష్మీదేవి వుంటుందంటారు. రోశయ్యగారు ఆర్థిక మంత్రిగా చేశారు కాబట్టి చాలా పొదుపుగా వుంటారు. రాష్ట్రం ప్రస్తుతం విపత్కర పరిస్థితుల్లో వుంది. ఇలాంటి సమస్యలన్నీ చాకచక్యంగా తన అనుభవంతో చక్కగా పరిష్కరిస్తారని మేము ఆశిస్తున్నాం . ముఖ్యమంత్రిగా వీరి ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం ప్రగతిపథంలో పయనిస్తుందని ఆశిస్తున్నాం . వై.యస్. గారు ప్రవేశపెట్టిన పథకాలన్నింటినీ అమలు చేస్తూ ముందుకు తీసుకెళ్లాలి. తప్పకుండా వారికి మా అందరి మద్దతు వుంటుంది. మా కౌన్సిల్ నుంచి మీరు ముఖ్యమంత్రి అయినందుకు మాకు చాలా గర్వంగా వుందని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : అధ్యక్షా, ఈ ఛేంబర్ నుంచి ముఖ్యమంత్రిగా ఎన్నిక కాబడిన రోశయ్యగారికి సన్మానం చేద్దామన్నపుడు, ప్రక్కన వున్నటువంటి వీరభద్రరావుగారు కూడా – ఖచ్చితంగా చేయవలసిందే, జూబ్లీహాలులో సన్మానం చేద్దామన్నారు . ఆ సన్మానం ఏమైనా వుందా లేక దీంతోటే సరిపెడతారా? (సభలో నవ్వులు) ఇంతకు ముందు పెద్దలు అన్నారు, 'రోమ్ నగరం తగలబడిపోతుంటే చక్రవర్తి ఫిడేల్ వాయించుకుంటూ కూర్చున్నారని' . తెలంగాణా ఇష్యూ వుంది, అలాంటిదేమీ లేకుండా సరిదిద్ది నాలుగు మాటలు చెప్పండని ఆయన అన్నారు. మన ఎగువ సభలో సభ్యులుగా వున్న వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యారు, ఈ సందర్భంగా మనం రోశయ్యగారికి సన్మానం చేస్తే బాగుంటుందని నేను మిమ్ములను అడిగితే, దానికి మీరు కూడా అంగీకరించారు ఆరోజు. అది జరిగితే బాగుంటుంది. అది జరపలేని పరిస్థితులుంటే, రెండు నిముషాలు ఎక్కువ టైము ఇవ్వండి మాట్లాడతాను. (సభలో నవ్వులు)

అధ్యక్షా, అపారమైన అనుభవం కలిగిన వ్యక్తికి అదృష్టవశాత్తు వచ్చిన ఈ పదవి ద్వారా రాజశేఖర్ రెడ్డిగారు లేని లోటును పూడ్చే విధంగా, ఆ స్థానంలో రెండో పేరును వెతుక్కోకుండా అధిష్ఠానం చక్కని నిర్ణయం తీసుకుని రోశయ్యగారికి ఆ పదవి అప్పజెప్పడం, అది కూడా మన సభ్యులలో ఒకరు ముఖ్యమంత్రి కావడం పట్ల ఈ శాసనమండలి తరపున నేను చాలా ఆనందపడుతున్నాను. మనమందరమూ గర్వించదగ్గ విషయం కూడా . అయితే రోశయ్యగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత కొంచెం తక్కువ ఖర్చయ్యే పనుల గురించి చెబితే ఆనందపడుతున్నారు, ఎక్కువ ఖర్చయ్యే పనులు చెబితే కొంచెం ఇబ్బందిగా ఫీల్ అవుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : అది మొదటి నుంచీ వున్నదే కదా !

శ్రీ బి. చెంగల్‌రాయుడు : అవును సార్, ఆర్థిక మంత్రిగా వున్నపుడు వుంది. రోశయ్యగారు ఆర్థిక మంత్రిగా వున్నపుడు, నేనొక సారి ఢిల్లీలో ఆయనను కలిసి – సార్, లెజిస్లేటర్స్‌కు Assembly Constituency Development Fund క్రింద రూ. 50 లక్షలు, కోటి రూపాయలు ఇచ్చే పని వద్దు, అది చాలా చెడ్డ పేరు తెస్తుంది . ఒక్కొక్క సభ్యునికి యాభై లక్షలు లేదా కోటి రూపాయలు ఇస్తారు ఈ ఫండ్ క్రింద, ఏ పది మందికో, పదిహేను మందికో హెల్ప్ చేస్తాం, తృప్తి పరుస్తాం. కానీ మిగిలిన వారందరికీ చెడ్డ అవుతాం

అంటూ మా వైస్ ఛాన్సలర్‌గారి కథ ఒకటి చెబితే – ఓ.... మన దగ్గర డబ్బు కూడా లేదులే చంగల్‌రాయుడూ, ఒక్క రూపాయి కూడా ఇచ్చేదేమీ లేదులే అన్నారు. అంటే డబ్బులు ఇవ్వద్దులే అన్నందుకు ఆయన ఆనందపడుతూ చెప్పారు. ఈనాటి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రిగారికి ఎలాంటి సమస్యలు రాకుండా ఉండేందుకుగాను సహకరించవలసిన బాధ్యత మనందరి మీదా వుంది. Sir, we will strengthen your hands by not making any obligation to you. ఈ సభ ద్వారా అలాంటి ఎస్యూరెన్స్ నేను ఇస్తున్నాను. (ఈ ఉదయమే ముఖ్యమంత్రిగారికి చెంగల్‌రాయుడుగారు ఏదో రెప్రజెంటేషన్ ఇచ్చారని సభ్యులు అన్నారు.)వెటర్నరీ యూనివర్శిటీకి సంబంధించి ఈ ఉదయం ఒక రెప్రజెంటేషన్ ఇచ్చాను. అది జనరల్ ఇష్యూ. రాజశేఖర్ రెడ్డిగారు కొత్తగా తీసుకొచ్చిన యూనివర్శిటీలన్నింటినీ strengthen చేయడానికి, అక్కడ వుండే బోర్డర్స్‌కు సముచితమైన సదుపాయాలు కల్పించడానికి సంబంధించి ఇచ్చిన రెప్రజెంటేషన్ తప్ప మరొకటి కాదు. రోశయ్యగారు ముఖ్యమంత్రి అయినందుకు ఆయనను మనసా వాచా అభినందిస్తూ, ఆ దేవదేవుడు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆయనకు మంచి శక్తిని, యుక్తిని ప్రసాదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ షేక్ హుస్సేన్ (నామినేటెడ్) : అధ్యక్షా, అదృష్టానికి పండిపోయిన అనుభవం, అనుభవరాహిత్యం అనే తేడా వుండదు. ఎవరినైనా ఎన్నుకుంటుంది అదృష్టం. కానీ ఇక్కడ పెద్దలు, పూజ్యులు రోశయ్యగారి విషయంలో నేను అభిప్రాయపడిందేమంటే – ఆయన స్వానుభవంతో పండిపోయిన వ్యక్తి. అన్ని రంగాలలో ఆయనకు ప్రవేశం వుంది. రాజకీయ, సాహిత్య, సాంఘిక, ఆర్థిక ఈవిధంగా తీసుకుంటే అన్ని రంగాలలో అనుభవం వుంది వారికి. కాబట్టి యోగ్యులుగా ఉన్నటువంటి వ్యక్తిని అదృష్టం వరించిందన్నది నా అభిప్రాయం. అయోగ్యులైనటువంటి వారిని కూడా అప్పుడప్పుడు అదృష్టం వరిస్తుంది. అయితే ఇక్కడ రోశయ్యగారిని అదృష్టం వరించడంలో ఉన్న తేడాలను మనం గమనించవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. పెద్దలు, పూజ్యులు రోశయ్యగారు శాసనమండలి నుంచి మాకందరికీ మార్గదర్శకులుగా వుంటే, ఆయన ఒరవడిలో, ఆయన బాటలో మనమందరమూ పయనించాలని అనుకున్నాం. ఆయన ఈరోజు ముఖ్యమంత్రిగా మాకందరికీ ఆదర్శప్రాయంగా వుంటూ, ఈ రాష్ట్రంలో సుభిక్ష సమన్వితమైన పరిపాలనను అందించగలరని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు నమస్కారాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 12.50

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి: అధ్యక్షా, అపారమైన అనుభవం కలిగిన రోశయ్యగారు మన శాసనమండలి నుండి ముఖ్యమంత్రి కావడం అభినందనీయం. వారితో దాదాపు 25 సంవత్సరాల నుండి నాకు పరిచయం ఉంది. ఏ విషయమైనా ఎవరికైనా చెప్పమంటే ముందుగా అన్ని విషయాలు కూలంకషంగా అడిగి ఇది చేయాలా, వద్దా అని ఆలోచన చేసే అనుభవజ్ఞులు వారు. వారి అడుగుజాడలలో నడచి అందరం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలి. వారి అపారమైన అనుభవం రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందని ఆశిస్తూ వారికి భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలుగచేయాలని కోరుతున్నాను. రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లే శక్తిని వారికి కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఈ రోజు శాసన మండలి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ రోజు మనందరం వారికి అభినందనలు తెలియచేయడానికి అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

రోశయ్యగారిని సుమారు 25 సంవత్సరాల నుండి అత్యంత సన్నిహితంగా చూసిన వారిలో నేను ఒకడినని గర్వంగా చెబుతున్నాను. సుదీర్ఘ రాజకీయ అనుభవం, క్రమశిక్షణ, అంకిత భావం ఈ మూడు లక్షణాల కలగలుపే డా. కె.రోశయ్యగారు. ఆయనకు ఐదున్నర దశాబ్దాల సుధీర్ఘ రాజకీయ చరిత్ర కలిగి ఎక్కడ ఉన్నా ఆ పార్టీలోని నాయకుని యొక్క సూచనల మేరకు అధిష్టానం ఆదేశానుసారం కార్యక్రమాలు నిర్వహించిన మహోన్నత వ్యక్తి. ఆయన రాజకీయ జీవితం విద్యార్థిగా హిందూ కాలేజీలో ప్రారంభించి ఆ రోజు ఉన్న ప్రకాశం పంతులు, బ్రహ్మానంద రెడ్డి, సంజీవరెడ్డి లాంటి అనేకమంది స్వాతంత్ర్య సమర యోధుల నుండి ఈ రోజు వరకు అనేక దశల వారీగా ఈ స్థాయికి చేరిన రోశయ్యగారు ఎంతైనా అభినందనీయులు. ఆయన ఆర్థిక శాస్త్రంలో చాలా పరిణతి చెందిన వ్యక్తి అని మనందరికీ తెలుసు. ఇప్పుడే ప్రతిపక్ష సభ్యులు చెప్పారు. గిన్నెస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో ఆయనకు స్థానం కల్పించవలసిన అవసరం ఉందని చెప్పారు. పదిహేనుసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన వ్యక్తి. అటువంటి వ్యక్తి భారతదేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఎవరూ లేరు. అటువంటి వ్యక్తి మన శాసన మండలి నుండి ముఖ్యమంత్రి కావడం మనందరికి ఆనందదాయకం, హర్ష దాయకం .

ఆయన ఎఫ్ఆర్‌బిఎమ్ చట్టానికి అనుగుణంగా వేస్ అండ్ మీన్స్ కాని ఓవర్‌డ్రాఫ్ట్ కాని లేకుండా చేసిన ఆర్థిక మంత్రి. అటువంటి క్రమశిక్షణ గల వ్యక్తి ఆయన. ఆర్థికంగా ఆయనకు ఉన్న మెళకువలు మనకందరికీ తెలుసు. పార్టీపరంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో కార్యదర్శిగా, ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా, అత్యున్నత స్థానమైన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిగా , చీఫ్ స్పోక్ పర్సన్‌గా కాంగ్రెసు పార్టీ అధికారంలో లేనప్పుడు ఆయన కాంగ్రెసు పార్టీలో చేసిన సేవలు మరువలేనివి. రాజశేఖర్ రెడ్డిగారు ప్రజలను ఏవిధంగా పార్టీకి ఆకర్షితులను చేశారో, చీఫ్ స్పోక్ పర్సన్‌గా ప్రతిపక్షాన్ని నిలదీయడంలో ఆయన చూపిన ధైర్యసాహసాలు ఈ కాంగ్రెసు పార్టీ మరువదని మనవి చేస్తున్నాను.

ఆర్థికశాఖా మంత్రిగానే కాదు,అన్ని శాఖలను హ్యాండిల్ చేసిన వ్యక్తి. హోమ్ మంత్రిగా, వైద్య, ఆరోగ్య శాఖా మంత్రిగా అన్ని శాఖలను చేసిన వ్యక్తి ఆయన. అటువంటి వ్యక్తిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేయడం మనందరి అదృష్టంగా భావిస్తున్నాను. దివంగత నేత అయిన వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి ఆకస్మిక మరణం తరువాత ముఖ్యమంత్రిగా ఎవరిని నిర్ణయించాలని అనుకున్నప్పుడు కాంగ్రెసు పార్టీ అధిష్టానం, కోర్ కమిటీ కూర్చుని ఏకగ్రీవంగా రోశయ్యగారిని ఎంపిక చేసింది. అది మనందరికి గర్వకారణం . కోర్ కమిటీలో ఎవరు ఉన్నతమైన వ్యక్తులు, ఎవరు సమర్థులు, ఎవరికి అనుభవం ఉందని ఆలోచన చేసినప్పుడు సుదీర్ఘ రాజకీయ అనుభవం పరిపాలనా దక్షత ఉన్న వ్యక్తి రోశయ్యగారని గుర్తించి ఆయనను ఆ పదవిలో కూర్చోపెట్టారు. అటువంటి తరుణంలో రాష్ట్రం అనేక సమస్యలతో సతమతమవుతోంది. మనం వారికిచేదోడు వాదోడుగా ఉండి అన్ని విధాలుగా అండగా ఉండి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దోహదపడాలని గౌరవ సభ్యులకు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజుః అధ్యక్షా, దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి ఆకస్మిక మరణం వల్ల ఈ రాష్ట్రం ఒక గొప్ప నాయకుని కోల్పోయిన సందర్భంలో సీనియర్ కాంగ్రెస్ వాదిగా పలుమార్లు పార్లమెంట్‌లో, శాసనసభలో, శాసనమండలిలో పలు పదవులు నిర్వహించారు. రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఈ హౌస్ నుండి కావడం అభినందనీయం . దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రాజశేఖర్ రెడ్డిగారి కొత్త క్యాబినెట్‌లో ఒక నిర్ణయాన్ని తీసుకొని రోశయ్యగారిని వారికి ఉన్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని శాసనమండలికి ఎంపిక చేయడం కోసం క్యాబినెట్‌లో రెజల్యూషన్ చేసిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారిది. వారిలో వున్న అనేకమైన క్వాలిటీస్ గురించి పెద్దలందరూ చెప్పారు. పదవి వ్యామోహం, కాంక్ష లేకుండా ఉన్నత వ్యక్తుల దగ్గర, వ్యవస్థ కోసం లాయల్‌గా పని చేసిన ఘనత ఆయనకు దక్కుతుంది. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా పని చేసిన తరువాత మరల రాజశేఖర్ రెడ్డిగారు పిసిసి అధ్యక్షునికిగా ఉన్న సందర్భంలో 1998లో వారు మీ సేవలు కావాలని కోరినప్పుడు ఒకసారి అధ్యక్షులుగా చేసిన తరువాత చీఫ్ స్పోక్స్ పర్సన్‌గా చేసిన విశాల హృదయం ఉన్న వ్యక్తి. ఈ సభకు చెందిన సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నందుకు ఈ సభ ద్వారా వారిని అభినందిస్తున్నాను. రాజశేఖర్ రెడ్డిగారు ప్రజల సంక్షేమం కోసం ఏ ఏ పథకాలు అమలు చేశారో వాటన్నిటికి భాగస్వాములుగా ఉండి ఆయన ముందుకు నడిపించారు. వారు చేసే అన్ని చర్యలలో మేము అండగా ఉంటామని తెలియ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు) ః అధ్యక్షా, కౌన్సిల్‌లో సభా నాయకుడిగా ఎన్నికైన రోశయ్యగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం కౌన్సిల్ సభ్యులందరికీ గర్వకారణం. గుంటూరు జిల్లావాసిగా రోశయ్యగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం మా గుంటూరు జిల్లా వాసులందరికీ గర్వకారణమైన విషయం. క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా విశేషమైన పరిపాలనా అనుభవం కలిగిన ఆయన, ప్రభుత్వంలో ఏ శాఖ నిర్వహించినా అత్యంత సమర్థవంతంగా నిర్వహించిన వ్యక్తి రోశయ్యగారు. సుదీర్ఘకాలం రాజకీయాలలో ప్రజా జీవితంలో ఉన్నా వారు, ఎవరూ వేలెత్తి చూపించని విధంగా ప్రవర్తించిన గొప్ప వ్యక్తి రోశయ్యగారు.

పి.వి. నర్సింహారావుగారు ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్‌గారు ఆర్థికశాఖామాత్యులుగా నిర్వహించి చేదోడు వాదోడుగా ఉన్నారు. అదే విధంగా రాజశేఖర్‌రెడ్డిగారి పరిపాలనా కాలంలో వివిధ పథకాల ద్వారా విశేషమైన ఆదరాభిమానాలు పొందటానికి కారణం రోశయ్యగారు రాజశేఖర్ రెడ్డిగారికి చేదోడు వాదోడుగా ఉండడమే. రాజశేఖర్ రెడ్డిగారి మంత్రి వర్గంలో గౌరవం చూపించే ఒక పెద్దాయనగా రోశయ్యగారిని నియమించారు.

మ. 1.00

అధ్యక్షా, దురదృష్ట వశాత్తు జరిగిన డా. రాజశేఖర రెడ్డి గారి మరణానంతరం ఆ బాధ్యతను స్వీకరించిన డా. రోశయ్య గారు రాబోయే రోజులలో అందరి యొక్క సహాయ సహకారాలతో అత్యంత సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించాలని, వారికి కావలసిన ఆయుష్షును భగవంతుడు కలుగచేయాలని కోరుకుంటున్నాను. He is an asset to the Party and Government అనే దానిలో కూడా అందరూ ఏకీభావాన్ని వ్యక్తపరచాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి మజ్జి శారద (నామినేటెడ్) ః అధ్యక్షా, డా. కె. రోశయ్య గారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ సమావేశంలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ముఖ్యమంత్రి డా. రోశయ్య గారికి

కూడా అభినందనలు తెలియచేస్తున్నాను. రోశయ్య గారు, మా నాన్న గారైన స్వర్గీయ తులసి దాస్ గారికి సహచరులు. ఇద్దరు కూడా అప్పటి మంత్రివర్గంలో పనిచేశారు. అప్పటినుండి రోశయ్య గారితో కొద్దిగా పరిచయం ఉంది. ఆయన ఏ విషయాన్ని అయినా సునిశితంగా పరిశీలించి చాలా సున్నితంగా డీల్ చేస్తారు. ఏ నిర్ణయాన్ని అయినా ఖచ్చితంగా, స్టెబర్న్‌గా తీసుకునే మనస్తత్వం ఆయనది. ఏ వయస్సు వారినైనా ఆయనకు ఉన్న విజ్ఞానపరంగా అనుకూలంగా ఎదుటవారితో మాట్లాడి వారిని తమ ఐడియాలజీ వైపు తీసుకువెళ్లగల వ్యక్తి ఆయన. అలాంటి విజ్ఞానం, అనుభవం ఉన్న వ్యక్తి మన శాసనమండలి నుండి ముఖ్యమంత్రి కావడం అనేది చాలా గర్వ కారణం. మీ అనుభవం, విజ్ఞానం మా అందరికి పంచుతూ, మీ అడుగుజాడలలో మీ అంతటి వారిని చేయాలని వారితో నేను అప్పుడప్పుడు అనే దానిని. అయితే, ఈ రకంగా అవకాశం కలిగింది. ఈ అవకాశం ఆయనకు దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌ను ప్రగతి పథంలో తీసుకువెళ్లడానికి ఆయనకు ఆరోగ్యాన్ని ప్రసాదించి ఆశీర్వదించాలని భగవంతుని ప్రార్థిస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. ముఖ్యమంత్రిగా రోశయ్య గారికి కూడా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి డా. రోశయ్య గారిని అభినందించే ఈ చర్చలో మొట్టమొదటగా ప్రతిపక్షం నుండి లీడర్ ఆఫ్ ది అపోజిషన్ ఇనిషియేట్ చేశారు. వారితోపాటు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారు కూడా మన ముఖ్యమంత్రి గారి గురించి చాలా మంచి మాటలు చెప్పి శుభాశీస్సులు తెలియచేసిన వారికి ఇటువైపు నుండి కూడా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. సభ్యులు వ్యక్త పరచిన అభిప్రాయాలతో నేను కూడా ఏకీభవిస్తూ, దివంగత నేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారిని తలచుకుంటూ ఈ సభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. కౌన్సిల్ పునః ప్రారంభం కావడానికి దివంగత నేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారితో పాటు రోశయ్య గారు కూడా చాలా ప్రయత్నం చేసిన విషయం మనందరికి తెలుసు. డా. కె. రోశయ్య గారికి భగవంతుని ఆశీస్సులతోపాటు ఏ లోకంలో ఉన్నా దివంగత నేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ఆత్మ కూడా ఆశీస్సులు అందించాలని ప్రార్థిస్తున్నాను. సుపరిపాలన చేయడంలో, మంచి జరగడానికి మేమందరం కూడా చేయూతనిస్తాం. క్రైసిస్ మేనేజ్‌మెంట్‌లో కూడా అన్ని రకాలుగా మంచి జరగాలని కోరుకుంటున్నాను. కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారు చక్కటి అవగాహన ఉన్న వ్యక్తిని ముఖ్యమంత్రిగా సెలెక్ట్ చేశారు. రోశయ్య గారు అనుభవంలో డాక్టరేట్. రికార్డులలో రికార్డుగా ప్రజాపరిపాలనలో అనేక రికార్డులు సాధించాలని కోరుకుంటున్నాను. అపోజిషన్ లీడర్ గారు చెప్పినట్లు గిన్నిస్‌బుక్‌లో ఎక్కే అవకాశం ఉన్న వ్యక్తిగా అభినందిస్తున్నాను. అసెంబ్లీలో లీడర్ ఆఫ్‌ది హౌస్‌గా డా. జె. గీతారెడ్డి గారు నియమితులైన సందర్భంలో వారికి కూడా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. డా. రోశయ్య గారు, డా. గీతారెడ్డి గారు, డా. చక్రపాణి గారు ఈ కాంబినేషన్‌లో రాష్ట్రం అన్ని రంగాలలో చక్కగా అభివృద్ధి చెందాలని, మంచి జరగాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గుండుమల తిప్పేస్వామి : అధ్యక్షా, దివంగత ముఖ్యమంత్రి ప్రజానాయకుడు రాజశేఖర రెడ్డి గారు దేశంలో రాష్ట్రానికి మంచి పేరు తీసుకువచ్చిన తరుణంలో దుర్మరణం పాలై మనలను విడిచి వేరే లోకాలకు వెళ్లినప్పుడు అతని స్థానంలో డా. రోశయ్య గారు ముఖ్యమంత్రి కావడం జరిగింది. రాష్ట్రంలో ఒక ప్రక్క వరదలు, మరో ప్రక్క కరవు పరిస్థితులు ఉన్న నేపథ్యంలో డా. కె. రోశయ్య గారు ముఖ్యమంత్రి కావడం జరిగింది. వరదలు వచ్చిన సందర్భంలో అర్ధరాత్రి వరకు కూడా రోశయ్య గారు సచివాలయంలో కూర్చొని తగిన

నిర్ణయాలు తీసుకుంటూ ఇతోధిక ప్రాణ నష్టం జరగకుండా కాపాడగలిగిన వ్యక్తిగా రోశయ్య గారిని నిజంగా అభినందించాలి. ఎంతో అనుభవం గడించిన రోశయ్య గారు దాదాపు 78, 79 సంవత్సరాల వయస్సులో శ్రీమతి సోనియాగాంధీ గారి ఆశీస్సులతో ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఎంతో అభినందించదగిన విషయం. భగవంతుడు రోశయ్య గారికి మంచి శక్తిని, యుక్తిని, ఆరోగ్యాన్ని ఇచ్చి రాష్ట్రానికి దివంగత డా. రాజశేఖర రెడ్డి గారు ఏ విధంగా అయితే మంచి పేరు తీసుకువచ్చారో అదే విధంగా రాష్ట్రంలో మంచి పరిపాలనను అందించాలని, మంచి పేరును తీసుకురావాలని కోరుతున్నాను. అదే విధంగా, అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్‌గా ఎన్నికైన డా. జె. గీతారెడ్డి గారిని కూడా అభినందిస్తూ, వారు కూడా రాష్ట్రానికి చక్కటి పరిపాలనను అందించాలని, రాష్ట్రానికి, కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తిరుమల శ్రీనివాసులు (కర్నూలు) : అధ్యక్షా, నాకు డా. రోశయ్య గారితో పెద్ద పరిచయం లేదు కాని, నేను రాజశేఖర రెడ్డి గారి ఆహ్వానం మేరకు నేను కాంగ్రెస్ పార్టీలో చేరాను కాబట్టి డా. రాజశేఖర రెడ్డి గారి మరణం నేను ఊహించుకోలేకపోతున్నాను. ఇప్పుడున్న ముఖ్యమంత్రి డా. రోశయ్య గారి గురించి, He is the best Finance Minister in the State and also in the country అని నా మిత్రులు అక్కడ, ఇక్కడ చెప్పడం విన్నాను. నా బ్యాచ్‌మేట్ వేణుగోపాల్ రెడ్డి గారు రిజర్వు బ్యాంకు గవర్నర్ గా ఉన్నారు. When I had made an enquiry with him about the performance of our Finance Minister, he immediately replied that he is the best in the country. నేను ప్రతి ముఖ్యమంత్రికి, మంత్రులకు లెటర్స్ వ్రాస్తుంటాను. నాకు ప్రాంప్ట్‌గా సమాధానం ఇచ్చే వ్యక్తులలో దివంగత డా. రాజశేఖర రెడ్డి గారు, తరువాత ఇప్పటి ముఖ్యమంత్రి డా. రోశయ్య గారు మాత్రమే. ఇది నా అనుభవం. మంచి అనుభవం ఉన్న వ్యక్తిని మనం ముఖ్యమంత్రిగా తీసుకున్నాం కనుక I am sure, we will have prosperous and peaceful State under the able leadership of Sri Rosaiah Garu. ఇకపోతే, అప్పుడప్పుడు కొన్ని ఒడుదుడుకులు వస్తుంటాయి. But, I am sure, he will perform as an efficient Chief Minister. And I strongly believe that he will enjoy the support of opposition and take the State forward. I thank you very much for giving me this opportunity.

శ్రీ నాగపురి రాజలింగం (అసెంబ్లీ) : అధ్యక్షుల వారికి నమస్కారములు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో మంచి పేరు తెచ్చుకున్న దివంగత రాజశేఖర రెడ్డి గారి చేత అన్న అని అనిపించుకున్న వ్యక్తి డా. కె. రోశయ్య గారు. అన్ని యోగ్యతలు ఉన్న గొప్ప వ్యక్తి డా. రోశయ్య గారు. ఆయన స్థిత ప్రజ్ఞుడు. స్థిత ప్రజ్ఞునికి ఉండవలసిన అన్ని లక్షణాలున్నాయి. అంతేగాక, 50 ఏళ్ల రాజకీయ సుదీర్ఘ అనుభవంలో ఏ నాడు మరక లేకుండా, స్వార్థపర చింతన లేకుండా, అపసవ్యం కాకుండా రాజకీయ జీవితాన్ని నిలుపుకున్నటువంటి గొప్ప ధీరోదాత్తుడు డా. కె. రోశయ్య గారు.

మ. 1.10

స్వార్థపరమైన సమాజం మనిషిని ఆకట్టుకొని నష్టం చేసే పరిస్థితులు ఏర్పడతాయి. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే ధీశాలి రోశయ్యగారు. ఇందులో ఎటువంటి సందేహం లేదు. స్వార్థపర శక్తులను సమూలంగా నాశనం చేసేందుకు కంకణం కట్టుకొన్న వ్యక్తి ఆయన. ఆంధ్రరాష్ట్రానికి అదృష్ట వశాత్తు లభించిన వ్యక్తి రోశయ్యగారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని వాసవీ మాత ఎల్లప్పుడూ కాపాడాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, శాసనమండలిలో ఈ రోజు రోశయ్యగారిని ముఖ్యమంత్రిగా అభినందిస్తూ మాట్లాడే అవకాశం దొరకడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ముఖ్యమంత్రి కావాలంటే ఎంత బాగా గ్రూపిజం కట్టాలి, ఎన్ని పైరవీలు చెయ్యాలి అనేటువంటి నేటి పరిస్థితులలో అలాంటివి ఏదీ లేకుండా తనకంటూ ఒక వర్గం లేనటువంటి వ్యక్తికి ముఖ్యమంత్రి పదవి వరించడమంటే that is actually natural justice. వారి సమర్థతకి, వారి అనుభవానికి ఎలాంటి ఫోర్సు లేకుండా, external influence లేకుండా తగిన న్యాయం జరిగిందని నేను భావిస్తున్నాను. 37 సంవత్సరాల క్రితం నేను మొట్టమొదట రోశయ్యగారిని కలిశాను. ఇన్ని సంవత్సరాలలో అనేక సందర్భాలలో అనేక సార్లు ఆయనను కలవడం జరిగింది, అనేక విషయాలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆయన చాలా స్థిమితంగా ఉండేవారు. మేము యూనియన్ లీడర్లుగా ఉన్నప్పుడు నెల్లూరు జిల్లాకు వారు పర్యటనకు రావడం జరిగింది. అప్పుడు మేము ఎంతో ఆవేశంతో మాట్లాడినప్పుడు ఆయన చాలా హుందాగా ఎంతో సంయమనం పాటిస్తూ మిగతా కార్యకర్తలకు మంచి మెసేజ్ ఇచ్చేవారు. అటువంటి వారిని అభినందించడం ఎంతో సముచితమైనదిగా భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. పి.వి. రంగారావు : అధ్యక్షా .....................

MR. CHAIRMAN: Ranga Rao Garu, your long ideas can come in one sentence.

DR. P.V. RANGA RAO (NOMINATED) : "The heights of great men reached and kept were not attained by sudden flight but while their companions rest and slept were toiling upward in the whole night." This is said long ago by a great poet in English literature. డా. కె. రోశయ్య గారు ఎప్పుడూ పదవి వెంట పరిగెత్తలేదు, పదవి కావాలని కోరుకోలేదు. మా నాన్నగారు ఏవిధంగా ఇద్దరు ప్రధానమంత్రుల వద్ద రాత్రింబవళ్లు పనిచేసి తన శక్తిసామర్థ్యాలను, గొప్పతనాన్ని చాటుకున్నారో అదే విధంగా రోశయ్యగారు కూడా అనేకమంది ముఖ్యమంత్రులవద్ద పని చేశారు. రోశయ్యగారు లేకపోతే కాంగ్రెస్ కాబినెట్ లేదు అనే స్థాయికి రావడమనేది ఆయన శ్రమకు గీటురాయివంటిదని నేను భావిస్తున్నాను.

John Marley, an English poet said "They treat the politics and morality together". Most politicians treat the politics and moralities are different from each other. But Dr. Rosaiah and Sri P. V. Narasimha Rao thought that morality and politics are one and the same and it cannot live without the other. Thirdly, I would like to put it - శ్రీ రాజీవ్‌గాంధీగారి మరణానంతరం మా నాన్నగారు ప్రధానమంత్రి ఏ విధంగా అయ్యారో డా. రాజశేఖరరెడ్డిగారి తరువాత కూడా అదే విధంగా అనుకోని పరిస్థితులలో, ఆశించని రీతిగా రోశయ్యగారు వచ్చారు. రోశయ్యగారితో నాకు దాదాపు ఇరవై సంవత్సరాల పరిచయం ఉన్నది. మా నాన్నగారితో ఆయనకు నలభై సంవత్సరాల అనుబంధం ఉన్నది. కనుక రోశయ్య గారి ఆధ్వర్యంలో, శాసన మండలి అధ్యక్షులుగా తమ సమక్షంలో, మా సోదరి గీతారెడ్డి గారు శాసనసభా నాయకత్వంలో ఈ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని భావిస్తున్నాను. డా. రాజశేఖరరెడ్డిగారి లక్ష్యాలను, ఆశయాలను, ప్రజోపయోగ కార్యక్రమాలను ముందుకు తీసుకురావడంలో మా అందరి సహకారం డా. రోశయ్య గారికి ఎల్లప్పుడూ ఉంటుందని తెలియచేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.యస్. వివేకానందరెడ్డి (కడప) : సార్, పెద్దలు పూజ్యులు శ్రీ రోశయ్యగారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయనకు అభినందన తెలిపే కార్యక్రమంలో మొదటిసారిగా నేను ఈ సభలో మాట్లాడడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మా సోదరుడు డా. వై.యస్. రాజశేఖరరెడ్డి మరణించిన తరువాత వారికి అత్యంత సన్నిహితంగా మెలిగే పూజ్యులు రోశయ్యగారు ఈ పదవీ బాధ్యతలను తీసుకోవడం మాకెంతో సంతోషదాయకమైన విషయం. మా సోదరుని ఆలోచనలను, పథకాలను, ఈ రాష్ట్రంలో తలపెట్టిన అనేక ప్రాజెక్టులు, సోషల్ వెల్ఫేర్ కార్యక్రమాలను ఆయన సజావుగా ముందుకు తీసుకువెళ్ళగలరనే ప్రగాఢ విశ్వాసం మాకు ఉన్నది. వారి సారథ్యంలో మన రాష్ట్రం మూడు పువ్వులు ఆరుకాయలుగా పరిఢవిల్లుతుందని, వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి ఏ విధమైన ఇబ్బందులు ఉండవనే విషయం మనందరికీ తెలుసు. ముందు నుండీ అనేకమంది గౌరవ సభ్యులు చెప్పినట్లు వారికి గల ఆర్థిక క్రమశిక్షణ మనకు తెలుసు. ప్రస్తుత ఆర్థిక మాంద్య పరిస్థితులలో చేపట్టిన ప్రాజెక్టులు పూర్తి కావడానికి, మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి తగు శక్తిని భగవంతుడు ఆయనకు ప్రసాదించాలని, కోరుతూ, శాసన మండలి సభ్యులందరమూ ఆయనకు మద్దతునిస్తామని, వారి పరిపాలన సజావుగా సాగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 1.20

శ్రీ బి. వెంకట రావు (నామినేటెడ్) : అధ్యక్షా, రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన డాక్టర్ కొణిజేటి రోశయ్యగారిని అభినందించే కార్యక్రమంలో నాకు అవకాశం ఇచ్చినందుకు మొట్టమొదట మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. డాక్టర్ కె. రోశయ్యగారు అనేక రంగాలలో అపారమైనటువంటి అనుభవం కల్గిన వ్యక్తి. నాలుగుసార్లు ఎం.ఎల్.ఎ. గా, రెండుసార్లు కౌన్సిల్ సభ్యులుగా, ఒకసారి ఎం.పి. గా మరొకసారి పి.సి.సి. అధ్యక్షులుగా పనిచేసి అపార అనుభవం కల్గిన వ్యక్తి. అన్ని రాజకీయ పార్టీల మన్ననలు పొందినటువంటి వ్యక్తి. అటువంటి గొప్ప వ్యక్తి మన కౌన్సిల్ సభ్యులు, కౌన్సిల్ నాయకులు కావడం మనకెంతో గర్వకారణం. వారి అనుభవం దృష్ట్యా 15 సార్లు శాసన సభలో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. అటువంటి సీనియర్ నాయకుణ్ణి ముఖ్యమంత్రిగా ఎన్నిక చేసిన కాంగ్రెస్ అధిష్టాన వర్గానికి, ముఖ్యంగా శ్రీమతి సోనియా గాంధీగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని బాగా పరిపాలించి, అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, అందరి మన్ననలు పొందుతారని ఆశిస్తూ, అందుకు భగవంతుడు వారిని అన్ని విధాలుగా ఆశీర్వదించాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : ముందుగా నాకు ఈ అవకాశం ఇచ్చిన గౌరవ అధ్యక్షులకు నా ధన్యవాదాలు. డాక్టర్ రోశయ్యగారు ఎంతో అనుభవం కల్గిన వ్యక్తి. "నొప్పించక తానొవ్వక తప్పించుకు తిరుగు వాడు ధన్యుడు సుమతీ" అన్నారు. కానీ ఆయన తప్పించుకు తిరుగు వాడు కాదు, మెప్పించుకుని తిరుగుతాడని నేను భావిస్తున్నాను. కావున రోశయ్యగారి అపారమైన అనుభవం ఈ రాష్ట్రానికి ఎంతో మేలు చేకూర్చాలని, ఆయనకు రాష్ట్ర శాసన మండలి సంపూర్ణ మద్దతు ఉంటుందని, మేమందరం ఆయన వెంట ఉంటామని, ప్రజల సంక్షేమ కార్యక్రమాలలో ఆయన అడుగుజాడల్లో నడుస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గత కొద్ది కాలంగా నేను హాస్పటల్‌లో ఉండడం వలన విషయాలు తెలియలేదు. డాక్టర్ జె. గీతారెడ్డి గారు శాసన సభ నాయకులుగా ఎన్నికయిన విషయం ఇంతకు ముందే తెలిసింది. శాసన సభను వారు పకడ్బందీగా నడిపే కార్యక్రమంలో కృతకృత్యులు కావాలని కోరుకుంటున్నాను. ఇంతకుముందు యూనియన్ లీడర్లుగా ఉన్నప్పుడు రోశయ్యగారి దగ్గరగా వెళ్ళి చనువుగా మాట్లాడే పరిస్థితి ఉండేది. ఉద్యోగ ఉపాధ్యాయ

కార్మికులందరూ వారి కోసం ఎదురు చూస్తున్నారు. ఆయన ఎవర్నీ నొప్పించకుండా ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి తోడ్పడాలని, ముఖ్యంగా ఆయన ఆరోగ్యం బాగుండాలని కోరుకుంటున్నాను. రోశయ్యగారు పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఈ రాష్ట్రానికి మంచి ముఖ్యమంత్రిగా వెలుగొందాలని మరొక్కసారి ఆ భగవంతుడ్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు :- అధ్యక్షా, శాసన మండలి అనగానే రోశయ్యగారి పేరు అందరికీ గుర్తు వస్తుంది. ఆ రకంగా శాసన మండలి గౌరవం పెరిగే విధంగా ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు చేపట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమంలోను ఆర్థిక మంత్రిగా తనదైన శైలిలో పూర్తి బాధ్యతలుగా పాలుపంచుకొన్న అనుభవం రోశయ్య గారికి ఉంది. గత ఐదు సంవత్సరములలో ప్రజలపై ఎటువంటి పన్నుల భారం లేకుండా ఏ రకంగా ఆర్థిక శాఖను నిర్వర్తించారో, అదేవిధంగా రాబోయే కాలంలో పన్నుల భారం ఎక్కువగా లేకుండా ప్రజారంజకంగా పరిపాలించాలని, అందుకు వారికి ఆరోగ్యం చేకూరాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నాను. స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి ఆత్మ కూడా ఆయనను దీవించాలని కోరుకుంటూ, ఉద్యోగ ఉపాధ్యాయులకి మంచి పి.ఆర్.సి.ని అందించి, తనదైన ముద్రని ఉద్యోగరంగంలో కూడా వెయ్యాలని కోరుకుంటున్నాను.

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి :- అధ్యక్షా, శ్రీ కొణిజేటి రోశయ్యగారు శాసన పరిషత్ సభా నాయకుడిగా ఉంటూ, ముఖ్యమంత్రిగా ఎన్నికైనందుకు వారిని అభినందిస్తున్నాను. వారికి అపారమైన అనుభవం ఉంది. గతంలో మేము యూనియన్ లీడర్లగా ఉన్నప్పుడు వారితో మాకు అనుబంధం ఉంది. ఇప్పుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు భవిష్యత్తులో ఆంధ్ర రాష్ట్ర అభ్యున్నతి కొరకు ఎటువంటి ఒడుదుడుకులు లేకుండా సవ్యంగా పరిపాలన సాగించేటటువంటి శక్తియుక్తులు భగవంతుడు ఇవ్వాలని ఆకాంక్షిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి :- అధ్యక్షా, డాక్టరు కానీ డాక్టరు రోశయ్య గారు, ముఖ్యమంత్రి కాను అనుకున్న ఆయన ముఖ్యమంత్రి అయినందుకు నిజంగా అభినందనీయులు. ఎందుకంటే ఆయన ఏనాడు ముఖ్యమంత్రి పదవిని కోరుకోలేదు. రాజశేఖర్ రెడ్డి గారికి సపోర్ట్ చేస్తూ ఆయనకి తల్లో నాలుకలాగా ఉంటూ వచ్చారు. రాజశేఖర్ రెడ్డి గారు కూడా రోశయ్య గారిని తండ్రిలాగా భావించారు. ఇందుకు ఒక ఉదాహరణ గతంలో కొంతమంది 13 రోజుల పాటు సమ్మె చేస్తుంటే రాజశేఖర్ రెడ్డి గారు ఇది వేరేదానికి దారి తీసే విధంగా ఉన్నది, దీనిని ఎలాగైనా ఆపవలసిందని అన్నప్పుడు రేపటి నుండి సమ్మె ఉండదని నేను అన్నాను. అప్పుడు నేను అన్ని సంఘాలకి నచ్చచెప్పి సమ్మె ఆపిస్తాను అని చెప్పినప్పుడు ఆయన నిజమా అని వెంటనే ఒక ఫోను కలిపారు. నేను ఆయన బహుశా ఢిల్లీకి ఫోను చేస్తున్నారనుకున్నాను. ఆయన రోశయ్య గారికి ఫోను చేసి, సమ్మె రేపటి నుంచి జరగదని, మోహన్ రెడ్డి నా దగ్గర ఉండి చెపుతున్నాడని అన్నారు. నేను చాలా సంతోషిస్తున్నానని రోశయ్యగారికి ఫోనులో చెప్పారు. అప్పుడు నాకు అర్థమైంది వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు తమ ఆనందాన్ని రోశయ్యగారితో పాలుపంచుకుంటారని అర్థమైంది. నేను రోశయ్యగారితో 30 సంవత్సరముల నుంచి సహవాసం చేస్తున్నాను. యునియన్ లీడరుగా ఆయనతో అనేకసార్లు పోరాడి సాధించుకున్నాను. వారు ఏదైతే కాదంటారో అది మాకు కావాలని ఆయనను ఒప్పించి, సమ్మె చేసి, అనేకరకాలుగా లబ్ధిపొందిన వారిలో ఉపాధ్యాయులుగా, జె.ఎ.సి. నాయకులుగా ఉన్నామన్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా

ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. అదేమిటంటే ఒక ఉద్యోగికి శిక్ష వేశారు, ఇంత శిక్ష వద్దన్నా అని విజ్ఞప్తి చేశాను. ఫైల్ వెళ్ళి పోయింది మోహన్ అని రోశయ్యగారు అన్నారు. కాదు ఎలాగైనా చెయ్యాలంటే అంత శిక్ష వద్దు కొంచెం కన్సిడర్ చెయ్యమంటే, మళ్ళీ తిరిగి ఫైల్ తెప్పించి, శిక్ష తగ్గించారు. ఆయనతో మాకున్న అనుబంధం అలాంటిది. అదే విధంగా వారు జె.ఎ.సి. లీడరుగా నేనున్నప్పుడు నాకు ఒక సహాయం చెయ్యాలని రోశయ్యగారు అన్నారు. నేను మీకు ఏవిధంగా సహాయం చేయగలను అంటే 10 లక్షల మంది ఉద్యోగులకు జీతాలు 31వ తారీఖు కాకుండా 1వ తారీఖు తీసుకునేలాగా వారిని ఒప్పించాలని అన్నారు. సార్ మీకు ఏం లాభమని నేనడిగితే, వేల కోట్ల రూపాయలు ఒకరోజు ప్రభుత్వం వద్ద ఉంటే ప్లస్ పాయింట్ అవుతుందని అన్నారు.

మ. 1.30

ఇది చేయాలి అంటే పోయి మీటింగ్ పెట్టి లెటరు తెచ్చి ఇచ్చాను. ఇప్పటికీ అదే నడుస్తుంది . 31వ తేది పోయి మొదటి తేదీని జీతాలు ఇచ్చే సిస్టం తెలుగుదేశం ప్రభుత్వం వచ్చేదానికంటే ముందునుండీ నడుస్తున్నది . నేను ప్లెయిన్‌గా పనిచేస్తాను. రాజకీయం నాకు తెలియదు . అంతే కాదు . నేను ఒకసారి వారితో ట్రైనులో వైజాగ్ వెళ్లడం జరిగింది . అపుడు అనేక విషయాలపైన ఆయనతో చర్చ జరిగినపుడు వారికి ఎంత నాలెడ్జి ఉన్నది అనేది తెలిసింది . ప్రతి సబ్జక్టు గురించి వీరు బాగా చెపుతారు . 1980-81 లో వారి స్పీచ్ కౌన్సిల్‌లో ఉందంటే గ్యాలరీలో కూర్చుని వారి మాటలు వినేవారం . వారి కంఠస్వరం, ఎదుటివారిని దెబ్బకొట్టడంలో ఆయనకు ఆయనే మొనగాడు . మౌనంగా ఉంటారు . గవర్నమెంట్‌ను కాపాడాల్సి వస్తే లేచి చాలా హార్ష్‌గా సమాధానం చెప్పి అవతల వారిని ఒప్పించే కెపాసిటి ఆయనకు భగవంతుడు వరంగా ఇచ్చాడు . లక్ష కోటి రూపాయల బడ్జెట్ పెట్టిన ఘనత ఆయనది . భారతదేశంలో 15 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు . ఒకసారి రెండుసార్లు పెట్టినవాళ్లే గల్లా ఎగరేస్తారు . సింపుల్‌గా ఉండి ఇన్ని కీలకమైన బాధ్యతలు నిర్వహించడమంటే సామాన్యమైన విషయం కాదు . కాంగ్రెస్ గవర్నమెంట్‌లో నచ్చనివక్తికి ఎడ్యుకేషన్, నచ్చినవారికి చీఫ్ మినిస్టర్, ఫైనాన్స్ మినిస్టర్ అధిష్టానం ఇచ్చే అలవాటు అప్పట్లో ఉండేదని అనుకునేవారం . ఆ కాలం వెళ్లింది. గతంలో ఉండేది . ఎడ్యుకేషన్ ఇస్తే ఇక అందులో నుండి ఆయన బయట పడేవాడు కాదు . యూనియన్లతో సరిపోయేది . ఇప్పుడు ఆ పద్ధతి లేదు కాబట్టి మా శ్రీధర్‌బాబు బాధపడాల్సిన అవసరం లేదు . ఫైనాన్స్ మినిస్టరంటే ఎంతో బాధ్యత ఉంటుంది . ముందు రోశయ్యగారి దగ్గరకు వెళితే ముందు పనిచేయడు. ఇంతకుముందు 22 శాతం ఐ ఆర్ రాజశేఖర రెడ్డిగారి ఆధ్వర్యంలో ఇచ్చారు . పిఆర్‌సి 16 శాతం వారి ఆధ్వర్యంలో ఇచ్చారు . మళ్లీ ఇపుడు పిఆర్‌సి లో ఎక్కువ శాతం వస్తుందని పది లక్షల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎంతో ఆశపడుతున్నారు . మీరు పిఆర్‌సి బాగా ఇస్తే చరిత్రలో నిలిచిపోతారు . నేను వేరే ఉద్దేశ్యంతో చెప్పడంలేదు . పది లక్షల మంది ఉద్యోగులే కాకుండా మీ దగ్గర పనిచేస్తున్న వెంకటేష్ కూడా వచ్చి సార్ ఎంత పెంచుతున్నాడు అని నన్ను అడుగుతున్నాడు . మీ దగ్గర పనిచేసే అటెండర్లు, సేవకులు, స్టాఫ్‌కు మంచిగా జీతాలు ఇప్పించాలని కోరుతున్నాను . నేను సెక్రటేరియట్‌కు పోతే పోలీసులు రానివ్వరు . ఎంత ఇప్పిస్తున్నారు 27 శాతం అంటే మరీ ఇంత అన్యాయమా ? అంటున్నారు . ఐదు సంవత్సరాలకు ఒకసారి ఇస్తారు కాబట్టి మంచిగా ఇవ్వండి, ఆపవద్దు నేను 20 సంవత్సరాలు జెఏసిలో లీడర్‌గా ఎన్నో సంఘాలకు సేవ చేశాను . రోశయ్యగారు ఒకసారి నాకు లెటరు

ఇచ్చి విజయవాడ పంపడం ఎన్నటికీ మర్చిపోలేదు . కొణతల రామకృష్ణా రెడ్డిగారితో పంపడం జరిగింది . ఆ విధంగా వారితో కలిసి పనిచేయడం కూడా జరిగింది . సార్ దగ్గరకు వెళితే ముందు కాదని అనడం, తరువాత ఆ ఫైల్ తెప్పించి వారిని బ్రతిమాలి చేయించడం మాకు వెన్నతో పెట్టిన విద్య . అందరి భార్య భర్తల ఇంటర్ డిస్ట్రిక్టు ట్రాన్స్‌ఫర్స్ చేయాలి అని అడిగితే వై ఎస్ ఆర్‌గారు చేసినారు. మీరు కూడా చేయండి అని చెప్పడం జరిగింది. చరిత్రలో పేరు సంపాదించాలంటే డ్యాషింగ్‌గా వెళ్లండి. మీకు ఎదురుండదనే విషయం మీ దృష్టికి తెస్తూ, దేవుడు, సార్‌కు మంచి ఆరోగ్యం ఇచ్చి, ఎంతో అనుభవం ఇచ్చారు. ఇంతటి అనుభవం ఉన్న వ్యక్తులు మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం , కొన్ని విచిత్ర పరిస్థితులలో ముఖ్యమంత్రిగా రావడం, వై ఎస్‌ఆర్ గారు మరణించిన లోటు భర్తీ చేయడం అనేది సామాన్యమైన విషయం కాదు . ఆయన లాగా నవ్వడం, పంచెకట్టడం, నిర్ణయాలు తీసుకోవడం ఎవరితోను అయ్యేది కాదు . రోశయ్యగారు కొంతవరకు తీర్చేశక్తి, యోగ్యత ఉన్న మనిషి . ఎల్లప్పుడూ వారికి ఉపాధ్యాయులు, ఉద్యోగుల అభినందనలు, సన్మానాలు ఉండాలని కోరుకుంటున్నాను. రోశయ్యగారికి అసెంబ్లీ, కౌన్సిల్ రెండు కంళ్లు లాగా చూడాలి . ఇది మన స్టైల్‌కు తగినట్లుగా లేదు. పాత బిల్డింగుకు పంపితే రాజ్యసభ, లోక్‌సభలాగా ఉండి, స్టాఫ్‌తో కూడా ఎటాచ్‌మెంట్ ఉంటుంది . ఎంఎల్‌సి ముఖ్యమంత్రి అయ్యారు అంటే మేము కూడా ముఖ్యమంత్రి అయినట్టే స్టైల్ కొడతాము. మా దగ్గర నుండి ముఖ్యమంత్రి అయ్యారు, తమాషా చేస్తున్నావా అంటే, ఎటువంటి వాడైనా లైన్‌లోకి వస్తాడు . పాత బిల్డింగులోకి కౌన్సిల్‌ను ఇక్కడ నుండి అక్కడకు మార్చితే బాగుంటుందనే విషయం మీదృష్టికి తెస్తూ, వారికి భగవంతుడు మంచి ఆరోగ్యం ఇచ్చి ఈ రాష్ట్రానికి మంచి పరిపాలన ఇవ్వాలనీ, రోశయ్యగారు పదికాలాల పాటు చల్లగా ఉండాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

మిస్టర్ ఛైర్మన్ : సి.ఎం. కార్యాలయపు స్టాఫ్‌మెంబరు పిఆర్‌సి విషయం మోహన్ రెడ్డి గారి దగ్గర అడిగారని చెప్పారు. స్టాఫ్ మెంబర్స్ ఎవరైనా ఎవరి హద్దులో వారుండాలనేది వారి దగ్గర నేర్చుకోవాలి. ఇది చాలా అనుభవం మీద చేసే పని . ఇది మనం వారి దగ్గర చూచి నేర్చుకోవాలి . ఇది మీరు చెప్పినదాంట్లో నచ్చిన సారాంశం . అలాగే ఏదో ఛైర్మన్ దగ్గర ఉన్నామని అంతా చేయకూడదు . ఎవరి హద్దులో వారుండాలని మనం నేర్చుకున్న అనుభవం .

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఈరోజు మన కౌన్సిల్ సభ్యులైన పెద్దలు , గౌరవనీయులు రోశయ్యగారు ముఖ్యమంత్రి అయిన సందర్భంలో అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ, మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . పెద్దలు గీతారెడ్డిగారు శాసనసభలో నాయకురాలుగా ఎంపిక అయిన సందర్భంగా వీరిద్దరూ, అనుభవం కలిగినవారు, రాజకీయంగా అపారమైన అనుభవం ఉంది . ముఖ్యంగా రోశయ్యగారు ముఖ్యమంత్రిగా, చాలా సంక్లిష్టమైన సమయంలోనైనా, ఎవరూ వూహించని విధంగా ఎన్నికైన పరిణామాల నేపథ్యంలో వారు బాధ్యతలు స్వీకరించారు . ఆ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారని ప్రజలలో విశ్వాసం ఉంది . రాజశేఖర రెడ్డిగారు మరణించిన తరువాత ఎవరు ముఖ్యమంత్రిగా వస్తారా అని ప్రజలలో కూడా ఉత్కంఠ నెలకొన్న పరిస్థితిలో అనుభవం ఉన్న పెద్దలు రోశయ్యగారు ఉన్నారు కదా అనే చర్చ సాధారణంగా ప్రజలలో వచ్చింది . వివిధ రాజకీయపార్టీలలో సానుకూలమైన స్పందన వచ్చింది . ఇది ఒక మంచి వాతావరణం . దానికనుగుణంగా వారు పనిచేస్తారనే విశ్వాసం మాకు ఉంది .

మ. 1.40

రాజకీయ పార్టీలే కాదు, అన్ని వర్గాల ప్రజలూ ఆ విధమైన భావనలోనే వున్నారు. ఆ విధంగానే రోశయ్యగారు తన బాధ్యతలను నిర్వహించాలని మేము కోరుతున్నాము. ముఖ్యంగా రాష్ట్రంలో మనకు చాలా సంక్లిష్టమైన పరిస్థితులు వున్నాయి. కరవు, వరదలు, తెలంగాణా సమస్య, విద్యార్థుల ఆత్మహత్యలు – ఇట్లా అనేకరకాలైన జటిలమైన సమస్యలు వున్నాయి. ఈ సమస్యలను సవాలుగా తీసుకోవలసిన అవసరం వుంది.

అన్నిటి కంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే, బడ్జెట్ సమావేశాల సందర్భాలలోనూ మేము తెలియజేసాము. నిధులు సమకూర్చుకోవడానికి అనేక అవరోధాలు వున్నాయి. లక్ష కోట్ల రూపాయల నిధులను సమకూర్చుకోవడం చాలా కష్టమని చెప్పిన విషయం వాస్తవమనే పరిస్థితి కూడా ఇప్పుడు వుంది. రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నా కూడా ఈ ఇబ్బందులు తప్పేవి కావు. కాని ప్రజలలో ఇంకొక రకమైన భావన వచ్చే అవకాశం వుంది.

వివిధ సంక్షేమ పథకాలను అమలు చేసే విధంగా చర్యలను చేపట్టవలసిన బాధ్యత వుంది. రాజశేఖర రెడ్డి గారు వున్న సందర్భంలో కూడా మా అభిప్రాయాలను చెప్పాము. సద్విమర్శలను చేసాము. వారు చేసిన మంచిని మెచ్చుకున్నాము, లోపాలను ఎత్తిచూపాము. అయితే రోశయ్య గారికి పరిపాలనానుభవం వుంది, రాజకీయానుభవం వుంది. అదే సందర్భంలో కాంగ్రెస్ పార్టీ విధానాల మీద మా విమర్శ ఆధారపడి వుంటుంది. ముఖ్యమంత్రి ఎవరైనా విధానాలు అవే కొనసాగుతాయని మేము అనుకుంటున్నాము. కాకపోతే కొన్ని తేడాలు వుండవచ్చు. మాట్లాడేటపుడు, రిసీవ్ చేసుకునేటపుడు, సమస్యలను తెలుసుకునే చోట్ల, సమస్యలను పరిష్కరించి సంతృప్తి పరిచే చోట్ల కొన్ని తేడాలు వుంటాయని అనుకుంటున్నాను.

మా వైపు నుంచి మా సహాయం మేము చేస్తాము. భవిష్యత్తులో ప్రజల కోసం ప్రజల కోరిక మేరకు ప్రజల అభిమానాన్ని సంపాదించుకోవాలని, ఆ విధంగా కృషి చేయాలని రోశయ్య గారిని కోరుకుంటూ, రోశయ్య గారికి, శ్రీమతి గీతారెడ్డి గారికీ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఇంత వరకు మాట్లాడిన సభ్యులందరూ వెల్లడించిన అభిప్రాయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మన కౌన్సిల్‌లో వుండి, మన కౌన్సిల్ గౌరవాన్ని పెంచుతూ, సభా నాయకుడిగా వుంటూ ముఖ్యమంత్రి కావడం మనకందరికీ సంతోషకరమైన విషయం . వారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి, సిఎల్‌పి లీడర్‌గా ఎన్నికైన మధ్య కాలంలో పత్రికలలో ఎన్నో వార్తలు వచ్చినా వారు తొణకకుండా వారి పని వారు చేసుకుంటూ పోయారు. వరదలు వచ్చినపుడు అన్ని వర్గాల వారి సహకారం తీసుకుని ఆ కార్యక్రమం నిర్వహించారు. 1956వ సంవత్సరం నుంచీ వున్న సంఘటనలను చూస్తే అప్పటి నాయకులు, ముఖ్యమంత్రులు వ్యవహరించిన తీరు ఏ విధంగా వుండేదంటే, ఈ రాష్ట్రం అన్ని పార్టీల వారిదీ, అందరిదీ అని అన్ని పార్టీల వారినీ కలుపుకునిపోయిన పరిస్థితి వుండేది. ఇది నాది, వీరు నా వారు, వారు నా వారు కాదు అని, నేను పవర్‌లో వున్నాను కాబట్టి నా ఇష్టం అని పాత తరం వారు వ్యవహరించలేదు. రోశయ్య గారు కూడా పాత తరం వారు కాబట్టి, సమస్య ఏమొచ్చినా, అదే రకమైన పద్ధతిలో అది చిన్నదైనా, పెద్దదైనా అందరినీ సంప్రదించి చేస్తారని భావిస్తున్నాను.

రోశయ్య గారితో నాకు 20 సంవత్సరాల పరిచయం వుంది. వారు ఇప్పుడు రెండు రకాలైన పాత్రలను పోషించాలి. ఒకటి ఆర్థిక మంత్రిగా వ్యవహరించాలి, ఇంకొక పాత్ర, ముఖ్యమంత్రిగా వ్యవహరించాలి. ఆర్థిక మంత్రిగా వ్యవహరించడం అంటే ఒక రకంగా అది కష్టం . ముఖ్యమంత్రిగా వ్యవహరించడం అంటే, అందులో రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్న తరువాత చాలా కష్టం . మరి రెండింటినీ మేళవించుకుని, విద్య, వైద్యం, సంక్షేమ రంగాలు వచ్చినపుడు కేవలం డబ్బుతోనే కాకుండా మానవీయ కోణాన్ని, సమాజ కోణాన్ని దృష్టిలో వుంచుకుని వ్యవహరిస్తూ, కౌన్సిల్‌కు గౌరవం తీసుకువస్తారని భావిస్తున్నాను. రోశయ్య గారిని అభినందిస్తూ, అట్లాగే గీతారెడ్డి గారిని కూడా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, రోశయ్య గారు ఈ రోజు ఈ సభ నుంచి ముఖ్యమంత్రి అయినందుకు ఈ అభినందనల తీర్మానాన్ని ప్రవేశపెట్టిన దాడి వీరభద్రరావు గారిని అభినందిస్తున్నాను. అన్ని పార్టీల వారూ రోశయ్య గారికి శుభాకాంక్షలు చెప్పినందుకు చాలా సంతోషంగా వుంది. వారిదీ గుంటూరు, మాదీ గుంటూరు. వారిదీ తెనాలి, మాదీ తెనాలి.

(సభలో నవ్వులు)

అంతే కాకుండా గీతారెడ్డి గారు ఈ రోజు ఫ్లోర్ లీడర్ అయ్యారంటే చాలా గర్వంగా వుంది. ఒకప్పుడు మేము కొలీగ్స్‌మి. ఇప్పుడు పార్టీలు మారి వుండవచ్చు.ముఖ్యమంత్రిగా రాజశేఖర రెడ్డి గారు ఒక ఒరవడిని సృష్టించి, మహిళలకు గౌరవం ఇచ్చే విధంగా సబితా ఇంద్రారెడ్డి గారిని హోమ్ మినిస్టర్‌గా నియమించి ఒక మంచి పద్ధతికి శ్రీకారం చుట్టారు. రోశయ్యగారు కూడా ఒక ఫ్లోర్ లీడర్‌గా గీతారెడ్డి గారిని నియమించడం చాలా మంచిది. రోశయ్య గారికి వున్న క్వాలిఫికేషన్లకు ఇది అదనంగా యాడ్ అయింది. గీతారెడ్డి గారికి కూడా ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

రోశయ్య గారు పిసిసి అధ్యక్షులుగా వున్నపుడు నేను మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా వున్నాను. వారు ఫైనాన్స్ మరియు శాసన సభా వ్యవహారాల మంత్రిగా వున్నపుడు, నేను గవర్నమెంట్ చీఫ్ విప్‌గా వున్నాను. రోశయ్య గారు తెనాలిలో పుట్టారు. వారికి సంబంధించిన ఎవరూ చెప్పని రెండు విషయాలు చెబుతాను.

చెన్నారెడ్డి గారు వున్నపుడు, జనార్ధన రెడ్డి గారు వున్నపుడు, కోట్ల విజయభాస్కర రెడ్డి గారు వున్నపుడు వారిని మెప్పించి పని చేసిన ఘనత రోశయ్య గారిదని అందరికీ తెలుసు. ఆ తరువాత రాజశేఖర రెడ్డి గారి దగ్గర కూడా పనిచేసారు. తెలుగుదేశం వారికి రోశయ్య గారంటే చాలా కోపం . ఎందుకంటే మా మీద ఎప్పుడూ ఎదురు దాడికి దిగుతూ వుండేవారు. అధికారంలో వున్నపుడు, లేనపుడు కూడా, ఇందాక పద్మరాజు గారు చెప్పినట్లుగా అధికార ప్రతినిధిగా వున్నపుడు కాని, పిసిసి అధ్యక్షులుగా వున్నపుడు కాని, మంత్రిగా వున్నపుడు కాని, తెలుగుదేశం శాసన సభ్యుల మీద కాని, మా లీడర్ల మీద కాని ఎదురుదాడి చేస్తుండేవారు. కాబట్టి వారి మీద కోపం వుంటుంది. వారిని ఎందుకు మేము విమర్శించలేకపోతున్నామంటే, ఈనాడు ముఖ్యమంత్రిగా ఆయనకు మంచి పేరు వుంది, నీతి నిజాయితీలు వున్న వ్యక్తిగా ఆయనకు మంచి పేరు వుంది, కార్యదీక్షా పరుడిగా, అనుభవం కలిగిన వ్యక్తిగా, ఒక పెద్ద మనిషిగా ఉన్నారు. కాబట్టి మేము ఏమీ అన లేక పోతున్నాము.

దానికి కారణమేమిటంటే, ఈవాళ ఆయన ఆచి తూచి అడుగు వేయడమే కాకుండా ఆయన పెను సవాళ్లను ఎదుర్కొంటున్నారు. కాబట్టి ఒక ప్రతిపక్ష పార్టీగా సహకరించవలసిన బాధ్యత మామీద కూడా వుంది. రాజశేఖర రెడ్డి గారి మరణానికి మేమందరమూ కూడా బాధ పడుతున్నాము. రోశయ్య గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత రాజకీయమైన సవాళ్లు వచ్చాయి. వాటిని నిలదొక్కుకుని – అది సోనియా గాంధీ గారి వల్ల కావచ్చు, శాసన సభ్యులు, మంత్రుల ఓర్పు కావచ్చు, రోశయ్య గారి నేర్పు కావచ్చు – ఏది ఏమైనా ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగడమనేది అభినందించదగ్గ విషయం .

అంతకు ముందు వరదలు వచ్చాయి, దానిని ఎదుర్కొన్నారు. ఎప్పుడూ ఏ ముఖ్యమంత్రికీ ఇన్ని ఫండ్స్ ఇవ్వలేదు. రాజకీయాలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా, ఇతర దేశాల నుంచి ఫండ్స్ ముఖ్యమంత్రి సహాయ నిధికి వచ్చాయి. ఆ సవాలును ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఈ సవాలు వచ్చింది. మనమందరం కూడా కలిసికట్టుగా ఎదుర్కోవలసిన అవసరం వుంది, ఆయనకు సహకరించవలసిన అవసరం వుంది.

ఇక్కడ ఒక్క విషయం చెప్పి సెలవు తీసుకుంటాను. చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు, నేను గవర్నమెంట్ చీఫ్ విప్‌గా వున్నపుడు, రోశయ్య గారు ఫైనాన్స్ మినిస్టర్‌గా వున్నపుడు, ముఖ్యమంత్రి మారే పరిస్థితులు వచ్చినపుడు చాలా మంది అనుకున్నారు. ఒక ముఖ్యమంత్రి దగ్గర చేసిన వారిని ఇంకొక ముఖ్యమంత్రి దగ్గర తీసుకోరని. కొన్ని రాజకీయ ఇబ్బందులు వచ్చాయి, అవి చెప్పకూడదు. అవి ఎవరు చేసారో తెలుసు, చెప్పకూడదు. నలుగురైదుగురు సీనియర్ మంత్రులను కూడా తీసుకోలేదు. మళ్లీ మూడు మాసాలకు జనార్ధన రెడ్డి గారు వారిని మంత్రిగా తీసుకున్నారు, ఎవరి రికమండేషనూ లేదు.

దానికి కారణం ఏమిటంటే, ఈయనకు మంత్రి పదవి వున్నా లేకపోయినా, గవర్నమెంటు తరఫున మాట్లాడారు. నేను ఎందుకు ఈ ప్రభుత్వాన్ని సమర్ధించాలి అని అనుకోలేదు. గీతారెడ్డి గారు, కన్నా లక్ష్మీనారాయణ గారు, ఇంకా మన వాళ్లందరూ సాక్ష్యం వున్నారు. పార్టీ అధిష్టానానికి కట్టుబడిన వ్యక్తిగా, క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా ఆయనకు చాలా పేరుంది. రోశయ్య గారికి చాలా కోపం, అయినా ఎవరినీ ఎప్పుడూ తూలనాడని వ్యక్తి. గవర్నమెంటులో వున్నా లేకపోయినా ప్రభుత్వం తరఫున పోరాడిన వ్యక్తి, గవర్నమెంటు లేకపోయినా పనిచేసిన వ్యక్తిగా పెద్ద మనిషిగా, గుండె ఆపరేషను చేయించుకుని కూడా యువకులకు ఏ మాత్రం తీసిపోని విధంగా పని చేసిన వ్యక్తిగా అధిష్టానం వద్ద వారికి గుర్తింపు వుందని అనుకుంటున్నాను.

మ. 1.50

కాంగ్రెస్ పార్టీలో 15 సంవత్సరాలు ఉన్న వ్యక్తిగా నేను చెప్పగలుగుతున్నాను. ఆ విధంగా రోశయ్యగారు మళ్లీ మంత్రిగా కొనసాగారు. తరువాత జనార్ధనరెడ్డిగారు మారారు. తరువాత విజయభాస్కరరెడ్డిగారు ఉన్నప్పుడు ఈసారి తీసుకోరని అన్నారు. అప్పుడు ఆటంకాలు వచ్చాయి, అప్పుడు మళ్లీ మంత్రిగా వారు కొనసాగారు. ఈసారి రాజశేఖరరెడ్డిగారు చనిపోయిన తరువాత ఎవరు ముఖ్యమంత్రి అనే క్లిష్టపరిస్థితిలో వారు ముఖ్యమంత్రి అయ్యారు. ఏది ఏమయినా వాస్తవం, అనుభవం కలిగిన వ్యక్తిగా పెను సవాళ్లను ఎదుర్కోవలసిన వ్యక్తిగా వారున్నారు. ఆర్ధిక పరిస్థితులు ఉన్నప్పుడు లోటు బడ్జెట్ ఉన్నప్పుడు, ఈ రోజు ఉన్న పరిస్థితుల్లో సక్రమంగా పని చేయాలంటే ప్రతిపక్షాల నుండి ఇబ్బందులు, విమర్శలు లేకుండా

ఉండాలంటే అందరి సహకారంతో ఇటువంటి వరదలు, రాజకీయ అలజడులు, ప్రాంతీయ తత్వాలు, విభజన రావాలని కోరుకునే పరిస్థితుల్లో కూడా ఆచి, తూచి అడుగు వేస్తున్నారు. ఈ విధంగా మంచి ముఖ్యమంత్రిగా తెనాలి వాసిగా, గుంటూరు వాసిగా వారు ముందుకు సాగుతున్నారు.

ఒక చిన్న విషయం ఈ సందర్భంగా చెప్పదలిచాను. నర్సరావుపేట పార్లమెంట్ సీటుకి నామినేషన్ వేయవలసిందిగా అధిష్ఠానం ఆదేశాలు వచ్చినప్పుడు, నేను వినుకొండ నుండి ఎన్నికై గవర్నమెంట్ విప్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను. వారిని నామినేషన్ వేయనియ్యకుండా రాళ్లతో దాడి చేయడం జరిగింది. పూల కుండీ విసిరారు. వారిని తరిమారు. ఆ సందర్భంలో వారు తల దించుకుని వెళుతున్నారు. నేను వారికి అప్పుడు ఎదురై అధిష్ఠానం నుండి ఆదేశాలువచ్చాయి, నామినేషన్ వేయండని చెప్పడం జరిగింది. కన్నా లక్ష్మీనారాయణగారు, మహమ్మద్ జానీగారు కూడా అక్కడ ఉన్నారు. అప్పుడు వారు పాపం, వెనుకకువచ్చి నామినేషన్ వేయడం జరిగింది. వారు అప్పుడు పార్లమెంట్ సభ్యులుగా గెలిచారు. ఎందుకు చెబుతున్నానంటే, వారికి అంత సహనం, నేర్పు, ఓర్పుఅని చెబుతున్నాను. అందుకే ఇప్పుడు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. వారు ప్రజలకు ఏ మాత్రమూ వ్యతిరేకంగా పరిపాలన చేసినా మేము విభేదిస్తాము. ప్రజలకు అనుకూలంగా ఖచ్చితమైన మంచి నిర్ణయాలు తీసుకుంటే ఖచ్చితంగా వారికి సహకరిస్తామని తెలుపుతూ, వారికి భగవంతుడు ఆయురారోగ్యాలను ఇవ్వాలని కోరుతూ, నాకు మాట్లాడడానికి ఈ అవకాశం ఇచ్చినందుకుగాను తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, మా లీడర్ ఆఫ్‌ది అపోజిషన్ దాడి వీరభద్రరావు గౌరవ ముఖ్యమంత్రిగా శ్రీ రోశయ్యగారు ఎన్నిక కావడంపట్ల వారికి అభినందనలు తెలుపుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. నాకు చాలా సంతోషంగా ఉంది. రోశయ్యగారు అపారమైన అనుభవజ్ఞులు. కార్యదీక్షాపరులు. అనునిత్యం సేవ చేయాలనే భావన ఉన్న వ్యక్తి శ్రీ రోశయ్యగారు. మొన్నటిసారి ఎంఎల్‌సి., నామినేషన్స్ వేసేప్పుడు యాదృచ్ఛికంగా వారితో కలిసి వేయడం జరిగింది. వారు కూడా ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉంటూ, ఎంఎల్‌సిగా నామినేషన్ వేయడం జరిగింది. నేను వారితో వేస్తున్నానని ఎంతో సంతోషించాను. ఎంతో మహోన్నతమైన వ్యక్తి , మంత్రిగా ఉంటూ, కౌన్సిల్ మెంబర్‌గా నామినేషన్ వేశారు. నిజంగా కౌన్సిల్ గౌరవం పెరిగిందని భావించడం జరిగింది. ఇంతకుముందు రెండు సంవత్సరాలు కౌన్సిల్‌కి లీడర్ లేకుండా ఉండింది. వారు కౌన్సిల్ మెంబర్ అయిన తరువాత లీడర్ ఆఫ్‌ది కౌన్సిల్‌గా రోశయ్యగారిని అప్పటి ముఖ్యమంత్రి నియమించడం జరిగింది. ఈ విధంగా ఈ రోజు కౌన్సిల్‌కి ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది. ఇప్పటికి కూడా చాలా మంది ఎంఎల్‌సి అంటే ఏమిటి అని అడిగే పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితిలో అంటే ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు దివంగతులు కావడంవల్ల ఈ రోజు కౌన్సిల్ నుండి ఉన్న రోశయ్యగారు ముఖ్యమంత్రిగా కావడం సంతోషించదగ్గ విషయం. కౌన్సిల్‌కే గౌరవం దక్కింది. ప్రతీవారు ఎంఎల్‌సి అంటే ఏమిటని అడిగితే, అప్పుడు రోశయ్యగారు ఎంఎల్‌సిగా ఉంటూ ముఖ్యమంత్రిగా అయ్యారని కూడా చెప్పవచ్చు. సెప్టెంబర్ 1వ తేదీన అప్పుడు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు ఈ కౌన్సిల్ సమస్యలన్నింటి మీద ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయాన్ని సేకరించి చాలా సేపు సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ కౌన్సిల్ ఏ విధంగా ముందుకు సాగాలని మాట్లాడుతూ, చాలా ప్రామిసెస్ చేశారు. రోశయ్యగారు నాటి సాయంత్రం సమావేశానికి ఇక్కడ వచ్చారు. అప్పుడు కూడా మాట్లాడడం జరిగింది. వారిని కూడా మేమంతా వేడుకున్నాము. కౌన్సిల్‌కి ప్రాధాన్యత వచ్చే విధంగా ఈనాడు వీరు ముఖ్యమంత్రి అయ్యారు. ఆ విధంగా రోశయ్యగారి వల్ల కౌన్సిల్‌కే ప్రాధాన్యత సంతరించుకుంది. రానున్న రోజులలో లోక్‌సభ, రాజ్యసభ ఎలా ప్రాధాన్యతను సంతరించుకున్నాయో

ఆ విధంగా, ఇక్కడ కూడా శాసనసభ, శాసన పరిషత్తు ప్రాధాన్యతలను సంతరించుకోవాలని కోరుతున్నాను. రోశయ్యగారికి భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు ఇవ్వాలనీ, వారు ఇంకా డైనమిక్‌గా ముందుకు సాగిపోవాలనీ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి : ఈ కౌన్సిల్ నుండి డా.రోశయ్యగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినందుకుగాను వారికి ధన్యవాదాలు తెలుపుతూ, ఈ కౌన్సిల్‌కి గౌరవాన్ని కల్పించినందుకుగాను మనఃస్ఫూర్తిగా వారికి అభినందనలు తెలుపుతున్నాను. వారి పరిపాలనలో మంచితనం చోటుచేసుకుంటుందని చాలా మంది చెప్పడం జరిగింది. వారు ముఖ్యమంత్రి అయిన తరువాత మొట్టమొదటిసారి క్యాబినెట్ సమావేశంలో మనం అధికారంలో ఉన్నాము, మనకున్న బాధ్యతలను ఖచ్చితంగా నిర్వర్తించాలనీ, ప్రతిపక్షాలు దాడి చేస్తే అధికార పక్షం దాడి చేయవద్దనీ, సమాధానం చెప్పాలని అన్నందుకుగాను వారిని మరొకసారి మనఃస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. చాలా మంది అనేక విషయాలు మాట్లాడారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంయమనం పాటించి మంచి సమాధానం చెప్పే మంచి వ్యక్తిగా వారు ఉన్నారు. ఈ ప్రభుత్వాన్ని వారు చక్కగా నడపాలనీ, కౌన్సిల్‌కి ఇంకా గౌరవం దక్కేలా చేయాలని కోరుతూ రాబోయే రోజులలో కౌన్సిల్ వారికి మంచి పేరు తెచ్చేలా చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిద్ధా రాఘవరావు (అసెంబ్లీ) : గౌరవ పెద్దలు శ్రీ కె. రోశయ్యగారు ఈ రోజు మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన తరువాత కౌన్సిల్‌కి రావడం అందుకుగాను వారికి తమ ద్వారా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. వారు అపార అనుభవం ఉన్న వ్యక్తి. గొప్ప పార్లమెంటేరియన్. ఎంఎల్ఏ., ఎంఎల్‌సిగా గెలుపొందారు. కౌన్సిల్ నుండి వారు రావడం మనందరికి గర్వ కారణం. భవిష్యత్తులో వారు మంచి పరిపాలనను అందిస్తారని ఆశిస్తూ, భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు అందించాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ (కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, పెద్దలు, పూజ్యులు రోశయ్యగారు శాసన మండలి నుండి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి అభినందనలు తమ ద్వారా తెలియచేస్తున్నాను. ఆ భగవంతుడు వారికి మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రానికి చెందిన మన రోశయ్యగారు గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కడం గర్వించదగ్గ విషయం. ఫైనాన్స్ మినిస్టర్ అంటేనే " ది బెస్ట్ ఫైనాన్స్ మినిస్టర్" రోశయ్యగారని ఒక ఐఏఎస్., అధికారి చేసిన వ్యాఖ్యలాగా, చీఫ్ మినిస్టర్ అంటేనే " ది బెస్ట్ చీఫ్ మినిస్టర్" రోశయ్యగారని చెప్పేట్లుగా పేరు తెచ్చుకోవాలని భగవంతుడిని ఆ విధంగా శక్తి ప్రసాదించాలని కోరుతున్నాను. నేను ఎంఎల్‌సి అయిన తరువాత తొలిసారి ఈ సభలో వచ్చినప్పుడు, నాకు అంతకుముందు రాజకీయాలతో సంబంధం లేదు. ఈ సభలో శాసనమండలి సభ్యులంతా ఎలా ఉండాలనీ, ఎవరి వద్ద అన్నీ నేర్చుకోవాలన్నప్పుడు రోశయ్యగారని ఈ సభలో చాలా మంది ప్రస్తావించడం జరిగింది. అప్పటి నుండి అంటే రెండున్నర సంవత్సరాలు నేను ముఖ్యమంత్రిగారిని ఏ పని అడగలేదు. ఈ రోజే ప్రధానంగా మొట్టమొదటిసారిగా రోశయ్యగారిని ఒక కోర్కె కోరాను. తక్కువ ఖర్చుతో క్రైమ్ రేట్ తగ్గిస్తే అందరూ శాంతిగా, ఆనందంగా జీవించడానికి రాజకీయాలకు అతీతంగా ఒక మంచి నిర్ణయంతో ఒక మంచి మార్పు తీసుకురావడానికి చేసే ప్రయత్నంఅని చెబుతూ, దయచేసి మీరు చేయండని చెప్పాను. ఈ రాష్ట్రంలో కోటి మంది పైన పిల్లలు ఉన్నారు. వారంతా శాంతియుతంగా, ఆనందంగా జీవించడానికి పరస్పరం సోదరభావంతో జీవించడానికి కావలసిన చక్కని కరికులంని, ఒక సిస్టంని రాష్ట్రంలో ప్రవేశపెట్టి, యావత్

భారతదేశానికి ఆదర్శం అయ్యేటట్లుగా చేయాలనీ, నాన్ పొలిటికల్‌గా తీసుకురండని చెప్పడం జరిగింది. వారు భక్తి, భావన ఉన్న వ్యక్తి. అందరూ గౌరవించే వ్యక్తి. గ్రాడ్యుయేట్ ఎంఎల్సీగా నేను ఉన్నాను. 20 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు కాబోయే కోటి మంది గ్రాడ్యుయేట్లు సంతోషంగా ఉంటుంది. అటువంటి మంచి కార్యక్రమం ఈ మధ్య శాసనమండలి ఛైర్మన్ చక్రపాణిగారి సమక్షంలో రెండు లక్షల మందితో ప్రమాణం చేయించాము. అందరూ శాంతిగా జీవిస్తామని చెప్పాము.

మ. 2.00

రెండు లక్షల మందితో చేయించిన ప్రమాణాన్ని మీరు ఒక కోటి మందితో రోజూ ఒకసారి చేయించి, ఒక మంచి సిస్టంను డెవలప్/ఇంట్రొడ్యూస్ చేయవలసిందిగా ఆ గురూజీ తరపున, శాసనమండలి ఛైర్మన్ తరపున, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీల తరపున , 20 లక్షలకు పైగా వున్న గ్రాడ్యుయేట్స్ తరపున, కోటిమందికి పైగా రాబోయే గ్రాడ్యుయేట్స్ తరపున మొదటి కోరికగా కోరుతున్నాను. మిగతా కోరికలన్నీ మీరు నాకు మరొకసారి అవకాశం ఇచ్చినపుడు కోరుతాను.

డాక్టర్ కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఏ నాయకుని విజయం సమయంలో అభినందించడానికి మనం సన్నద్ధమవుతున్నామో, ఆ నాయకుని నుంచి కొన్ని అంశాలైనా నేర్చుకుంటే అదే ఆయనకు నిజమైన అభినందన. అందుకొరకు సమున్నతమైన ప్రమాణాలు గల పార్లమెంటేరియన్ అయిన రోశయ్య గారిలో వున్న లక్షణాలలో పది శాతం మనమందరమూ నేర్చుకుంటే ఈ సభ యొక్క గౌరవం వందల, వేల రెట్లు ఇనుమడిస్తుంది. అందుకు మనం ప్రయత్నించాలని నా మొదటి విజ్ఞప్తి. అదే మనం రోశయ్యగారికి ఇచ్చే నిజమైన అభినందన.

రాజకీయాలలో వున్న వాళ్ల వ్యక్తిగత జీవితం ప్రజాజీవితంతో కలిసిపోయి ఉంటుంది. మనకు తెలుసు, ఒక ఎమ్మెల్యే గారి కొడుకు వీరంగం సృష్టిస్తున్నాడని పేపర్లలో, టివిలలో చూస్తున్నాం. కానీ ఎప్పుడైనా ఈ ముఖ్యమంత్రిగారి కుటుంబ సభ్యులు సినిమా హాలులో, మార్కెటులో కలిస్తే – మీకు చెబితే తప్ప వాళ్లు ముఖ్యమంత్రిగారి కుటుంబ సభ్యులని గుర్తించలేరు. ఈరోజు ముఖ్యమంత్రిగానే కాదు, ఒక ఇరవై ఏళ్లుగా మంత్రిగా వున్న వ్యక్తి కుటుంబ సభ్యులను అసలు ఎవ్వరూ గుర్తుపట్టలేరు. ఆ రకంగా వ్యక్తిగత జీవితానికి, ప్రజాజీవితానికి చాలా స్పష్టంగా విభజన గీత గీసి ఆ రకంగా కుటుంబ సంస్కారాన్ని పెంపొందించడం ఆయన, ఆయన కుటుంబ సభ్యుల ప్రత్యేకత . అతి సన్నిహితంగా తెలిసిన, చూసిన వ్యక్తిగా చెబుతున్నాను.

ఈరోజు ఒక చిన్న పదవి వస్తేనే గర్వం పెరుగుతుంది. కానీ ఈ స్థాయికి వచ్చినప్పటికీ కూడా వినమ్రత వీడని వ్యక్తి ఆయన . నా అభిప్రాయం ఏమంటే, సమాజంలో ప్రస్తుతం వున్న విలువలు అంగీకరించని స్థాయిలో ఎక్కువ వినమ్రత రోశయ్యగారికి వుంది. రోశయ్యగారు పదేపదే అంటుంటారు – నేను అలా పరుగులు తీయలేను, నాకు అంత ధైర్యం లేదని చెబుతుంటారు. సార్, మీరు ఆల్‌రెడీ పరుగులు తీస్తున్నారు, ధైర్యం ప్రదర్శిస్తున్నారు. మీరు అలాగే అంటూవుంటే ఏ ధైర్యం లేని వాడు నాకు ధైర్యం వుందని అంటాడు. అందుకని దయచేసి అలా అనకండి. మీకు ధైర్యం, సాహసం వుంది. ఇప్పటివరకు చూపిన వినమ్రత చాలు సార్. సమాజం అంతకంటే ఎక్కువ ఒప్పుకోదని నా విజ్ఞప్తి.

ముఖ్యమంత్రి రోశయ్యగారిలో వ్యక్తిగత సౌశీల్యత వుంది. తనకన్నా చాలా చిన్నవారిని కూడా గౌరవించే సంస్కారం ఆయనది. దాన్ని తెచ్చుకునే ప్రయత్నం నేను చేయను. అది నాకు చేతకాదు. నాకు మొదటిసారి రెండేళ్లు (ఎమ్మెల్సీ టెర్మ్) వచ్చినపుడు రోశయ్యగారు ఫోను చేసి – నాగేశ్వర్‌గారూ, ఆరేళ్లు సభలో ఉండవలసిన మనిషివయ్యా, మళ్లీ గెలుస్తావు గానీ చాలా cumbersome process అని అభిమానం చూపారు. మీకు తెలుసు, 2009 లో రోశయ్యగారు ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేయవలసిన సమయంలో నేను ప్రమాణస్వీకారం చేయాలి. పెద్దాయన వెళ్లిపోయిన తర్వాత వచ్చి చేద్దాంలే, ఒక గంట తర్వాత చేద్దాంలే, మనకెందుకు పెద్దాళ్లతో అని నేను ప్రక్కకు పోయాను. అప్పుడు మీరు(ఛైర్మన్) నాకు ఫోను చేశారు. మీ ప్రమాణస్వీకారానికి అటెండ్ కావడానికి రోశయ్యగారు 45 నిముషాలుగా వెయిట్ చేస్తున్నారని. అంతటి గొప్ప సంస్కారం అలవరుచుకోవడం చాలా కష్టం. అందులో కొంత శాతమైనా అలవరచుకోవడానికి ప్రయత్నం చేయవచ్చు .

నా నమ్మకం ఏమంటే – రోశయ్యగారికి విపక్షాల నుంచి పెద్ద సవాలేమీ ఉండదు. ఉన్నా కూడా ఎదుర్కోగలిగిన సర్వ శక్తిసామర్థ్యాలు వున్న వారు ఆయన. రాజశేఖర్ రెడ్డిగారికి స్వపక్షాన్ని, విపక్షాన్ని ఎదుర్కొనే సామర్థ్యం వుండేది. రోశయ్యగారికి విపక్షాలను ఎదుర్కోవడంలో Post-doctoral degrees వున్నాయి. కానీ స్వపక్షాన్ని ఎదుర్కొన్న అనుభవం లేదు. అందువల్ల పెద్దలు రోశయ్యగారికి సవ్యంగా తన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చడానికి సంపూర్ణ సహకారం అందించవలసిందిగా కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులను, కాంగ్రెస్ నాయకులను ఈ సభ తరపున కోరాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రోశయ్యగారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన సమర్థవంతంగా ఈ రాష్ట్రాన్ని పాలించాలని మనసారా ఆకాంక్షిస్తూ, మా విద్యుక్త ధర్మ నిర్వహణలో మేము ఎప్పుడైనా విమర్శలు చేయవలసి వస్తే , రాజీ లేకుండా విమర్శిస్తాం . అది కూడా మీ పార్లమెంటరీ జీవితం నుంచి నేర్చుకున్న స్ఫూర్తితోటే విమర్శిస్తాం. దయచేసి మీ వ్యక్తిగత గౌరవాభిమానాలకు లోటు అని అనుకోకుండా సహృదయంతో మన్నిస్తారని ఆశిస్తూ, అలాగే Leader of the House గా ఎంపిక కాబడిన గీతారెడ్డిగారికి కూడా నా శుభాకాంక్షలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె.యస్. లక్ష్మణ్‌రావు : సార్, డాక్టర్ రోశయ్యగారి రాజకీయ జీవితం గుంటూరు హిందూ కళాశాలలో ఖచ్చితంగా 50 ఏళ్ల క్రితం ప్రారంభమైంది. అదే కాలేజీలో నేను ఒక 25 ఏళ్లు లెక్చరర్‌గా పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. హిందూ కళాశాల తరపున, గుంటూరు జిల్లా తరపున వారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే డాక్టర్ గీతారెడ్డిగారికి కూడా అభినందనలు తెలియజేస్తూ, వాళ్లు భవిష్యత్తులో ఈ సవాళ్లన్నంటినీ ఎదుర్కొనే శక్తిసామర్థ్యాలు ఇవ్వాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు : అధ్యక్షా, ఈ కౌన్సిల్‌కు చెందిన డాక్టర్ రోశయ్యగారు ముఖ్యమంత్రి అయిన సందర్భంలో అభినందనలు తెలపడానికి నాకు అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. సుదీర్ఘమైన రాజకీయ అనుభవం గల రోశయ్యగారి గురించి ఇంత మంది చెప్పిన తర్వాత నేను చెప్పవలసింది ఏమీ లేదు. కానీ నిష్పక్షపాతంగా పరిపాలన సాగించమని చాలామంది కోరినట్లుగా కనబడుతోంది, దాంతో మాత్రం నేను ఏకీభవించలేకపోతున్నాను. పక్షపాతంగానే పేదల పక్షాన ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయనకున్నటువంటి అనుభవాన్ని ఖచ్చితంగా ఉపయోగిస్తారని నేను ఆశిస్తున్నాను. ఆగస్టు 30 వతేదీన ఇదే సభలో వాటర్ మేనేజ్‌మెంటు మీద ఒక చర్చ జరిగినపుడు,ఆ చర్చలో పాల్గొనడానికి మీరు ఛైర్‌లో వుండి నాకు అవకాశం

ఇవ్వడం జరిగింది. ఆ సమయంలో రోశయ్యగారు పోతూపోతూ, చాలా చక్కగా మాట్లాడావు ప్రభాకర్‌రావ్, ఇదే విధంగా మెయిన్‌టెయిన్ చేయండని ఆయన నన్ను అభినందించడం జరిగింది. గతంలో ఈ కౌన్సిల్ సభ్యులుగా తరిమెల నాగిరెడ్డి, మాధవరావు, మాణిక్యరావు, పుచ్చలపల్లి సుందరయ్యలున్నారు. ఈ మధ్యకాలంలో నేను లైబ్రరీకి వెళ్లి రోశయ్యగారి ఉపన్యాసాలను చదవడం జరిగింది. ఇంత అనుభవం వున్న ఆయనకు రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యే అవకాశం దొరికింది, తన అనుభవాన్ని అంతా పేద ప్రజల అభివృద్ధికి, ఈ రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించాలని కోరుకుంటున్నాను. అదే క్రమంలో ముఖ్యమంత్రిగా ఆయనకు దళితులపట్ల వున్న ప్రేమను చూపించిన విధానం అభినందనీయం. గీతారెడ్డిగారి రాజకీయ అనుభవాన్ని పరిగణలోకి తీసుకున్నారు. గీతారెడ్డిగారి తల్లి ఈ రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యొక్క ఆలోచన విధానాల ప్రకారం ఈ రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. దళితులందరికీ గీతారెడ్డిగారు ఒక పెద్దక్కగా, ఏదైనా సమస్య వస్తే మేమందరమూ ఆమె దగ్గరకు వెళ్లి మాట్లాడడం జరుగుతోంది. అటువంటి ఆమెను ఈరోజు లీడర్ ఆఫ్ ది హౌస్‌గా చేయడం జరిగింది. మీరిద్దరూ కూడా మీ మీ అనుభవాలను జోడించి , ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ మహ్మద్ జానీ : అధ్యక్షా, రోశయ్యగారు సి.ఎం. కావడం Pride of this House, Council pride గా భావిస్తున్నాను. యు.పి. లో కౌన్సిల్ ఛైర్మన్ చెప్పాడు, this Chief Minister is the Member of my House అని చెప్పాడు. యు.పి. లో మాయావతి కూడా కౌన్సిల్ మెంబర్‌గా వుంటూ అక్కడ పరిపాలన చేస్తోంది. కౌన్సిల్ పెద్దగా గర్విస్తూ, కౌన్సిల్ ఔన్నత్యాన్ని పెంపొందించడానికి ఆయనకు భగవంతడు శక్తి ఇవ్వాలని, యుక్తి ఇవ్వాలని, కౌన్సిల్‌ను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలని ప్రార్థిస్తూ, వారికి నా శుభాకాంక్షలే కాదు, నా అండ పూర్తిగా ఆయనకుంటుందని చెబుతున్నాను. నిన్న నాతో చాలా విషయాలు ఒక అరగంట సేపు మాట్లాడారు. నాగొంత బాగోలేకపోయినా మాట్లాడాను, వారు కూడా మాట్లాడారు. సంక్షేమ పథకాలు చాలా వున్నాయి, ఐదు సంవత్సరాలు మీరు ఆర్థిక మంత్రిగా బాగా సపోర్టు చేశారు . వికలాంగుల పింఛన్లు, వితంతు పింఛన్లు, విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, జలయజ్ఞం, ఆ తర్వాత ఆరోగ్యశ్రీ, ఇళ్లు లేని వారికి ఇళ్లు ... ఈ మహత్తరమైన కార్యక్రమాలను కొనసాగించండి, భగవంతుడు మేలు చేస్తాడు, ప్రఖ్యాతి గడిస్తారు . రాబోయే కాలాన్ని కాంగ్రెస్ స్వర్ణయుగంగా నిలబెట్టాలని ప్రార్థిస్తున్నాను.

మ. 2.10

అలాగే సోదరి గీతారెడ్డిగారు నాతోపాటు మంత్రిగా, ఎమ్.ఎల్.ఎ.గా పని చేశారు. శాసనసభకు ఫ్లోర్ లీడర్ అయినందుకు ఆమెను అభినందిస్తున్నాను. వారికి అండగా ఉంటానని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

جناب ابراہیم بن عبداللہ مسقطی: عالی جناب چیرمین صاحب! خوشی کی بات ہے کہ جناب کے ۔روشیا صاحب آندھراپردیش کے چیف منسٹر بنے ہیں۔ دوسری بات یہ ہے کہ ہم امید کرتے ہیں کہ آپ اقلیتوں کا پوراخیال رکھیں گے،جس طرح سابقہ چیف منسٹر،ڈاکٹروائی ۔ایس ۔راج شیکھر ریڈی صاحب نے اقلیتوں کاخیال رکھاتھا۔ ہم آپ سی ایسی ہی امید رکھتے ہیں۔ ہم آپ سے بھیک نہیں مانگتے، بلکہ ہم ہماراجائزحق مانگتے ہیں۔ ہماری گیتاریڈی صاحبہ سے میں یہ کہناچاہوں گا کہ آپ کانگریس پارٹی کی فلورلیڈر بنائی گئی ہیں۔ آپ سے بھی ہم انصاف چاہتے ہیں۔ میں اس گذارش کے ساتھ خدا حافظ کہتاہوں۔ شکریہ۔

మిస్టర్ ఛైర్మన్ : ఈ సభా నాయకులు పెద్దలు రోశయ్యగారు ముఖ్యమంత్రి అయిన సందర్భంలో శుభాకాంక్షలు సభ వారు అందచేయడం జరిగింది. చాలా సంతోషము. రోశయ్యగారు ముఖ్యమంత్రిగా సెప్టెంబరు 3వ తేదిన ఛార్జ్ తీసుకున్నారు. ఆ తరువాత అనేక మంది పెద్దలు రాష్ట్రంలోనే కాదు బయటి వారు, ఇతర రాష్ట్రాల వారు, కేంద్రం నుండి, ఢిల్లీ నుండి వారిని ఆశీర్వదిస్తూ, అభినందిస్తూ చెప్పడం జరిగింది. ఆ విషయాలు మన పత్రికలలో కూడా చూశాము. పెద్దయెత్తున అభినందనలు వచ్చాయి. ముఖ్యంగా పత్రికల వారు గాంధీగారి వారసుడు వచ్చాడని అన్నారు. అది చదివిన వారు రాష్ట్రంలో ఉన్న చాలా మంది పెద్దలు నాకు ఫోన్ చేశారు. నేను కాని సభకాని చెప్పడానికి ఏమి మిగిలింది . గాంధీగారు వచ్చారని చెప్పిన సందర్భంగా చాలామంది సభ్యులు మనం కూడా మన నాయకుడు ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి కొంత సమయం కేటాయించాలన్నప్పుడు , నిన్న బిఎసిలో మాట్లాడి అందరం ఒప్పుకోవడం జరిగింది. ఆ ప్రకారంగా మన సభ్యులందరు, మంత్రి వర్గంలో పెద్దలందరూ కూడా ఎంతో ఉత్సాహంగా తమ ప్రేమను, అభిమానాన్ని , కమిట్మెంట్ సూచిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి తమకున్న శక్తిని మీ ముందు ఉంచుతాము. మేమంతా ఉంటామని గట్టిగా చెప్పడం జరిగింది. ఇదొక అరుదైన లెక్చర్. ఈ సమావేశంలో మీ అభిప్రాయాలను జోడిస్తూ ఒక చిన్న తీర్మానం ప్రవేశపెడుతున్నాము.

దాని తరువాత ముఖ్యమంత్రిగారి స్పందన.

**RESOLUTION:**

SRI DADI VEERABHADRA RAO: Chairman Sir, I beg to move:

"That this House unanimously resolves to express its happiness and congratulate Sri K.Rosaiah, Member of this House on his election as the Chief Minister of our State. This House wishes him every success in the discharge of his duties for the all-round development of the State and for the upliftment of the poor and downtrodden people."

MR.CHAIRMAN: Resolution moved. The question is:

"That this House unanimously resolves to express its happiness and congratulate Sri K.Rosaiah, Member of this House on his election as the Chief Minister of our State. This House wishes him every success in the discharge of his duties for the all-round development of the State and for the upliftment of the poor and downtrodden people."

(PAUSE)

(Then the House unanimously adopted the Resolution nemcon)

(సభ్యులందరూ బల్లలు చరిచారు.)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మామూలుగా నాలుగు మాటలు మాట్లాడడానికి అలవాటు పడ్డాను కాని ఇలాంటి సందర్భంలో మాట్లాడడం విచిత్రమైన వాతావరణము. కూర్చుని వినడానికి ఎంబరాసింగ్‌గా ఉంది. బయటకు వెళితే అమర్యాదగా ఉంటుంది. ఇంతమంది మిత్రులు శుభాకాంక్షలు చెబుతూ చాలా చాలా మంచి మాటలు చెప్పారు. కొన్ని మాటలు కొంచెం అభిమానాన్ని వ్యక్తం చేస్తాయి తప్ప కొంచెం వాస్తవానికి దూరంగా ఉంటాయని అనిపిస్తుంది. ఈ బాధ్యతలను అన్నీ గుర్తు పెట్టుకొని రాజశేఖర్ రెడ్డిగారు ఒక మాట చెప్పేవారు. ప్రతి ఒక్కరూ చేయవలసిన పని ఏమిటంటే ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలి. నేను జన్మతః అతి సాధారణమైన

కుటుంబం నుండి వచ్చాను. ఇప్పటికి కూడా మా ఇంటి వరకు అవే అలవాట్లు, నాకు అదే అలవాటు. పరిపాలనా సంబంధంగా కూడా అనేకమైన డిపార్ట్‌మెంట్సును చూసే అవకాశం వచ్చింది. ఆ విధంగా చెన్నారెడ్డిగారు రెండు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారి మంత్రి వర్గంలో, విజయభాస్కర్ రెడ్డిగారు రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారి మంత్రి వర్గంలో, అంజయ్యగారు, జనార్ధన్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారి వారి మంత్రి వర్గంలో, వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు రెండుసార్లు ముఖ్యమంత్రి అయినప్పుడు వారి మంత్రి వర్గంలో పనిచేసే అవకాశం నాకు కలిగింది. ఇంతమంది దగ్గర నేర్చుకున్నది ఏమిటంటే నిర్ణయం చేసేటప్పుడు ప్రజా హితమును దృష్టిలో పెట్టుకోవాలి అని.

నేను ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్న కాలంలో ఏ ఒక్క రోజు కూడా రిజర్వ్ బ్యాంకుకు వెళ్లి ఒక్క రూపాయి వేస్ అండ్ మీన్స్ మొదటి దశ, స్పెషల్ వేస్ అండ్ మీన్స్ రెండవ దశ, ఓవర్‌డ్రాఫ్ట్‌కు కాని వెళ్లలేదు. మన రాష్ట్రంలో వాడుకునే వారు. రాజ్యాంగ కల్పించే ఒక సదవకాశాన్ని రోశయ్యగారు పిచ్చివాడు వాడుకోవడం లేదు. అవకాశం ఉన్నప్పుడు వాడుకోవాలి. అప్పు తెచ్చుకోవాలి. అవి వారికి ఉన్న వ్యక్తిగత అభిప్రాయాలు. నాకు జన్మతః ఉన్న గుణం పొదుపరితనం, పరిమితంగా ఉండడం నేర్చుకున్నాను. అది అలవాటు చేసుకున్నాను. మిత్రులందరూ ఎన్నో మంచి మాటలు మాట్లాడారు. వాటన్నిటికీ కనీసం ఈ శేష జీవితంలో వారు వెలిబుచ్చిన మంచి మాటలకు వాస్తవ రూపం ధరించేట్టు కృషి చేస్తానని మనవి చేస్తున్నాను. మిత్రులందరికీ తెలుసు. ఒక అనుకోని పరిస్థితిలో ఈ అవకాశం వచ్చింది. వాస్తవంగా దాడి వీరభద్రరావుగారు గ్రీట్ చేస్తే నాకు అనిపించింది. ముఖ్యమంత్రి అయి మూడవ నెలకు వచ్చింది. ఇప్పుడు ఏమిటబ్బా, ఇదేదో ముసలివాడికి వివాహంలాగా ఉంటుందనే భావన కలిగింది. ఈ సభలో ఉండి ముఖ్యమంత్రిని కావడం నాకు కూడా చాలా గర్వంగా ఉంది. నేను అసెంబ్లీలో ఉండి మంత్రిని కావడం వేరు. శాసనమండలిలో ఉండి ముఖ్యమంత్రి కావడం వేరు. శాసనమండలిలో ఉండగా ముఖ్యమంత్రి కావడం భగవంతుని ఇచ్ఛ ఏమిటో నాకు తెలియదు. కాని రాజశేఖర్ రెడ్డిగారు 2009 ఎలక్షన్సు ముందు చాలా రోజుల ముందు నాతో ఎప్పుడూ అనేవారు. అన్నా! మీరు డైరెక్ట్ ఎలక్షన్సులో కాంటెస్ట్ చేయడానికి వీలు లేదు, ఓ.కే. వారు 60 ఏళ్లకు రిటైర్‌మెంట్ అనేవారు, కాని నాకు 75సంవత్సరాల వయస్సు వరకు పనిచేశానని ఆ సందర్భంలో నేను నా మనసులో అనుకున్నాను. తరువాత లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎందుకు ఏర్పాటు చేశారని అనుకుంటున్నారు? మీరు డైరెక్ట్ ఎలక్షన్సులో పోటీ చేయడానికి లేదు, మీరు కౌన్సిల్‌లో ఉండాలి, మీ తోడ్పాటు ఉండాలని అన్నప్పుడు పోటీ కంటే ఇక్కడ ఉండే వాతావరణం మొట్టమొదటి రోజులలో ఉండే వాతావరణం ఇప్పటికి కూడా ఉంది. నేను రెండవ హౌస్‌ను చిన్నచూపు చూడడం నా ఉద్దేశ్యము కాదు. రెండూ ప్రధానమైన హౌసెస్. అది కొంచెం ఎక్కువ ప్రాధాన్యం కలిగింది. ఎందుకంటే అందులో ఫైనాన్షియల్ బిల్సు పాస్ కావాలి. మన దగ్గర అలాంటి అవకాశం లేదు. ప్రాధాన్యత దానికి ఉన్నా, విలువైన, సారవంతమైన చర్చలు, ప్రభుత్వం నడకకు దారి చూపించే చర్చలు ఈ హౌస్‌లో ఎప్పుడూ జరుగుతూ ఉంటాయి.

మ. 2.20

అధ్యక్షా, మామూలుగా ఇంతకు ముందు ఎం.పీలు, ఎం.ఎల్.ఏలు కూర్చోవడానికి శాసనమండలిలో అటువైపు గ్యాలరీ ఉండేది. ఈ విషయం మీకు కూడా తెలుసు. పెద్ద పెద్ద నాయకులైన పుచ్చలపల్లి సుందరయ్య గారు ప్రొసీడింగ్స్ చూడడానికి వచ్చి అక్కడ కూర్చునేవారు. స్వర్గీయ తెన్నేటి విశ్వనాథం గారు, తరిమెల నాగిరెడ్డి గారు, కొన్ని సందర్భాలలో లచ్చన్న గారు , వావిలాల గోపాల కృష్ణయ్య గారు మొదలైన హేమాహేమీలుగా పేరుపొందిన వ్యక్తులు అసెంబ్లీలో క్వశ్చన్ అవర్ అయిపోగానే వచ్చి ఇక్కడ గ్యాలరీలో

కూర్చేనేవారు. అసెంబ్లీలో క్వశ్చన్ అవర్ అయిపోగానే శాసన మండలిలో చర్చలు ప్రారంభించే వాళ్లం. అంతమంది పెద్దలు ఇక్కడ గ్యాలరీలో కూర్చోని ఉంటే, మాట్లాడే ప్రతి మాట కూడా ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలనిపించేది. జాగ్రత్తతో, బాధ్యతతో మాట్లాడాలని వారు ఏమి చెప్పకపోయినా, వారిని చూస్తున్నప్పుడు ఆ విధంగా అనిపించేది. ఏదేమైనా, ఇక్కడ సభలో చైర్మన్ గారితో సహా మాట్లాడిన వారికి, కొంతమంది మాట్లాడక పోయినా నా పట్ల సదాభిప్రాయం కలిగి ఉండడమనేది నా పూర్వ జన్మ సుకృతమని భావిస్తున్నాను. లేకపోతే, నేను ఏదో పెద్ద, పెద్ద చదువులు చదువుకున్న వాడిని కాదు. మామూలు వాడిని. పార్టీ ద్వారా నాకు అనేక అవకాశాలు రావడం నా అదృష్టంగా, పార్టీ నాయకత్వం నా పట్ల చూపించిన సధాభిప్రాయంగా భావిస్తున్నాను. అలాగే, ప్రజలు దివంగత డా. రాజశేఖర రెడ్డి గారి ఔదార్యాన్ని మెచ్చుకుంటూ, వారితోపాటు నన్ను కొంచెం పిసినారి లేక జాగ్రత్త అని జోడించి మెచ్చుకునే వారు. ఒకసారి మంత్రి వర్గ సమావేశంలో ఎవరో ఒక మెంబర్ మాట్లాడుతూ, రాజశేఖర రెడ్డి గారు ఏదడిగినా కాదనరు, రోశయ్య గారి దగ్గరకు వెళ్లితే పేజీలు తిరగవేసి రూల్సు చెపుతారని మాట్లాడారు. పెద్దలు రత్నాకరావు గారు కూడా ఆ రోజు మంత్రివర్గ సమావేశంలో ఉన్నారు. ఆయన నవ్వుతూ ''రాజశేఖర రెడ్డి గారు అంత ఉదారంగా ఉండి, నీవు ఇంత పిసినారిగా ఉండబట్టే రాష్ట్రం నడుస్తోంది. లేకపోతే బండి ఎప్పుడో పడక వేసేదని'' అన్నారు. ఏది ఏమైనా జన్మతహా వచ్చిన గుణం మార్చుకుందామన్నా సాధ్యం కాదు. కాకపోతే ఇప్పుడు నాలో కొంచెం మార్పు వచ్చింది. ఇది వరకు కళ్లజోడుతో పని ఉండేది కాదు. ఇప్పుడు కళ్లజోడు పెట్టుకోవలసి వస్తోంది.

(సభలో నవ్వులు)

ఈ మార్పులు తప్ప మరే మార్పు నాలో రాలేదు. వారు కాని, మీరు కాని, నేను కాని మనందరి ధ్యేయం రాష్ట్రం సౌభాగ్యవంతం కావాలని, రాష్ట్ర ప్రజలు బాగా అభివృద్ధి చెందాలని కోరుకుంటాం. రాష్ట్రం సమున్నతంగా ఉజ్వలంగా అభివృద్ధి చెందాలి. ఇదే మన లక్ష్యం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి భిన్న మార్గాలు ఉండవచ్చు. అంత మాత్రం చేత, రాజకీయ పార్టీలలో ఉన్న వ్యక్తుల మధ్య .. వీరభద్రరావు గారు తెలుగుదేశం కాబట్టి ఆయన అక్కడ, నేను ఇక్కడ అనే అడ్డు గోడ అక్కరలేదు. నాగేశ్వరరావు గారు సీపీఐ నాయకుడు కాబట్టి ఆయనకు, నాకు సంబంధం లేదు, నాది మూడు రంగుల జండా, ఆయనది ఒక్క రంగు ఉన్న జండా కాబట్టి కుదరదు అని అనుకోనవసరం లేదు. అలాగే సీతారాములు గారు. ఏ పార్టీ వారైనా నేను ఎప్పుడూ భావించేది ఒక్కటే. ఎన్నికల సందర్భంలో పార్టీలు ఉండాలి. ఆ పార్టీ కార్యక్రమాల గురించి తెలియచేసి నాకు ఓటు వేయండని చెప్పడం, ఎదుట వారికి వద్దని చెప్పడం కూడా కద్దు. ఎన్నికలు అయిపోయిన తరువాత ఏర్పడిన ప్రభుత్వం ప్రజలందరి ప్రభుత్వంగా, వాస్తవంలో ప్రజా ప్రభుత్వంగా ఉండాలి తప్ప కేవలం అర్టికల్స్‌లో ప్రజా ప్రభుత్వం అని కాదు. ఆచరణలో కూడా తరతమ బేధాలు లేకుండా ఉండాలి. గతం నుండి కూడా నిబంధనలకు అనుగుణంగా పరిస్థితులను చక్కదిద్దుకుంటూ నడవాలనే ధ్యేయంతో ఉన్నాను. తలవని తలంపుగా వచ్చినటువంటి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయడానికి మీ అందరి దీవెనలు తగు బలాన్ని ఇచ్చి ముందుకు నడిపించేదానికి తోడ్పడతాయని భావిస్తున్నాను. జనరల్‌గా ప్రతి రోజు శాసనసభ రెండు, మూడు సార్లు వాయిదాపడి సమావేశాలు జరుగుతుండడం చూస్తుంటాం. ఈ రోజు కూడా అలాగే జరిగింది. యాక్చువల్‌గా టర్న్ ఈరోజు కౌన్సిల్లో ఉంది. అదే కాకుండా, శాసనమండలిలో కూర్చొంటే ఆ వాతావరణం హాయిగా ఉంటుందని నేను ఇంతకు ముందు కూడా ఎవరితోనో చెప్పాను. అంటే, అసెంబ్లీలో బాగా లేదని కాదు. అక్కడితో పోల్చి చూస్తే ఇక్కడ సభ్యుల సంఖ్య 90. అంటే, పరిమితంగా ఉంటుంది. ఏదైనా విషయంపై చర్చల సందర్భంలో ఏవైనా విమర్శలు వచ్చినా అవి ఒక మంచి స్థాయిలో వస్తాయి. అటువంటి విమర్శలు రావాలి కూడా. వాటిని ప్రభుత్వంలో ఉన్న వాళ్లు సహృదయంతో స్వీకరించాలి. విమర్శలు అర్థవంతంగా ఉంటే వాటిని ఆధారంగా చేసుకొని పరిపాలనను చక్కదిద్దుకోవాలి తప్ప మేము మంత్రులం, ముఖ్య మంత్రులం

మమ్ములనే విమర్శిస్తారా.. అనేటటువంటి భావన పరిపాలకులలో ఉండకూడదు. నా వరకు నేను అలా ఉండను. ఏ మాట చెప్పినా, విమర్శ చేసినా సహృదయంతో తీసుకొని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలి. పరిస్థితులను అన్వయించుకుంటూ ముందుకు నడిచే దానికి ప్రయత్నం చేద్దామని మరొకసారి చెపుతున్నాను. సభ్యులు వెలిబుచ్చినటువంటి గౌరవప్రదమైన అభిప్రాయాలన్నింటికి కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. ఇప్పటికే, కాలాతీతమైంది కాబట్టి చైర్మన్ గారికి, సభ్యులందరికీ మరొకసారి కృతజ్ఞతలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(సభ్యుల నుండి హర్షధ్వనాలు)

MR.CHAIRMAN: Now, the House is adjourned to meet again tomorrow at 10.00 A.M.

(Then the House adjourned at 2.27 P.M. to meet again on Wednesday, the 9th December, 2009 at 10.00 A.M)